Pubilshed from Eluru
PRGI NO : APTEL/25/A1219

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




ఏలురు ELURU | సంపుటి : 02 Vol.No : 02 | సంచిక : 138 Issue No : 138 | మంగళవారం Tuesday | ఏప్రిల్ 21, 2026 21 APRIL 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

# శభాష్ స్వర్ణలత మేడం

## సమాచార శాఖను సంతను చేశావ్

- ఐ అండ్ పీఆర్ నే అమ్మకానికి పెట్టావ్.. ▸ కాసుల తీసుకొని కార్డులు మంజూరు చేశావ్.. ▸ ఎంఫ్యానల్మెంట్ లేక పోయినా అక్రిడేషన్ లిచ్చావ్..
- బేరసారాలన్ని ఇంటికీ రప్పించుకొని. ▸ బ్లాక్ లిస్ట్ లో ఉన్న పత్రికకు భారీగా లబ్ది చేకూర్చి.. ▸ బాగానే ముట్టజెప్పించుకున్నావ్..
- ఐఏఎస్ లను అభాసుపాలు చేశావ్ ▸ కోర్టులో కేసులు వేస్తే కార్డులను ఆపాలని అంటావ్. ▸ ఏమిటమ్మా ఈ కంత్రీ పనులు. ▸ అడ్డదారిలో అందలం ఎక్కి ఇన్ని అడ్డదిడ్డంగా చేస్తావా.. ▸ అడిషనల్ డైరెక్టర్ పదవికే మాయని మచ్చ తెచ్చావ్ కదా.. ▸ మీ స్వలాభం కోసం సమాచార శాఖ నే చెత్తగా చేస్తారా.. ▸ ఇదేనా ఉద్యోగ ధర్మమంటారా...దిక్కుమాలిన పనులంటారా..
- స్వర్ణలత గారు సమాచార శాఖనే చెండాలం చేశారుగా.. ▸ మీతోనే ఈ అవినీతి పోతుందో లేదో మరి.. ▸ మీరు చేసిన పాపాలకు శిక్ష పడేదెన్నడు...?
- ఓ ప్రభువా ఈ పాపపు పనులను పరీక్షించి ప్రక్షాళన చేయవా...



**(రామమోహన్ రెడ్డి)**

"జర్నలిజం ఇంకా బ్రతికే ఉంది...కానీ అది ఈ సమాజం కోసం నిశ్శబ్దంగా పోరాడుతోంది. నమ్మిన విలువల కోసం కొందరు జర్నలిస్టులు ఇప్పటికీ తమ వృత్తిని ఉద్యోగంగా కాకుండా ఓ అక్షర తపస్సుగానే భావిస్తున్నారు. అక్షరాలు వారికి ఆయుధాలు, పదాలు వారికి ఒక బాధ్యత, ఒక వాక్యం రాస్తే ప్రతి ఒక్కరి మనసును తాకాలి,సమాజాన్ని ఆలోచిం పజేయాలి అన్న నిబద్ధతతో ప్రతినిత్యం నడుస్తువుంటారు.

- మిగతా 2లో..

# సిగ్గుపడమ్మా.. స్వర్ణలత..!

## ▸ ముందే చెప్పిన ప్రజాభూమి..

▸ స్వర్ణలత జీవితం స్వర్ణమయమని.. ▸ ప్రజాభూమి కథనాలకు స్పందన వచ్చిందదో.. ▸ కానుల కోసం స్పందన వచ్చిందో.. ▸ ఎంఫ్యాన్మెంట్ కమిటీ సిద్ధమైందట.. ▸ పాత ఫైళ్లకు దుమ్ము దులిపిస్తున్నారంటగా.. ▸ ఏడు సంవత్సరాలు ఏడిపించి.. ▸ ఏడు రోజుల్లో ఎన్నో అద్భుతాలు జరగనున్నాయా. ▸ పదవీ విరమణ కాబట్టి.. ▸ దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలనే.. ▸ విరాళాలు సేకరణకు సిద్ధమైనట్లు.. ▸ తన జోన్ పరిధిలో ఒకరేటు.. ▸ ఇతర జోన్ లయితే మరో రేటు.. ▸ ఆలస్యం అయితే నష్టం జరుగు తుందట .. ▸ స్వర్ణం, వెండి ఏదయినా సరే.. ▸ ఆచితూచి అప్లికేషన్లు పరిశీలనట.. ▸ అమ్యామ్యా ఇస్తే కింది స్థాయివారితో విచారణ... ▸ తూకం సరిపోక పోతే విచారణ లో అడ్డంకులు ,అడ్డదిడ్డంగా మాటలు... ▸ ముఖ్యమంత్రి కార్యాలయం లో పిర్యాదులు ఉన్నా... ▸ లోకాయుక్త లో కేసులు ఉన్నా... ▸ గతమంతా లోపభూయిష్టంగా ఉన్నా.. ▸ పది రోజుల పదవి ఏడు రోజుల పని దినాలు.. ▸ విచారణ, పరిశీలన, కమిటీ ముందుకు.. ▸ మరావతి బిల్లు తరువాత స్వర్ణలత బిల్లే ముందు.. ▸ మేడం స్వర్ణలతతో బేరం కుదిర్చిన ఓ కుల, సంఘ నాయకుడు.. ▸ చక్రం తిప్పిన ఓసంక్షేమ సంఘం.. ▸ ఐ అండ్ పీఆర్ చరిత్ర రగరాయబోతున్న మేడమ్ స్వర్ణలత...అధికార యంత్రాంగం. ▸ హిందూ దేశాన్ని, హిందూ మతాన్ని మోసం చేసిన వారికి.. ▸ ఉన్నతాధికారులను మోసం చేయడం ఓ లెక్క కాదుగా.. ▸ నెపం డైరెక్టర్ మీద...నాటకాలు మనవే.. ▸ ఆహా ఈ అధికారి తీరే వేరుగా.. ▸ ఏది నిజం...ఏది అబద్ధం...

"నిగ్గదీసి అడుగు ఈ సిగ్గులేని జనాన్ని అగ్గితోటి కడుగు ఈ సమాజ జీవచ్ఛవాన్ని మారదు లోకం మారదు కాలందేవుడు దిగిరానీ ఎవ్వరు ఏమైపోనీ మారదు లోకం మారదు కాలం"అని సిరివెన్నెల సీతారామ శాస్త్రి కొన్ని దశాబ్దాల క్రితమే ఈ సమాజ వింత పోకడలపై సినిగేయ రూపంలో అందించి ఈసమజాన్ని ఎంతో కొంత ఉత్తేజ పరచాలని చూసారు.

- మిగతా 2లో..

## ఓ కరుణామయి నీ మనసెంతో వెన్న...!

▸ ఉభయగోదావరి జిల్లాలు చుట్టుముట్టితివి.. ▸ ఆర్జేడి హోదాలో అన్ని పరిశీలన చేసితివి.. ▸ ఆహా ఆ అద్భుతమైన సందేశం రచించితివి.. ▸ ఇక మీకు నచ్చినట్లు నివేదిక లు ఇవ్వడమే ఆలస్యం.. ▸ హే ప్రభు ఏమైనది ఈ పాడు ప్రపంచానికి.. ▸ అన్ని ఇప్పుడే సక్రమంగా ఉండి తీరినాయి.. ▸ దసమబాగం బాగానే ముట్టినదా.. ▸ ఇక దశ దినములలో వారి దశ దిశ తీరిగిపోనుందా.. ▸ ఈ సమాజినికి ఉత్తములను తయారు చేసితిరి గా.. ▸ ఓ దయామయా ఇన్ని దినములు దారి తెలియక పోతిమే.. ▸ ఇప్పుడే ఆ దారి సుగమ మైందా.. ▸ ఇదే కదా దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దు కోవడమంటే... ▸ ఉన్నతాధికారులారా ఈ ఉత్తర ప్రత్యుత్తరాలను పరిశీలించరా.. ▸ ఇప్పుడు ప్రభుత్వ ఖజానా ఖాళీ అవ్వదా.. ▸ ఆమె చెప్పింది చేసిందే వేదమా.. ▸ కమిటీ కళ్లుమూసుకుని కాగితాలపై సంతకాలు చేయాలా.. ▸ ఓ కాలమా ఏమిటే ఈ పోగాలం.. ▸ ఇంతకంటే ఇక దుర్మాగాపు రోజులు ఇక లేవా.. ▸ ఈ ప్రభుత్వానికి పాడుకాలం ఉన్నట్లేనా.. ▸ ఎంఫ్యాన్మెంట్ మాయ ఎంత పనిచేస్తుందో కదా.. ▸ ఏమిటీ మాయ...ఎందుకింత మాయ..

పూర్తి వివరాలు వచ్చే సంచికలో..

## సమాచార శాఖ చీడ పురుగు శ్రీనివాస్ నేనా...?

▸ పిఆర్వో శ్రీనివాస్ చెప్పిందే వేదమా... ▸ కాగితాల కంటే ఇతగాడి మాటలే కరెక్టా... ▸ ఎంఫ్యానల్మెంట్ చేస్తే ఇతగాడి జీతం తగ్గిపోతుందా... ▸ ఇతగాడికి ప్రత్యేక రాజ్యాంగం ఉందా... ▸ అసలు పత్రికలలో ఎన్ని రకాలుంటాయో తెలుసా... ▸ జిరాక్స్ పేపర్స్ అంటే ఎలా నిర్ధారిస్తారు... ▸ అసలు నకిలీ కనుగొనే ల్యాబ్ వీరింటిలో ఉందా... ▸ ఏది నిజం... ఏది అబద్ధం అని చెప్పగలిగే దమ్ముందా... ▸ నకిలీని కట్టడి చేసే సత్తా ఉందా... ▸ ఉన్నతాధికారులకు తప్పుడు సూచనలు చేయొచ్చా.. ▸ వైసీపీ అయితే ఆ అజెండా కోసం పనిచేస్తారా.. ▸ కూటమి ప్రభుత్వానికి కలంకితం తీసుకరావడమే పనిగా.. ▸ పిఆర్వో ఉద్యోగం అంటే ఇదేనా.. ▸ ఇదేమి పనికిమాలిన ధర్మం రా అయ్యా.. ▸ మీ జేబులో సొమ్ము ఇస్తున్నట్లుగా ఉందే.. ▸ మీలాంటి వారితోనే కదా సమాచార శాఖ కు మాయని మచ్చ.. ▸ నాటి డైరెక్టర్ ను బధనాం చేయాలని చూశావ్.. ▸ నేటి డైరెక్టర్ ను అలాగే చేయాలని చూస్తున్నవా... ▸ ఏమిటయ్యా నీ చాదస్తం.. ▸ శ్రీనివాస... నీ విచిత్ర చిద్విలాసం.. ▸ సాగించుకో నీ ఏలుబడి... చావుకు దగ్గర చెయ్ సంపాదకులను... ▸ నీ ఆనందం...పరమానందకు పుల్ స్టాఫ్ తప్పదేమో... ▸ ఎవరీ శ్రీనివాస్.. ఏమిటా నిర్వాహకం...

పూర్తి వివరాలు వచ్చే సంచికలో..

# డీఎంకేను ఓడించండి



▸ ఇండి కూటమి నిర్వాకంతో దక్షిణాదికి తీరని నష్టం ▸ డీఎంకే పాలనలో తమిళనాడు అభివృద్ధి కుంటుపడింది ▸ డబులింజన్ సర్కార్‌తోనే తమిళనాడు అభివృద్ధి సాధ్యం ▸ నదుల అనుసంధానం జరిగితే తమిళనాడుకూ లబ్ధి ▸ జయలలిత పాలన కోసం ఎన్డీఏ అభ్యర్థులను గెలిపించాలి ▸ ఎన్డీఏ అభ్యర్థులకు ఓట్లేయాలని కోయంబత్తూరు సమావేశంలో ఏపీ ముఖ్యమంత్రి పిలుపు ▸ రెండు రోజుల ఎన్నికల ప్రచారం నిమిత్తం తమిళనాడులో ఏపీ సీఎం చంద్రబాబు పర్యటన ▸ తన ప్రసంగంలో తమిళ పలుకులతో తమిళులను ఆకట్టుకున్న చంద్రబాబు

**తమిళనాడు/కోయంబత్తూరు :** మహిళా రిజర్వేషన్ బిల్లుకు డీఎంకే వ్యతిరేకంగా ఓటేసి మహిళలకు తీరని అన్యాయం చేసిం దని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విమర్శించారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు వ్యతిరేకంగా ఓటేసి మహిళలకు... డీలిమిటేషన్ బిల్లును అడ్డుకుని దక్షిణాది రాష్ట్రాలకు కాంగ్రెస్, డీఎంకే సహా ఇండి కూటమి పార్టీలు పెద్ద

- మిగతా 2లో..

## మారు తల్లి పై మానవత్వం ఉండదా..

- స్వార్థం కళ్ళను సైతం కప్పివేస్తుందా..
- తాత్కాలికానికే ఇలా అయితే ఎలా..
- ఇక శాశ్వితం అయితే శ్వాస కూడా అడనివ్వరేమో..
- పీఠాధిపతులు అంటే అర్థం పరమార్థం తెలుసా..
- నాడు లేనిది నేడేందుకు చేస్తున్నారు..
- సనాతన ధర్మాన్ని పాటించే విదానం ఇదేనా..
- తాత్కాలికం శాశ్వితం కాక పోతే..
- జగద్గురు చెప్పిన సత్య మేమిటీ..
- వీరబ్రహ్మేంద్రుడు నిర్దేశించిన మార్గమేమిటీ..
- సజీవ సమాధి ప్రాంగణంలో ఈ చెండాలం పనులేమిటీ..
- కోర్టులను సైతం లెక్క చేయక..
- ఖాకీలు మీకు గులాంగిరి చేస్తున్నారని..
- కళ్ళు నెత్తికెక్కి ప్రవర్తిస్తారా..
- ఓ కాలమా ఏమిటే ఈ పోగాలం..
- బ్రహ్మంగారి మఠం మాయలే వేరయా..

పూర్తి వివరాలు వచ్చే సంచికలో..

- లేక దొంగలే మఠం లో ఉన్నారా..
- అయితే ఆ దొంగలు చాలా మంచి వారట..
- దొంగతనం చేసింది పర్యాటక భవనాల కూల్చివేసే మట్టేనట
- పర్యాటక భవనాలు కూల్చు తున్నా ఎవరికి కనిపించలేదట..వినిపించలేదట..
- పోలీసులకయితే ఏమాత్రం తెలియదట..
- ఊరి నడిబొడ్డున జేసీబీ లతో కూల్చుతున్నా కూడా..
- ఖాకీల కళ్ళకు కానరాలేదట..
- ఖాకీల కళ్ళను నోట్ల కట్టలు మూసేసాయేమో అంటున్నారు మరి..
- ఇక గ్రామస్తులకు కూడా కానరాక పోయే..
- సీసీ కెమెరాలు ఏమి చిత్రాలు చూస్తున్నాయో మరి..
- వాటికి కూడా పచ్చనోట్లు అడ్డుపడ్డాయేమో..
- మఠం మేనేజరుకు అసలే వయస్సు పైబడింది,ఉద్యోగ విరమణ దగ్గర పడింది..
- కాబోయే మేనేజర్ కు ఇదంతా కనబడలేదను కుంటా..
- లేదా ఇంకా మేనేజర్ కాలేదని కామ్ గా ఉన్నారనుకొంటా..
- మఠాధిపతి తాత్కాలికం కాబట్టి తూతూ మంత్రం గా ఉన్నారని అనుకోవాలో మరి..
- శాశ్వితం అయితే చట్టాన్ని ఉపయోగిస్తారనుకోవాలా..
- గురుపత్నీ మారుతీ మహాలక్ష్మి ఒక్కరికే ఇదంతా పట్టిందనుకొంటా..
- దేవాదాయ ధర్మాదాయ శాఖా దారి తప్పిందను కొంటా..
- వీరదర్మజడికి ఇదేమి ధర్మమో అర్థం కాలేదను కొంటా
- సొమ్ము ప్రభుత్వ, భక్తులదే కదా అనుకున్నారేమో..
- పభుత్వ భవనాలు కూల్చిన కేసులేమి లేము..చర్యలేమి లేవు..
- ఆహా ఇదేమి చట్టం..న్యాయం రా నాయనా..
- జేజినాయనా..ఓ జేజినాయనా ..అక్కడి జనమే వేరుగా
- ఓ కాలజ్ఞాని ఇది కఠిన పరీక్ష అనుకోవాలా

# మఠంలో దొంగలు పడ్డారా..!



ఇక బ్రహ్మంగారి మఠం విషయానికి వస్తే. అగామి కాలజ్ఞాన కర్త, పురోగామి సమాజ సంస్కర్త శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి సాంధ్రసింధు వేదమనుపేర ప్రఖ్యాతి గాంచిన కాలజ్ఞానాన్ని బోధించిన మహా యోగి, ఆత్మజ్ఞాన ప్రబోధకులు, కాళికాంబ సప్తశతి, వీరకాళికాంబ శతకాలద్వారా ప్రపంచానికి తత్త్వబోధ చేసిన జగద్గురువు . వైఎస్ఆర్ జిల్లా లోని కందిమల్లయ్యపల్లెలో చాలాకాలం నివసించి కాలజ్ఞానం రచించి సా.శ. 1693లో సజీవ సమాధి నిష్ఠనొందినారు.

**(రామమోహన్ రెడ్డి)**

మఠం,అనగా సర్వం పరిత్యజించిన సన్యాసులు, యోగులు, మొదలగువారు తమ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు నెలవుగా ఉండే ప్రదేశం. మఠంలో దేవుని ప్రతిష్ఠించి అక్కడ పూజా విదులను నిర్వర్తిస్తూ, ప్రజలకు జ్ఞానాన్ని హిందూధర్మ విశ్వాసాల సారాన్ని, వేద సారాన్ని, మంచి చెడ్డలను భోదిస్తూ సన్యాసులు అందులో జీవిస్తుంటారు. మఠాలలో పెద్దవి, చిన్నవి అనేక రకాలు ఉన్నాయి. జగద్గురు ఆది శంకరాచార్యుడు స్థాపించిన నాలుగు మఠాలు అశేష పేరు ప్రఖ్యాతులు పొందాయి.దీనిని మఠ్, లేదా ధర్మశాల అనికూడా వ్యవహరిస్తారు.

2 లో

## అహో వీరబ్రహ్మ... ఏమిటీ మాకీకర్మ..!

- వీరభోగవసంతునిని నీ వశం చేసుకున్నావ్..
- ఒకరికి కేమో సంతోషం నింపావ్..
- ఇంకొకరికేమో తీరని దుఃఖాన్ని నింపావ్..
- ఆయన మరణం ఒకరికి వరం లా చేశావ్..
- ఆయన్నే నమ్ముకున్న వారికి నరకం చేశావ్..
- ఏమిటయ్యా నీ వింత లీలలు..
- ఓ మహాత్మా మానవత్వం కూడా లేకుండా పోతోందే..
- క్రూరత్వం తాండవిస్తుంటే..
- నీ కలిమాయ తెలియక కళ్ళు నెత్తికెక్కి ప్రవర్తిస్తుంటే..
- కుటుంబాన్నే కాటేసి పనులు చేస్తుంటే..
- జేజినాయన...ఏమిటీ ఈ మాయ..
- నీ అంతర్లీనం అంతా మాయే గా ...
- ఓ కాలజ్ఞాని ఈ కలికాలపు పనులను కట్టడి చేయవా..
- నీ మఠం లో ఈ ఆటలేల..
- స్వామి ఈ పాపులను క్షమించు..
- మఠంలో మటుమాయ మవతున్న దేమిటీ...

పూర్తి వివరాలు వచ్చే సంచికలో..

# డీఎంకేను ఓడించండి

ఎత్తున నష్టాన్ని కలిగించాయని ఏపీ సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు.

కేంద్రం మంచి ఉద్దేశ్యంతో తెచ్చిన బిల్లులను అడ్డుకోవడం ద్వారా ఇండి కూటమి పార్టీలు చేసిన తప్పిదాన్ని ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల అభ్యర్థుల తరపున రెండు రోజుల పాటు ప్రచారం చేసేందుకు ఏపీ సీఎం చంద్రబాబు సోమవారం తమిళనాడు వెళ్లారు. అమరావతి నుంచి నేరుగా తమిళనాడులో కోయంబత్తూరుకు చేరుకున్నారు. అక్కడ ఓ ప్రైవేట్ హోటల్లో కోయంబత్తూర్ నగరంలోని వివిధ పారిశ్రామిక వేత్తలు, వ్యాపారవేత్తలతో సీఎం సమావేశమయ్యారు. ఈ సమావేశానికి కోయంబత్తూరులోని వివిధ నియోజకవర్గాల నుంచి పోటీ చేస్తున్న ఎన్డీఏ అభ్యర్థులు హాజర్యయారు. కోయంబత్తూరు నార్త్ నుంచి పోటీ చేస్తున్న వానతి శ్రీనివాసన్, కోయంబత్తూరు సౌత్ నుంచి పోటీ చేస్తున్న అమ్మన్ కే.అర్జున్, సింగనల్లూర్ నుంచి పోటీ చేస్తున్న కేఆర్ జయరామన్, కౌండంబాలాయం నుంచి పోటీ చేస్తున్న అరుణ్ కుమార్, సూలూర్ నుంచి పోటీ చేస్తున్న కందస్వామి ఈ సమావేశానికి హాజరయ్యారు. ఎన్డీఏ అభ్యర్థులకు ఓట్లేసి గెలిపించాలని ఏపీ సీఎం చంద్రబాబు కోరారు. తమిళనాడుతో ఏపీకి... ఎన్టీఆర్‌కు, తనకు ఉన్న అనుబంధాన్ని సమావేశంలో వివరించారు. ఎన్టీఆర్ హయాంలోనే తెలుగు గంగ ద్వారా చెన్నైకు నీరిచ్చామని... నదుల అనుసంధానం జరిగితే... గోదావరి నీళ్లను తమిళనాడుకు ఇవ్వవొచ్చని సీఎం చంద్రబాబు చెప్పారు. నదుల అనుసంధానానికి ప్రధాని మోడీ కృషి చేస్తున్నారని... ఏపీలో డబుల్ ఇంజిన్ సర్కార్ వల్లే అభివృద్ధి జరుగుతోందని, పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చాయని సీఎం చంద్రబాబు వివరించారు. మహిళా రిజర్వేషన్ బిల్లు, డీలిమిటేషన్ బిల్లును అడ్డుకుని డీఎంకే సహా ఇండి కూటమి భాగస్వామ్య పక్షాలు తప్పు చేశాయన్నారు. కేంద్రం ప్రతిపాదించిన డీలిమిటేషన్ బిల్లుతో దక్షిణాది రాష్ట్రాలకు మేలు జరిగేదని చెప్పారు. డీఎంకే సహా ఇండి కూటమి తీసుకున్న తప్పుడు నిర్ణయం వల్ల మహిళలకు, దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర నష్టం కలిగిందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ తర్వాత మీడియా సమావేశంలోనూ వివిధ అంశాలపై స్పందించారు.

**మనమంతా ద్రవిడులం** : తమిళనాడు.. ఆంధ్రప్రదేశ్ వేర్వేరు రాష్ట్రాలు అయినా... మూలాలు ఒకటేనని... అందరదీ ద్రవిడ సంస్కృతేనని సీఎం చంద్రబాబు అన్నారు. పాండ్యులు, చోళులు పాలించిన నేల తమిళనాడు... అత్యంత ప్రాచీన భాష తమిళం అని చెప్పారు. "తల్లి భాషను తమిళులు ప్రేమించినంతగా ఎవరూ ప్రేమించలేరు. కోయంబత్తూరు అత్యంత ప్రముఖ వాణిజ్య, పారిశ్రామిక కేంద్రం. క్రమశిక్షణ, పట్టుదల, కష్టపడే మనస్తత్వమే తమిళ సోదరుల విజయరహస్యం. ఏ రంగంలోనైనా తమిళ సోదరులు విజయం సాధిస్తారు. సుబ్రమణ్య భారతి, కణ్ణగి, తిరువళ్లవర్, సీవీ రామన్, అబ్దుల్ కలాం ఆజాద్ లాంటి ఎంతో మంది ప్రముఖులు ఈ గడ్డ నుంచే వచ్చారు. ఇక్కడ ఉన్నంత సుందరమైన పర్యాటక ప్రాంతాలు, ఆధ్యాత్మిక కేంద్రాలు ఇంకెక్కడా లేవు. రామేశ్వరం, తంజావూరు, అరుణాచలం లాంటి దివ్యక్షేత్రాలకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వస్తారు. మన సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవడానికి కుప్పంలో ద్రవిడ యూనివర్సిటీనే ఏర్పాటు చేశాం. తమిళనాడుతో తెలుగు వారికి మంచి సంబంధాలే కొనసాగుతున్నాయి. ఈ గడ్డపై నుంచే ఎన్టీఆర్ ఓ మహానాయకుడిగా ఎదిగారు. ఎన్టీఆర్ - ఎంజీఆర్ మధ్య మంచి స్నేహం ఉంది. నా వివాహం కూడా చెన్నైలోనే అయ్యింది"అని చంద్రబాబు అన్నారు.

**కీలక బిల్లులను అడ్డుకుని డీఎంకే తప్పు చేసింది**

"తమిళనాడుకు నీటిని తీసుకురావడానికి ఎన్టీఆర్ తెలుగుగంగ ప్రాజెక్టును తీసుకువచ్చారు. నేను ప్రాతినిధ్యం వహించే కుప్పంలోనూ తమిళం మాట్లాడే వారే ఉన్నారు. జాతీయ రహదారులు అనుసంధానం అయినట్టే గంగ- కావేరి నదులు అనుసంధానం కావాలి. నీటి భద్రత వస్తే దేశానికి శ్రీరామ రక్ష అవుతుంది. ముందుగా రాష్ట్రాల్లో అంతర్గతంగా నదులు కలిపితే... దేశంలో ఇతర నదుల అనుసంధానం జరుగుతుంది. గోదావరి- కావేరీ నదులు అనుసంధానమైతే ఆ తర్వాత క్రమంగా మిగతా నీటీ వనరులు కలిసే అవకాశం ఉంటుంది. శ్రీలంకలోనూ తమిళులు కాంగ్రెస్ కారణంగా ఇబ్బందులు పడ్డారు. అన్నాడీఎంకే అంటే గుర్తు వచ్చేది జయలలితే. మళ్లీ గెలిచేది ఏఐఏడీఎంకే- బీజేపీ కూటమే. 33 శాతం రిజర్వేషన్లను మహిళలకు ఇవ్వాలని ప్రధాని మోదీ నిర్ణయించారు. కానీ డీఎంకే, టీఎంసీ, కాంగ్రెస్ లాంటి పార్టీలు మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించాయి. మహిళా రిజర్వేషన్ల బిల్లును అడ్డుకోవటం ద్వారా కాంగ్రెస్ నేతృత్వంలోని డీఎంకే మహిళలకు ద్రోహం చేసింది. మహిళల ప్రాతినిధ్యం కోసం అదనంగా సీట్లు పెంచే ప్రయత్నం జరిగింది. మహిళలకు సీట్లు పెరిగితే ఇండి కూటమికి ఎందుకు అడ్డుకుందోననేది ప్రజలంతా ఆలోచించాలి. మహిళా రిజర్వేషన్ బిల్లును ఎందుకు వ్యతిరేకించిందో డీఎంకే సమాధానం చెప్పాలి. మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం చాలా కాలంగా నాలాంటి వ్యక్తులు పోరాడుతున్నారు. 2029 ఎన్నికలకే ఈ రిజర్వేషన్ అమలు కావాలని ప్రధాని మోదీ భావించారు. గడచిన 30 ఏళ్లుగా మహిళలు తమకు 33 శాతం రిజర్వేషన్ వస్తుందని ఎదురు చూస్తున్నారు. దేవెగౌడ ప్రధానిగా ఉన్న సమయంలో రిజర్వేషన్ బిల్లు తీసుకువస్తే కాంగ్రెస్ వ్యతిరేకించింది. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించటం అనేది దేశానికి ఓ ప్రగతిశీల విధానం. దీనిని అడ్డుకోవటం ద్వారా కాంగ్రెస్ మహిళా సాధికారితను అడ్డుకుంది. ఇండి కూటమి పార్టీలు మహిళలకు సమాధానం చెప్పాలి. దేశంలో సగం జనాభా మహిళలే. ఈ విషయాన్ని ఇండి కూటమి పార్టీలు ఎందుకు గుర్తించటం లేదు..? మహిళా బిల్లు వీగిపోయేలా చేసిన ఇండి కూటమి ఎన్డీఏ ఓడించలేదు... 50 శాతం సీట్లు పెరుగుతాయని స్పష్టంగా చెబుతుంటే ఇబ్బంది ఏమిటి..? గతంలో జనాభా లెక్కల ప్రాతిపదికనే డీలిమిటేషన్ ప్రక్రియ చోటు చేసుకుంది. కేంద్రం ప్రతిపాదించిన డీలిమిటేషన్ బిల్లు వల్ల తమిళనాడు, ఏపీ, కేరళ, తెలంగాణ, కర్ణాటక లాంటి రాష్ట్రాలకు సీట్లు పెరిగి ఉండేవి. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగాలని డీఎంకే కోరుకుంటోందా..? 2027 సెన్సెస్ ప్రకారం చేస్తే దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయి. కొన్ని పార్టీలు సంస్కరణలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాయి. డీఎంకే తీసుకున్న నిర్ణయం వల్ల మహిళలు నష్ట పోయారు... దక్షిణాది రాష్ట్రాలు నష్టపోయాయి"అని ఏపీ సీఎం వివరించారు.

**ఎన్డీఏతోనే తమిళనాడుకు పూర్వవైభవం** : "గతంలో తమిళనాడు ఓ బలమైన ఆర్థిక వ్యవస్థ. ఇప్పుడు పరిస్థితి ఏమిటన్నది తమిళ ప్రజలే అంచనా వేయాలి. తమిళనాడుకు పూర్వవైభవం రావాలంటే ఎన్డీఏ అభ్యర్థులకే ఓటు వేయాలి. 5 ఏళ్ల పాటు మేం అధికారంలో లేనప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఓ పార్టీ విధ్వంసం చేసింది. 2024లో డబుల్ ఇంజన్ సర్కార్ అధికారంలోకి వచ్చింది... 22 నెలల్లో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నాం. గడచిన ఐదేళ్లుగా చెన్నై అభివృద్ధి ఆగిపోయింది. తమిళ ప్రజలకు ప్రయోజనాలు అందటం లేదు. సంస్కరణలతో ముందుకు వెళ్తేనే భవిష్యత్తు ఉంటుంది. దేశంలోకి వస్తున్న పెట్టుబడుల్లో 25 శాతం పెట్టుబడులు ఏపీకి వచ్చాయి. కేం( డీఎంకే హయాంలో నేరాల రేటు బాగా పెరిగిపోయింది. తమిళ ప్రజల మధ్య విబేధాలు, విద్వేషాలను తీసుకువచ్చారు. తమిళనాడుకు కేంద్రం లక్షల కోట్ల రూపాయలను అందించింది. సాగర్ మాల కింద రూ.93 వేల కోట్లను వ్యయం చేశారు. ఎన్డీఏలో భాగస్వామిగా చాలా కాలంగా పనిచేస్తున్నాం... సరైన సమయంలో సరైన నేతగా ప్రధాని మోదీ ఉన్నారు. ప్రపంచంలో అత్యంత వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ ఉంది. గతంలో చెన్నై ఉమ్మడి రాజధానిగా ఏపీ తమిళనాడు కలిసే ఉన్నాయి. ఇప్పుడు చెన్నై వెనుకపడిపోయింది. జయలలిత స్థాపించిన ఏఐఏడీఎంకే నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి గెలవాలి. అభివృద్ధి సాధించాలి. అభివృద్ధికి సహకారం అందించాలని ప్రజలందరినీ కోరుతున్నాను. జాతి ప్రయోజనాల కోసం, జాతి నిర్మాణం కోసం ఎన్డీఏ గెలవాలి. డబుల్ ఇంజన్ సర్కార్ అధికారంలోకి వస్తే ప్రగతి అంటే ఏమిటో మీరే చూస్తారు."అని ముఖ్యమంత్రి చెప్పారు. ముఖ్యమంత్రి తమిళనాడు పర్యటనలో కేంద్ర మంత్రులు రామ్మోహన్నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, తమిళనాడుకు చెందిన బీజేపీ, అన్నాడీఎంకే సహా ఎన్డీఏ పార్టీలకు చెందిన నేతలు పాల్గొన్నారు.

# సిగ్గుపడమ్మా...స్వర్ణలత...!

..ప్రజాస్వామ్యం అనే సౌధం క్రమంగా బీటలు వారుతున్న వేళ దానిని నిలబెట్టే నాలుగో స్థంభమే జర్నలిజం(మీడియా). కానీ అదే మీడియా లోపల విలువల కోసం నిలబడే జర్నలిస్టుల పరిస్థితి మాత్రం ఇంకా దయనీయంగా మారుతోంది.రాజకీయ పెత్తందారుల ముందు, సంస్థల అధికారాల ముందు తలవంచే వాతావరణంలో ఊగిసలాడుతుంది నిజం కోసం నిలబడే కొందరు జర్నలిస్టులు ఒంటరిపోరాటం చేస్తున్నారు.

వారి బాధను చూడాల్సిన సంస్థలు,ప్రభుత్వాలు కళ్ళు,చెవులు మూసుకుంటే... సమాజం మాత్రం వారి త్యాగాలను గమనించడంలో పూర్తిగా విఫలమవుతోంది. ప్రతీ ఉదయం సూర్యుడు వెలుగుకంటే ముందేవారి జీవన ప్రయాణం మొదలవుతుంది. ఆకలి,దాహం అనే భావనలు కూడా వారికి వార్తల ముందు చిన్న వే. కాళ్లలో బలమున్నంత వరకు పరుగులు,చేతిలో కలం ఉన్నంత వరకు అక్షర పోరాటం,ఇదే వారి జీవితం. కుటుంబ బాధ్యతలు,వ్యక్తిగత అవసరాలు అన్నీ పక్కన పెట్టి,ఈ సమాజం కోసం బ్రతకాలని ఎంచుకున్న ఈ వృత్తి వారికి సుఖం కంటే బాధనే ఎక్కువ ఇస్తుంది. వారిని చాలా మంది అపార్థం చేసుకుంటున్నారు. "జర్నలిస్టులు అంటే ఈజీ మనీ సంపాదకులు" అనే ముద్రలు, నిందలు,విమర్శలు ఇవన్నీ విలువ లతో పనిచేసే జర్నలిస్టులు భరించాల్సి వచ్చింది. నిజాలను బయటపెడితే బెదిరింపులు,దాడులు, కొన్ని సందర్భాల్లో ప్రాణహానికీ గురయ్యే పరిస్థితులు. ఆరోగ్యం క్షీణించినా,జీవితం నిస్సహాయంగా మారినా... వారు ఆగలేదు.

సొంతఇల్లు అనేది ఒకప్పటి మాట ఇప్పటికి అద్దె ఇల్లే వారికీ,పిల్లల చదువులు భారంగా మారతాయి.ఆడపిల్లల పెళ్లిళ్లు ఆర్థికంగా కష్ట సాధ్యం అవుతాయి.ఈ కష్టాలన్నింటినీ భరిస్తూ, "ఇది మా వృత్తి కాదు---మా ధర్మం" అని నమ్ము తూ ముందుకు సాగుతున్నారు. దశాబ్దాలుగా జర్నలిజంలో ఉన్న కొందరు విలువల తో కూడిన జర్నలిస్టులు ఒక వింత ప్రపంచంలో జీవిస్తున్నారు.

వారికి బయటి ప్రపంచం కన్నా వార్త ల ప్రపంచమే నిజం.కొత్త కథనాల కోసం వెతుకు తూ,అణగారిన వర్గాల గొంతుకగా మారుతూ, సమాజాన్ని చైతన్యపరచే ప్రయత్నంలో తమను తాము మరిచిపోయారు. వారి రూపం,వారి జీవితం,ఇవి అన్నీ జర్నలిజంలో వారి తపస్సుకు ప్రతి బింబాలు... వారి కథలు పెద్దగా వినిపించవు...కానీ వారి కలం మాత్రం సమాజాన్ని మేల్కొలుపుతోంది. వారి బాధలు ఎవరికి కనిపించకపోయినా...,వారి బాధ్యత మాత్రం ఎప్పటికీ తగ్గదు. లిజర్నలిజం అంటే ఉద్యోగం కాదు,ఓ సంకల్పం.విలువలతో జీవించడం,అదే వారికి నిజమైన గౌరవం"ఇది సామాజిక మద్యమాల్లో చక్కర్లు కొడుతోంది.ఇది యాదార్థం వాస్తవం.అవినీతికి అలవాటు పడి అసత్యపు ,అబద్ధాల బ్రతుకులు బ్రతికే కొంతమంది సమాచార శాఖ ఉద్యోగుల నిర్లక్ష్యం అక్షరం సాక్షిగా జర్నలిస్టుల జీవితాలు చెదలు పట్టిన పుస్తకాలలాగా అయి క్రమేణా వారి జీవితాల్లో విషాదం నింపుతోంది. ఇవన్నీ చదవడానికి, చదివే వారికి వింతలా మరికొంత మందికి రోతలా ఉన్నా నేటి వాస్తవ పరిస్థితులను గమనిస్తే ఈ సమాజానికి మూల స్తంబమైన నాలుగో స్తంభం నవ్వుల పాలు అవుతున్నది,నవ్వుల పాలు చేస్తున్నారు కొందరు.ఇలాంటి దౌర్భాగ్యపు పరిస్థితి రావడానికి మేడం స్వర్ణలత కూడా ఒకింత కారణం కాచ్చన్నది నేడు జరుగుతున్న పరిణామాలను బట్టి చెప్పచ్చు. ఎలా అనవచ్చు ఏమిటీ అందుకు గల నిదర్శనం అంటే ఒక అడిషనల్ డైరెక్టర్ గా గత ప్రభుత్వ హాయంలో రీజినల్ జాయింట్ డైరెక్టర్ నుంచి అడ్డదారిలో అందళం ఎక్కి నడిమంత్రపు సిరి లాగా ఏసీ గదుల్లో కూర్చుని ఎందరో నిజమైన జర్నలిస్టుల జీవితాల్లో నిప్పుల6 పోసి అమెకు భజన చేసే జర్నలిస్టుల కు జాతర చేసుకునేలా చేసిందనే వాస్తవాలు లేకపోలేదు. అంతెందుకు గత ప్రభుత్వం జర్నలిస్టుల జీవితాలను చిన్నా భిన్నం చేసిందని జీవో142 పై దుమ్మెత్తి పోశారు.కానీ జీవో కొందరికే పరిమితం అయ్యిందే తప్ప అక్రమార్కులకు అడ్డే లేకుండా పోయింది.ఇక మీడియా అంటే చంద్రబాబు నాయుడు చంద్రబాబు నాయుడు అంటే మీడియా అన్నది ఆయన ముఖ్యమంత్రి గా పదవి బాధ్యతలు స్వీకరించిన తొలినాళ్ళ నుంచి నలబై సంవత్సరాలు అయిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి మీడియా పట్ల సానుకూల దృక్పథం ఇప్పటికి ఉంది. అయితే గత ప్రభుత్వ విధానాలతో విసిగి వేసరిపోయిన జర్నలిస్టుల జీవితాల్లో వెలుగులు వస్తాయని ఆశించిన ఎంతో మంది జర్నలిస్టుల కు స్వర్ణలత లాంటి నిర్లక్ష్యపు,అహంకారపు అధికారులు వల్ల వారి కోరికలు అసనిపాతం లా తయారయ్యాయని చెప్పక తప్పడం లేదు.ఇవన్నీ కూడా విలువలు విశ్వసనీయత అన్నవి పూర్తిగా కాకపోయినా ఎంతో కొంత పాటించే వారికి శాపంగా మారిందనేది నిత్య సత్యమై నిలుస్తోంది. ఇలా ఎందుకు అనాల్సి వస్తోందని అంటే రాష్ట్ర ప్రభుత్వం ఏ ఉద్దేశ్యం తో జీవో 84 ఇచ్చిందనేది వేలాది జర్నలిస్టులకు తెలుసు.దానిపై రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం లో పోరాటాలు కొందరు చేస్తున్నారు న్యాయమన్నది అంగడిలో సరుకయింది కాబట్టి న్యాయస్థానం తీర్పు సిరాసవహించక తప్పదనుకోండి.

ఇక సమాచార శాఖ విషయానికి వస్తే అనేక జిల్లాలలో పలుకుబడి, ఏలుబడి ఉన్నవారికి అగ్రతాంబూలం వేశారు. అయితే రాష్ట్ర స్థాయి కార్యాలయంలో కూడా అక్రిడేషన్ లు అనేవి సంతలో సరుకులాగా ఈ అడిషనల్ డైరెక్టర్ స్వర్ణలత చేశారన్నది యాదార్థం. జీవో 84 ప్రకారం ఏంప్యానల్మెంట్ కలిగిన దిన పత్రికలకు ,వార, పక్ష, మాస పత్రికలు గుంటూరు, కృష్ణా జిల్లా పరిధిలో ఉంటే రాష్ట్ర స్థాయి కార్డులు ఇవ్వలనేది ఉంది.కానీ జనంలో లేని మనుగడలో లేని ,అసలు ఏంప్యానల్మెంట్ లేని పత్రిక లకు అగ్ర తాంబూలం వేసి అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగింది.కొన్ని పత్రికలు సంవత్సరాలు తరబడి రెగ్యులారిటి లేక ఎంప్యానల్మెంట్ బ్లాక్ లిస్ట్ లో ఉన్న ఆయా సంస్థలు అడిగిన వన్నీ కార్డులు అడ్డగోలు గా ఇవ్వడం జరిగింది.ఇదేమిటని ప్రశ్నిస్తే అంతా యిష్టం అంటూ అడ్డగోలు సమాధానం చెప్పడం మేడం స్వర్ణలత వం తయింది.కోర్టులు కెళితే కార్డులు అపమని అంటే నిస్సిగ్గుగా కోర్టులు సాకు చూపి కాకి కబుర్లు చెప్పడం పరిపాటిగా మారడం ఆమె వంతయింది.ఇలాంటి నేరాలు ఘోరాలు చూడలేక ఐ ఎఎస్ లు కూడా సమాచార శాఖ కి రావాలంటే హడలెత్తుతూ, వచ్చిన వారు ఇదేమి శాఖ రా నాయన అంటూ ఎప్పుడెప్పుడా ఈ శాఖ నుంచి బదిలిపై వెళ్ళిపోదా మా అన్న మీమాంసకు వస్తున్న విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.

పదవీ విరమణ దగ్గర పడుతున్న తరుణంలో దీపం ఉండగానే ఇళ్ళు చక్కదిద్దు కుందామన్నా రో ఏమో తెలియదు కానీ అమే హాయం లో సమాచార శాఖనే చెండాలం చేసిందనే ఆరోపణలు తరచూ వింటూనే ఉంటున్నాము.మరి ఇప్పటికయినా ఉన్నతాధికారులు ఆమె పదవి కాలం లో జరిగిన అనేక రకాల అవకతవకలపై సమగ్ర విచారణ చేసి ఆమె పై చర్యలు తీసుకోవాలని పలువురు జర్నలిస్టులు కోరుకుంటున్నారు.

## శభాష్ స్వర్ణలత మేడం...

కానీ ఎన్ని సినిమాలు వచ్చిన ఎన్ని పోరాటాలు చేసిన కొంత మంది ప్రభుత్వ ఉద్యోగులలో మాత్రం తమ స్వార్థం, నిరంకుసత్వం, నిర్లక్ష్యం,నిజాయితీ లేని తనం, వృత్తి పట్ల అంకితభావం లేక పోవడం, అవినీతి,అసంబద్ధ విధానాలతో సగటు మనిషి జీవితాన్ని చిన్నాభిన్నం చేసేందుకు కూడా ఏమాత్రం వెనుకాడటం లేదని చెప్పాలి.ప్రజల రక్తముద్దలను చెమట చుక్కలుగా చేసి తమ కష్టార్జితం తో కట్టే పన్నుల రూపంలో వచ్చే ఆదాయం జీతాల రూపంలో తీసుకుని పేదవాడు కూడు గూడు లేకుండా ఉండి ఇలాంటి అవినీతి అధికారులను ఏసీ గదుల్లో కూర్చోబెడితే అక్కడ కూడా ఎంగిలి కూటికి ఆశపడి తమ వద్దకు వచ్చే సామాన్యులను బిచ్చగాళ్ల కంటే హీనంగా చూస్తున్న సందర్భంలో ఇదేనా మన ప్రజాస్వామ్య వ్యవస్థ అన్న ఆవేదన కలుగుతోంది.

ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత రాజకీయ పార్టీలు, అధికార వ్యవస్థలతో విసిగి వేసరిపోయిన ప్రజలు ఒకనాటి ఆంగ్లేయుల పాలనను గుర్తు తెర్చుకుంటారని స్వాతంత్ర్యం రాక మునుపే చక్రవర్తి రాజగోపాలచారి చెప్పిన విధంగా నేటి అధికారుల తీరు తెన్నులున్నాయనేది యాదార్థం. నాడు పరాయి మతస్తులు, పరాయి దేశస్తులు హిందువులక దన మాన ప్రాణాలను దోచుకుని పోతే నేడు అదే మతం అదే అదే దేశం కు సంబంధించిన ఆచారాలను పాటుస్తున్న కొంతమంది అవినీతి అధికారులు హిందు సమాజం అన్న హిందువుల అభివృద్ధి మూలమైన వాటిపై అనేక ఆంక్షలు విధిస్తున్న అత్యున్నత స్థాయి అధికారులు ప్రాథమిక విచారణ కూడా చేయలేని స్థితిలో ఉండటం ఈ రాష్ట్ర ప్రజానీకం చేసుకున్న దౌర్భాగ్యమా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఇదంతా ఎందుకు చెప్పాల్సి వస్తుందయ్యా అంటే...ఈ రాష్ట్రంలో ఉండే దాదాపు ముప్పై ఎనిమిది శాఖల పనితీరు,పురోగతి,ప్రగతి నివేదికలను ప్రజల ముందుకు ఉంచేందుకు సమాచార శాఖ అనేది ప్రభుత్వం ఏర్పాటు చేసి వారికి ప్రత్యేక జీతాలు, ప్రత్యేక వాహనాలు కేటాయించి ఈ రాష్ట్రంలో ఉన్న ప్రసార సాధనాల ద్వారా అంటే దిన వార మాస పత్రుకలు, టెలివిజన్ ద్వారా ప్రజల చెంతకు చేరేలా కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వినియోగిస్తూ ఉంటారు.ఇది ఈదేశం అన్ని రాష్ట్రాల్లో జరిగే నిరంతర పక్రియ.మరి ముఖ్యంగా నవ్యాంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కానీ,భావి ముఖ్యమంత్రి నారా లోకేష్ కానీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు మీడియా పట్ల సానుకూల దృక్పథంతో మీడియా అంటే ఎంతో సముచితమైన స్థానాన్ని కేటాయిస్తూ ఉండటం అందరి కి విదితమే. నారా లోకేష్ అయితే సోషియల్ మీడియాకి కూడా ప్రభుత్వ అక్రిడేషన్ ఇవ్వాలని అందుకోసం మంత్రుల బృందంతో కూడిన కమిటీ ని వేసి అధ్యయనం చేయాలని సూచించారు. కొన్ని అనివార్య కారణాల వల్ల సోషియల్ మీడియా కు అక్రిడేషన్ కార్డులు మంజూరు అనేది అమలుకు నోచుకోలేదు. అయితే గత కొన్ని నెలల క్రితం గత డైరెక్టర్ హిమాన్స్ శుక్లా తో సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి సచివాలయ ఐదవ బ్లాక్ లో మీడియా ఇష్టా గోష్ఠి లో రాష్ట్రంలో ఉన్న పత్రికల మనుగడ పత్రిక లకు యాడ్స్ విషయంలో ఉన్న అడ్డంకులు ఇలా అనేక విషయాలపై సుదీర్ఘంగా చర్చించి అర్హులైన, ఆరునెలల రెగ్యులారిటి ఉన్న పత్రికలకు ఎంప్యానల్మెంట్ చేసేలా చర్యలు తీసుకునేందుకు సాధ్యా సాధ్యాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. అయితే సమాచార శాఖ అధికారులు పద్దెనిమిది నెలలు దాటిన పత్రికలు అర్హుల ని ఎంప్యానల్మెంట్ అనేది నిరంతర ప్రక్రియ అని సొల్లు కబుర్లు చెప్పగా గత డైరెక్టర్ ఇదే అడిషనల్ డైరెక్టర్ స్వర్ణలత విషయంలో అసంతృప్తి వ్యక్తం చేసిన సందర్భాలు బోలెడు ఉన్నాయి.ఆయన ఈ సమాచార శాఖ వద్దురా అయ్యా అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు విన్నవించుకుని నెల్లూరు జిల్లా సర్వోన్నతాధికారి గా బదిలీపై వెళ్లడం జరిగింది. ఆ తరువాత ఇతర ఐఏఎస్ లకు ఇంచార్జి ఇచ్చిన, పోస్టింగ్ ఇచ్చినా ఈ కార్యాలయం మెట్లు కూడా ఎక్కలేదు. ఎట్టకేలకు యువ ఐఎఎస్ కె ఎస్ విశ్వనాధన్ గత సంవత్సరం అక్టోబర్ లో సమాచార శాఖ డైరెక్టర్ గా బాధ్యతలు తీసుకున్నారు.ఈయన కూడా పత్రికా సంపాదకుల పట్ల, జర్నలిస్టుల పట్ల సానుకూల దృక్పథంతో ఉన్నా కేవలం ఈ అడిషనల్ డైరెక్టర్ గా ఇంచార్జి ఆర్జెడీ స్వర్ణలత కారణంగా ఎంతో మంది జర్నలిస్టుల జీవితాలను చీకటి మయం చేసిందని చెప్పాలి.గత ప్రభుత్వ హాయాంలో ఉన్న సమాచార శాఖ కమిషనర్ తుమ్మా విజయకుమార్ రెడ్డి హాయాంలో నీమతం నా మతం ఒకటే నేనని ఈ రాష్ట్రంలో తనకంటే సీనియర్ ఇంకొకరు లేరని విజయవాడ జోన్ ఆర్జేడీ గా ఉన్న మేడం స్వర్ణలత అడిషనల్ డైరెక్టర్ కుర్చీ ఎక్కి ఏసీ గదిలో హాయిగా ఉంటూ తనకు సలాం ,గులాంగిరి చేసి అమ్మా ఓ కరుణామయి అని కాకమ్మ కబుర్లు చెప్పే జర్నలిస్టుల ముసుగులో ఉన్న కొంతమంది బ్రోకర్ల కు పెద్దపీట వేసి కనీసం సమాచార శాఖకు ప్రతి రోజు రాని ,తనకు వంతపాడే అనుకూలంగా ఉన్న కొన్ని పత్రికలను ఎంప్యానల్మెంట్ చేసి వారి కళ్ళల్లో ఆనందం నింపి న కరుణామయి ఇతరులు కళ్లలో కారం కొట్టిన చందాన తన అధికార జులుం ప్రదర్శిస్తూ పబ్బం గడుపుకుని కేవలం ఏడు పనిదినాల లో పదవి విరమణకు సిద్దమైనది..ఇక అసలు కథ ఇక్కడే మొదలు అయిందని చెప్పాలి.ఏడు సంవత్సరాలు ఒక కమిషనర్, ఇద్దరు డైరెక్టర్లు చెప్పినా అదేశాలు ఇచ్చిన ఏదో వంక చూపి కూటమి ప్రభుత్వం లో కీలక భాగస్వామ్యం గా జనసేన పార్టీ కీలకనాయుకుడు మంత్రి నాదెండ్ల, మరో మంత్రి కందుల దుర్గేష్, అదే శాఖా మంత్రి కొలుసు పార్థ సారధి,ముఖ్యమంత్రి కార్యాలయం అధికారులు చెప్పిన ఎంప్యాన్మెంట్ అనే ఫైళ్లను పరిశీలించకుండా అనారోగ్యం, ఇతర అనేక రకాల సాకులు చెప్పి ఎంతో మంది సంపాదకుల జీవితాల్లో నిప్పులు పోసిన మేడం స్వర్ణలత ఏడు పనిదినాలలో తన ఆఖరి అవకాసాన్ని అద్భుతమైన వేదిక గా చేసుకునేందుకు మార్గం సుగమం చేసుకుందనే ఆరోపణలు బోలెడు వినిపిస్తున్నాయి. ఏడు సంవత్సరాలు నిరీక్షణ లో ఎంతో అలసి సొలసి పోయిన అర్హులైన సంపాదకులు అడిగినంత అందిచ్చి ఎంప్యాన్మెంట్ పక్రియ పూర్తి చేసుకుని అటు అక్రిడేషన్ లు ఇటు ప్రభుత్వ ప్రకటనలు ద్వారా లబ్ధి పొందేందుకు సిద్ధమయ్యారన్నా ప్రచారం నేడు జోరుగా సాగుతోంది. ఇక మేడం స్వర్ణలత మతాన్నే మార్చి హిందువులను గొర్రెల ను చేసి ప్రభుత్వాల నే ఏమార్చి ముప్పై నాలుగు సంవత్సరాలు కోట్లాది రూపాయల హిందూ మతం ముసుగులో జీతాలు, అలవెన్స్ లు, తిరగని కారు కు బిల్లులు ,ఇలా ఒకటి కాదు రెండు కాదు అనేకం చేసిన పట్టించుకోని అసమర్థ ప్రభుత్వాలు ఉన్న ఈ తరుణంలో మేడం స్వర్ణలత జీవితం ప్రజాభూమి గొంతెత్తి మొత్తుకున్న విదంగా సువర్ణ మయం చేసుకోబోతుందనే ఊహాగానాలు ఈ రాష్ట్రం మొత్తం కోడై కూస్తుందనే ప్రచారం కొంతమంది జర్నలిస్టుల వర్గాల్లో వినిపిస్తున్నాయి. మరి ఇవన్నీ నిజాల ఈ ప్రజాభూమి వాడు చెప్పిందే వేదమా అన్న అనుమానాలు, ఆగ్రహావేశాలు కొన్ని వర్గాల్లో రావచ్చు. అది సహజం. అయితే అడిషనల్ డైరెక్టర్ బాధ్యతలు చేపట్టిన తరువాత మేడం స్వర్ణలత చేసిన ఎంప్యాన్మెంట్ పక్రియ సరియైనది కాదని ఇప్పటికే లోకాయుక్త కోర్టులో వ్యాజ్యం నడుస్తోంది. అనేక ఆర్టీ ఐ లు పెండింగ్ లో ఉన్నాయి...ఇంకా మేడం స్వర్ణలత కన్వీనర్ గా మంజూరు చేసిన అక్రిడేషన్ లపై కోర్టుల స్టే లు ఉన్నాయి చివరి సమయం లో ఎంప్యాన్మెంట్ దరఖాస్తులు పరిశీలనలో ఏలాంటి ముందస్తు నోటీసు ఇవ్వకుండా తనకు అయోచిత లబ్ది చేకూర్చిన వారికి మొక్కుబడిగా విచారణ చేయించి సదరు పత్రికలకు లబ్ధి చేకూర్చేందుకు కింది స్థాయి సిబ్బంది తో రిపోర్టులను సిద్ధం చేసినట్లు కూడా ఉన్నాయి. ఇవన్నీ కూడా ఉన్నతాధికారులు విచారణ, ఏసీబీ,విజిలెన్స్ అధికారులు సమగ్ర దర్యాప్తు చేస్తే అత్యున్నత మైన సమాచార శాఖ ఎంత దిగజారి జారీ వేర్చేశారో అట్లే అర్థమవుతుంది. ఇన్ని లోపాలు ఉన్నా ఏడు పనిదినాల లో ఎన్నో అద్భుతాలు చేయడానికి సిద్ధమైనట్లు మేడం స్వర్ణలత పై వస్తున్న ఆరోపణలలో నిజమెంత అనేది ఈ ఏడు పనిదినాల తరువాత ఎంప్యాన్మెంట్ లిస్ట్ లో చేరే కొత్త పత్రిక ల జాబితానే బహిర్గతం చేస్తుంది.

# మఠంలో దొంగలు పడ్డారా..!

**మొదటి పేజీ తరువాయి**

శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామివారి వలన ప్రసిద్ధి పొందుట చేత కందిమల్లయ్యపల్లె తర్వాతి కాలములో బ్రహ్మంగారిమఠంగా ప్రసిద్ధి చెందింది.

ప్రపంచంలో ఏ వింత జరిగిన ఇది వీరబ్రహ్మేంద్రస్వామివారు తన కాలజ్ఞానంలో ఆనాడే చెప్పారు అంటూ ప్రజలు గుర్తుకు తెచ్చుకుంటూ ఉంటారు. కాలజ్ఞానంలో చెప్పినవన్నీ జరిగాయి, జరుగుతున్నాయి.

అయితే ఆ మహనీయులు నివసించి సజీవ సమాధి వహించిన ప్రాంతంలో జరుగుతున్న దురదృష్ట కర సంఘటనలు కాలజ్ఞాని భక్తుల హృదయాలను కలిచి వేస్తున్నాయి.శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి సన్నిధిలో జరుగుతున్న ఆపచారాలు చూస్తుంటే అహో వీరబ్రహ్మ ఏమిటీ మాకీకర్మ అంటూ బ్రహ్మంగారి భక్తులు తమ హృదయాంతరములలో మనో వేదన ను నింపుకుని మౌనం వహిస్తున్నారు.కారణం అది ఆ జేజినాయన పట్ల ఉన్న అపారమైన,అచంచలమైన భక్తి.అందులో దివంగత మతాధిపతులు శ్రీశ్రీశ్రీ వీరభోగ వసంత వేంకటేశ్వర స్వామి వారి పట్ల ఉన్న గురుభక్తి కూడా అక్కడి దుర్మాగాపు పనుల కు పూనుకున్న,చేస్తున్న వారికి వరంగా మారిందని చెప్పాలి.

ఇక అసలు విషయానికి వస్తే మఠం లో దొంగలు పడ్డారా లేక దొంగలే మఠం లో ఉన్నారా అన్న ప్రశ్న ఇప్పుడు బ్రహ్మంగారి భక్తుల్లో ఒక్కోటిగా రేకిస్తోంది కారణం మఠం లో జరుగుతున్న అన్యాయపు పనులు ఒక్కోక్కటిగా వెలుగులోకి రావడమే.నిన్న మొన్న దేవాదాయ ధర్మాదాయ శాఖా అధికారులు విచారణ లో విస్తుపోయే నిజాలు వెల్లడి కావడమే ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి.

శ్రీ బ్రహ్మంగారి మఠం అభివృద్ధి లో భాగంగా పూర్వపు మతాధిపతులు శ్రీ వీరభోగవసంత వేంకటేశ్వర స్వామి వారి ప్రియ శిష్యుడైన కర్ణాటక మాజీ మంత్రి గాలి కరుణాకర్ రెడ్డి శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి పార్కు అభివృద్ధి కి ముందుకు రావడం అక్కడ శ్రీ స్వామి విగ్రహం ఏర్పాటు చేయడం జరిగింది. ఆనాడు ముఖ్యఅతిథిగా ఆనాటి మైదుకూరు ఎమ్మెల్యే మాజీ మంత్రి డా.డిఎల్ రవీంద్రారెడ్డి కూడా హాజరై శ్రీ బ్రహ్మంగారి చతుస్సజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆతరువాత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సహాయ సహకారంతో రాష్ట్ర పర్యాటకు శాఖ 169 లక్షల ప్రభుత్వ నిధులతో భక్తుల సౌకర్యం కోసం 2010 ఒక పెద్ద భవంతిని నిర్మించడం జరిగింది.ఆ తరువాత కాలంలో మఠం నిర్వాహకుల నిర్లక్ష్యం కారణంగా శ్రీ స్వామి పార్కు కాస్త జూదరులు ,ఇతర అసాంఘిక కార్యకలాపాలకు కొంత అడ్డాగా మరి పార్కు సహజత్వము దెబ్బతినే స్థాయికి చేరుకుంటున్న పరిస్థితులు దాపురించాయి.ఏడాది ఒక సారి జరిగే స్వామి జన్మదిన వేడుకలకు స్వామి శిలామూర్తి విగ్రహం ముస్తాబు చేయడం ఆ తదనంతరం నిరాదరణ గురవ్వడం పరిపాటిగా మారుతూ వస్తోంది. అయితే పూర్వపు మతాధిపతులు శ్రీవీరభోగ వసంత వేంకటేశ్వర స్వామి 2021 సంవత్సరం మేనెల 8వతేదీన శివైక్యం చెందారు.ఆ తరవాత పీఠంపై కోర్టులకెక్కడంతో పిట్ పర్సన్ గా కడప దేవాదాయ ధర్మాదాయ శాఖా అసిస్టెంట్ కమిషన్ శంకర్ బాలాజిని దేవాదాయ ధర్మాదాయ శాఖా నియమించారు. ఆయన్ను కూడా గురుపత్నీమారుతీ మహాలక్ష్మి కోర్టు ద్వార అతని అవినీతి పై పోరాడి సస్పెండ్ చేయించారు. ఆతదనంతరం పరిణామాల నేపథ్యంలో పూర్వపు మతాధిపతులు మొదటి భార్య పెద్దకుమారుడు వెంకటాద్రి స్వామిని తాత్కాలిక మతాధిపతులు గా నియమించడం జరిగింది. ఆ తాత్కాలిక మతాధిపతులు శ్రీ వీరధర్మజ వెంకదాద్రి స్వామి తనకు తానే నామకరణం చేసుకుని తన బావమరిది పల్లకొండు పెంచల నరసింహా ప్రసాద్ ను మఠం భవిష్యత్ మేనేజర్ గా ప్రకటించిన విషయం అందరికి విదితమే. ఇక మేనేజర్ గా ఉన్న ఈశ్వరాచారి సంగతి జగమెరిగిన సత్యమే.ఇక వీరి పరిపాలన జరుగుతుండగా ఈ ఏడాది ఫిబ్రవరిలో పార్క్ లో ఉన్న భవనాన్ని కూల్చివేయడం జరిగింది.అయితే దీనిపై దేవాదాయ ధర్మాదాయ శాఖా నుండి కానీ పర్యాటక శాఖ నుంచి కానీ ఇతర శాఖల నుండి కానీ కూల్చివేతకు ఎలాంటి అనుమతి లేవు.కానీ బ్రహ్మంగారి మఠం అభివృద్ధి ముఖ్యమనే తాత్కాలిక మతాధిపతులు కానీ,కాబోయే మేనేజర్ తాత్కాలిక మతాధిపతులు బావమరిది పిపిన్ ప్రసాద్ కానీ ఆసలు వివాదాలకు మూలకారణమైన ప్రస్తుత మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి కానీ అటు పోలీసులకు గాని ఇటు దేవాదాయ ధర్మాదాయ శాఖా అధికారులకి ఫిర్యాదు చేయకపోకడంలో అనేక రకాల అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇక పూర్వపు మతాధిపతులు ను రెండవ వివాహం చేసుకుకి ఇద్దరు మైనర్ మగపిల్లలతో మఠం పీఠం కోసం మఠం లో జరిగే అక్రమ,అన్యాయం పై వీరోచిత పోరాటం చేస్తూ సొంత కుటుంబీకుల నుండే ఆస్తమానాలు ఎదుర్కొంటున్న గురుపత్నీ తన భర్త దివంగతులు ఆయిన ఆయన ఆశయ సాధన కోసం పోరాటం చేస్తున్న మారుతీ మహాలక్షుమ్మ దేవాదాయ ధర్మాదాయ శాఖా అధికారులకు పిర్యాదు చేయగా కర్నూలు డిప్యూటీ కమిషనర్ పట్టేం గురుప్రసాద్ విచారణ చేయగా మతాన్ని ఏలుబడి సాగిస్తున్న సదరు గొప్పవారి చరిత్ర మొత్తం బట్టబయలు అయింది.విచారణ లో తమకు తెలియకుండా పదకొండు మంది ఆ నిర్మాణము కూల్చి వారి వ్యక్తిగత నిర్మాణాలు చేసారని చెప్పడం మఠం పరువు ప్రతిష్ఠ ను బజారు పాలు చేసి నట్లు కాదా అని స్వామి భక్తులు ప్రశ్నిస్తున్నారు. మఠం వారసులమని భక్తుల సొమ్ముతో సోకులు పడే వీరు మతాన్ని మఠం ఆచారాలను,మఠం ఆస్తులను ఏమాత్రం కాపాడతారని భక్తులు ఆవేదన చెందుతున్నారు ఇక ఒక కుగ్రామైనా మఠం లో స్వామి సన్నిధికి కూతవేటు దూరంలో ఉండే ఖాకీలు కూడా తమ కళ్ళకు గంతలు కట్టుకుని ఉన్నారా అన్న ప్రశ్న కూడా ఉత్పన్నం మవుతోంది. ఖాకీల కళ్ళకు ఏ గంతలు కట్టారు అవినీతి అక్రమ దారుల నోట్ల కట్టలు ఖాకీల కళ్ళకు అడ్డుపడ్డాయా అన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఇక ఈ అన్యాయం, అక్రమమైన దుర్మాగాపు పనులను అరికట్టే వాడు ఎవరు లేరా ఆ వీరబ్రహ్మేంద్ర స్వామి నే ఆయన మఠం ను కాపాడుకోవాలా అన్న మీమాంసకు స్వామి భక్తులు వచ్చారు.భవిష్యత్ పరిణామాలు ఎలా ఉండబోతాయన్నది వేచిచూద్దాం.

ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణా

మంగళవారం, ఏప్రిల్ 21, 2026



# నవ్యాంధ్ర గమ్యాన్ని మార్చిన దార్శనికుడు నారా చంద్రబాబు నాయుడు

## తెలుగుదేశం పార్టీ పొలిటి బ్యూరో సభ్యులు & ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) జగ్గయ్యపేటలో అట్టహాసంగా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు

జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి

నవ్యాంధ్ర గమ్యాన్ని మార్చిన దార్శనికుడు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అని తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ అన్నారు.ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సారథి, జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, నవ్యాంధ్ర నిర్మాణ ప్రదాత, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు జగ్గయ్యపేట పట్టణంలో ఘనంగా నిర్వహిం చారు.జగ్గయ్యపేట పట్టణంలోని బంగారు కోట్ల సెంటర్ వద్ద వినాయకుడి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం ర్యాలీగా బయలుదేరి ఎన్టీఆర్ సర్కిల్ వద్దకు చేరుకున్నారు. అక్కడ దివంగత మాజీ ముఖ్యమంత్రివర్యులు ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం శాసనసభ్యులు, తెలుగు దేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం ర్యాలీగా అన్న క్యాం టీన్ వద్దకు చేరుకుని, అక్కడ పేదలు, కూలీలు కడుపునిండా భోజనం చేయగలిగే విధంగా కొనసాగుతున్న అన్న క్యాంటీన్ సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా హెరిటేజ్ సంస్థల అధిపతి నారా భువనేశ్వరి రాష్ట్రంలోని 269 అన్న క్యాంటీన్ల నిర్వహణ కోసం ₹76 లక్షల చెక్కును అందజేసిన విషయాన్ని గుర్తు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూనవ్యాంధ్ర శిల్పి నారా చంద్రబాబు నాయుడు నేడు 76వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా, ఒక సాధారణ రైతు కుటుంబంలో పుట్టి విద్యార్థి నాయకుడిగా ప్రారంభమైన ఆయన ప్రయాణం, ఐదు దశాబ్దాల ప్రజాసేవతో అపూర్వమైనదిగా నిలిచిందన్నారు.విజన్ 2020 ద్వారా ముందు చూపు చూపించిన ఆయన, నేటి ఐటీ అభివృద్ధి, హైటెక్ సిటీ, మైక్రోసాఫ్ట్ వంటి అంతర్జాతీయ సంస్థల స్థాపనతో తన దూరదృష్టిని నిరూపించారని తెలిపారు.జన్మభూమి, దయల్ యువర్ సీఎం వంటి కార్యక్రమాలతో ప్రజల వద్దకు పాలనను తీసుకువచ్చిన ఘనత ఆయనదే నన్నారు. విద్యుత్ సంస్కరణల ద్వారా 24 గంటల విద్యుత్, డ్వాక్రా సంఘాల ద్వారా మహిళా సాధికారత, విదేశీ విద్య పథకాల ద్వారా పేద విద్యార్థులకు అంతర్జాతీయ అవకాశాలు కల్పించి అనేక కుటుంబాల జీవితాలను మార్చారన్నారు. ఇప్పటికీ 76 ఏళ్ల వయసులోనూ డేటా సెంటర్లు, క్వాంటం వ్యాలీ, గ్రీన్ ఎనర్జీ వంటి భవిష్యత్ ప్రాజెక్టులపై కృషి చేస్తూ రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని కొనియాడారు.తన కుటుంబం కంటే పార్టీ కార్యకర్తలనే కుటుంబంగా భావించే మహానేత నారా చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు నెట్టెం శివరాం , తెలుగు నాడు అంగన్వాడి డ్వాక్రా సాధికార సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత గారు,మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లెల సీతమ్మ , మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పట్టణ, గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.









## ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధి

### డీఆర్ఓ చంద్రశేఖరరావు

**నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు: అధికారులకు హెచ్చరిక**
**కలెక్టరేట్‌లో ఘనంగా 'మీకోసం' కార్యక్రమం**
**మురుగు కాలువలు, స్మశాన వాటిక భూములపై రైతుల విన్నపం**

(ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా )

జిల్లాలో ప్రజల నుండి వచ్చే ప్రతి అర్జీని అత్యంత ప్రాధాన్యతతో, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్ఓ) కే. చంద్రశేఖరరావు స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో నిర్వహించిన 'మీకోసం' వేదికపై ఆయన ప్రజల నుండి వినతులను స్వీక రించారు. పారదర్శకత - సమయపాలన ముఖ్యంప్రభుత్వ సేవలు ప్రజలకు పారదర్శకంగా అందాలని, ఏ ఒక్కరూ ఇబ్బంది పడకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని డీఆర్ఓ తెలిపారు. విజిలెన్స్ డీసీ పోతురాజు, డీఎస్పీ అభిషేక్ తదితరులతో కలిసి ఆయన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించారు. అధికారులకు ఆయన దిశానిర్దేశం చేస్తూ.. "అర్జీ ఏ శాఖకు సంబంధించిదైనా సరే, స్పందనాత్మక దృక్పథంతో పని చేసి సమస్యకు పరిష్కారం చూపాలి" అని ఆదేశించారు. 'మీకోసం'లో ప్రధాన ఫిర్యాదులు:స్మశానవాటిక భూమిని కాపాడండి: కృత్తివెన్ను మండలం ఇంతేరు గ్రామంలో సర్వే నెం.89లో ఉన్న స్మశానవాటిక భూమిని కొందరు దొంగ పట్టాలతో ఆక్రమించేందుకు యత్నిస్తున్నారని గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. తక్షణమే ఈ భూమిని రక్షించి గ్రామ వినియోగానికి అప్పగించాలని కోరారు.ఆత్మాన్ కోడ్ మురుగు కాలువ ఆక్రమణలు:పెదపట్నం పంట కాలువ దిగువన ఉన్న మురుగు కాలువను 30 అడుగుల నుండి 3 అడుగులకు కుదించేశారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆక్రమణల వల్ల వర్షాకాలంలో పంట పొలాలు మునిగిపోతున్నాయని, తక్షణమే కాలువను త్రవ్వించాలని డీఆర్ఓను కోరారు.ఉద్యోగుల గ్రీవెన్స్ నిర్వహణసాధారణ ప్రజలతో పాటు, జిల్లా యంత్రాంగం ఉద్యోగుల సమస్యల కోసం ప్రత్యేకంగా గ్రీవెన్స్ నిర్వహించింది. తమ సర్వీస్ సమస్యలు, ఇతర అభ్యర్థనలను ఉద్యోగులు డీఆర్ఓ దృష్టికి తీసుకెళ్లగా, వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.పాల్గొన్న అధికారులు:ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో డాక్టర్ జే అరుణ, డ్రైనేజీ ఈఈ కిరణ్, డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, ఆర్ అండ్ బి ఈఈ లోకేశ్వరరావుతో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సామాజిక సమరయోధుడు బసవేశ్వరుడు:డీఆర్ఓ చంద్రశేఖరరావు నివాళి

**కుల వివక్షపై పోరాడిన మహనీయుడు**
**కలెక్టరేట్‌లో ఘనంగా బసవేశ్వరుని జయంతి వేడుకలు**
**అనుభవ మండపం - ప్రజాస్వామ్యానికి పునాది**



మచిలీపట్నం, (ప్రజాభూమి ప్రతినిధి)

12వ శతాబ్దంలోనే కుల వివక్షను ఎదిరించి, సామాజిక సమానత్వం కోసం పరితపించిన విశ్వగురు బసవేశ్వరుడు నేటి తరానికి ఆదర్శప్రాయుడని జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్ఓ) కే. చంద్రశేఖరరావు కొనియాడారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో బసవేశ్వరుని జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అభ్యుదయవాది.. సంస్కరణల వారధిఈ సందర్భంగా డీఆర్ఓ మాట్లాడుతూ బసవేశ్వరుని జీవిత విశేషాలను కొనియాడారు:సమానత్వమే మతం: కర్ణాటకలో జన్మించిన బసవేశ్వరుడు చిన్ననాటి నుంచే వర్ణ భేదాలు, లింగ వివక్షకు వ్యతిరేకంగా పోరాడారు.వచన సాహిత్యం: ఆయన రచించిన వచనాలు సామాన్య ప్రజల్లో చైతన్యాన్ని రగిలించాయని, శ్రమకు గౌరవం ఇవ్వాలనే గొప్ప సిద్ధాంతాన్ని ఆయన చాటారని తెలిపారు.అనుభవ మండపం: నేటి పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి మూల రూపమైన 'అనుభవ మండపం' ద్వారా అన్ని వర్గాల ప్రజలకు భావ ప్రకటనా స్వేచ్ఛను కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.ఆచరణలో పెట్టడమే నిజమైన నివాళివర్ణాంతర వివాహాలను ప్రోత్సహించి సామాజిక విప్లవాన్ని తీసుకొచ్చిన బసవేశ్వరుని బోధనలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని డీఆర్ఓ పిలుపునిచ్చారు. సోదర భావం, మానవతా విలువలతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:ఈ కార్యక్రమంలో విజిలెన్స్ డీసీ పోతు



రాజు, జెడ్పీ సీఈవో డాక్టర్ జే. అరుణ, అవనిగడ్డ డీఎస్పీ ఆర్. అభిషేక్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫణి ధూర్జటి, డ్రైనేజీ ఈఈ కిరణ్, కలెక్టరేట్ ఏవో రాధిక మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొని అంజలి ఘటించారు.

## చెత్త నుండి సంపద' పథకాన్ని కాపాడాలి

### - డిఆర్ఓ కి బిజెపి వినతి



మచిలీపట్నం, (ప్రజాభూమి ప్రతినిధి)

కృష్ణాజిల్లా కేంద్రం మచిలీపట్నంలో ఈరోజు నిర్వహించిన 'జనతా వారధి' కార్యక్రమంలో భాగంగా బిజెపి నాయకులు జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు, జిల్లా కన్వీనర్ గాజుల సిద్ధార్థ ఆధ్వ ర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ప్రధాన డిమాండ్:గ్రామీణ మరి యు పట్టణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణ కోసం ప్రవేశపెట్టి న చెత్త నుండి సంపద కార్యక్రమం నిర్వీర్యం కాకుండా చూడాలని, ఈ పథకం ద్వారా సంపద సృష్టిస్తూ పర్యావరణాన్ని కాపాడాలని బిజెపి నేతలు కోరారు. పారిశుద్ధ్య వ్యవస్థను బలోపేతం చేయా ల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపికి చెందిన పలువురు కీలక నేతలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు:కూనపరెడ్డి శ్రీనివాసరావు (కృష్ణాజిల్లా తాత్కాలిక అధ్యక్షులు)పంతం గజేంద్ర (రాష్ట్ర నాయకులు)ఘంటా సతీష్ సోమేశ్వరరావు (జిల్లా సెక్రటరీ)ప్రసన్న సలాది (మీడియా కన్వీనర్)రామ కృష్ణ మరియు ఇతర బిజెపి కార్యకర్తలు.

## పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలి

### పాశ్చాపురంలో జనసేన ప్రత్యేక పూజలు



(ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా)

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఇటీవల శస్త్ర చికిత్స జరిగిన నేపథ్యంలో, ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని కోరుతూ కృత్తివెన్ను మండలంలో జనసేన శ్రేణులు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలసౌరి సూచనల మేరకు పాశ్చాపురం గ్రామంలోని పురాతన ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి.స్వామివారికి అభిషేకాలు - అర్చనలుజనసేన నాయకులు గరికిపాటి శివ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ పేరున అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వ హించారు. పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకుని, ప్రజా సేవలో చురుగ్గా పాల్గొనాలని, ఆయనకు ఆ ఆంజనేయస్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు.ఈ పూజా కార్యక్రమంలో జనసేన మండల నాయకులు, పాశ్చాపురం గ్రామ జనసేన కార్యకర్తలు మరియు పవన్ కళ్యాణ్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

## ఘనంగా ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు

**- అగ్నిప్రమాదాలపై అవగాహన అవసరం: ఆర్టీసీ డీఎం పెద్దిరాజు**
**- విజేతలకు బహుమతులు అందజేసిన డీఎఫ్ఓ ఏసురత్నం**



(ప్రజాభూమి ప్రతినిధి)మచిలీపట్నం

అగ్నిమాపక కేంద్ర ఆవరణలో గత వారం రోజులుగా ఉత్సాహంగా సాగిన అగ్నిమాపక వారోత్సవాలు సోమవారంతో ఘనంగా ముగిశాయి. ఈ ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా ఆర్టీసీ డీఎం పెద్దిరాజు, అతిథిగా జిల్లా అగ్ని మాపక అధికారి (DFO) D. ఏసురత్నం విచ్చేశారు. వారోత్సవాల ముగింపు సందర్భంగా అగ్నిమాపక కేంద్ర ఆవరణలో ప్రత్యేక వర్క్ షాప్‌ను ఏర్పాటు చేశారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రాణ, ఆస్తి నష్టాన్ని ఎలా నివారించాలి, ఫైర్ ఫైటింగ్ పరికరాలను ఏ విధంగా ఉపయోగించాలి అనే అంశాలపై సిబ్బంది ప్రత్యక్షంగా ప్రదర్శించి చూపారు. ఈ ప్రదర్శనలు అక్కడి వారిని విశేషంగా ఆకట్టుకున్నాయి.బహుమతుల ప్రదానంవారోత్సవాల్లో భాగంగా పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం పోటీల్లో గెలుపొందిన విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అలాగే, ఫైర్ ఫైటింగ్ నిబంధనలను సక్రమంగా పాటిస్తున్న ఉత్తమ పాఠశాలలు, ఆసుపత్రులు మరియు పరిశ్రమలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి (ADFO) ఏ. రమణ రెడ్డి, లీడింగ్ ఫైర్మ్యాన్లు ఏ. వెంకటేశ్వర రావు, పి. జకరయ్య మరియు అగ్నిమాపక కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## డిజిటల్ బాటలో దేశ జనాభా గణన

**తొలిసారిగా ఆన్‌లైన్ విధానంలో వివరాల నమోదు**
**15 రోజుల పాటు 'సెల్ఫ్ ఎన్యుమరేషన్'కు అవకాశం**
**మచిలీపట్నం కలెక్టరేట్‌లో అధికారులకు అవగాహన సదస్సు**



(ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా)

భారత దేశ చరిత్రలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతూ.. జనగణన-2027 ప్రక్రియను ఈసారి పూర్తిస్థాయి డిజిటల్ విధానంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా రెవిన్యూ అధికారి (DRO) కే. చంద్రశేఖరరావు వెల్లడించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మాన్యువల్‌కు స్వస్తి - డిజిటల్‌కు జై గతంలో కాగితంపై జరిగే జనాభా గణన ప్రక్రియకు స్వస్తి పలికి, ఈసారి మొబైల్ యాప్‌లు మరియు ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా వివరాలను సేకరిస్తున్నారు.స్వీయ గణన ప్రజలు తమ వివరాలను తామే స్వయంగా నమోదు చేసుకునేందుకు 15 రోజుల పాటు వెసులుబాటు కల్పించారు. ఇందుకోసం ప్రత్యేక యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని డీఆర్వో సూచించారు.ఈ డిజిటల్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు మాస్టర్ ట్రైనర్లు మరియు ఫీల్డ్ ట్రైనర్లకు ఇప్పటికే ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.ప్రజా సహకారం కోరుతూ..: ఏప్రిల్ 16న ప్రారంభమైన ఈ క్రతువులో ఇప్పటికే ప్రజాప్రతినిధులు, అధికారులు తమ వివరాలను నమోదు చేసుకున్నారని, ప్రజలందరూ ఈ ప్రక్రియలో భాగస్వాములు కావాలని కోరారు."సాంకేతికతను జోడించడం ద్వారా జనాభా లెక్కల్లో పారదర్శకత పెరుగుతుంది. ప్రజలు ఎక్కడి నుండైనా తమ వివరాలను యాప్ ద్వారా నమోదు చేసుకోవచ్చు."— కే. చంద్రశేఖరరావు, డీఆర్వోఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫణి ధూర్జటి ఆన్‌లైన్ విధానంలో వివరాలను ఎలా నమోదు చేయాలో డిజిటల్ స్క్రీన్‌పై అధికారులకు ప్రత్యక్షంగా చేసి చూపించారు. పాల్గొన్న అధికారులు:ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో డాక్టర్ జే. అరుణ, పశుసంవర్ధక శాఖ అధికారి చిన నరసింహులు, ఆర్ అండ్ బి ఈఈ లోకేశ్వరరావు, ఐసిడిఎస్ పిడి ఎం.ఎన్. రాణి, డిఆర్డిఏ పిడి హరిహరనాథ్ మరియు ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలి..!

### లింగం నాగేశ్వరరావు ప్రత్యేక పూజలు..!



ప్రజాభూమి పెడన

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినాయకులు కొణిదల పవన్ కళ్యాణ్ కి శస్త్ర చికిత్స జరిగిన నేపథ్యంలో ఆయన త్వరగా కోలుకొని మళ్లీ ప్రజా క్షేత్రంలోకి వచ్చి ప్రజలకు మరింత సేవ చేయా లని పెడన నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు, జన సాధక్ లింగం నాగేశ్వరరావు ఆకాంక్షించారు. పవన్ కళ్యాణ్ కి సత్వరమే ఆరోగ్య సిద్ధి ప్రాప్తించాలని, వెంటనే కోలుకోవాలని కోరుతూ ఈ రోజు ఉదయం కృత్తివెన్ను మండలం పాశ్చాపురం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ సువ ర్చల సమేత ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో లింగం నాగేశ్వరరావు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిత్యం ప్రజా క్షేత్రంలో ఉండటం, అలుపెరుగని ప్రయా ణాలు చేస్తూ ప్రజల కష్టాలు తీర్చడానికి రేయింబవళ్ళు శ్రమిస్తూ, ఆరోగ్యం గురించి పట్టించుకోక పోవడం చేత అస్వస్థతకు గురయ్యారని ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ నాగేశ్వరరావు వివరించారు.పవన్ కళ్యాణ్ బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని అన్ని వర్గాల ప్రజలు భావిస్తున్న తరుణంలో అస్వస్థతకు గురి కావడం బాధాకరమని,ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరగక శ్రమిస్తున్న పవన్ కళ్యాణ్ అస్వస్థత నుంచి కోలుకుని, తిరిగి ప్రజా క్షేత్రంలో మరింత శక్తివంతంగా ఇనుమడించిన ఉత్సాహంతో పని చేస్తారని నాగేశ్వరరావు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పుప్పాల సూర్యనారాయణ, అమ్మిశెట్టి సతీష్, వెంటపాటి శివ, ర్యాలీ సత్యనారాయణ, శేషగిరి,వీర మహిళలు ,జనసైనికులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టినరోజు వేడుకల్లో కాగిత కృష్ణ ప్రసాద్



ప్రజాభూమి పెడన

బంటుమిల్లి హీరో షోరూం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుజాతి ఆశాజ్యోతి, నవ్యాంధ్ర శిల్పి నారా చంద్రబాబు నాయుడు 76వ పుట్టినరోజు వేడుకలలో పాల్గున్న పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్.అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు సందర్భంగా బంటుమిల్లి హీరో షోరూం నందు శంకర గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ అండ్ రీసెర్చ్ సెంటర్,తేలప్రోలు వారి చే ఉచిత కంటి వైద్య శిబిరంని ప్రారంభించిన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ:"చంద్రబాబు నాయుడు కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదు, ఆయన ఒక గొప్ప విజనరీ. 76 ఏళ్ల వయసులో కూడా యువకుడిలా రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలూ శ్రమిస్తున్న ఆయన మనందరికీ స్ఫూర్తిప్రదాత. ఆయన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మళ్లీ పూర్వ వైభవాన్ని సంతరించుకుంటుందని, ప్రతి కార్యకర్తను తన కుటుంబ సభ్యుడిలా భావించే గొప్ప మనసున్న నాయకుడు మన చంద్రన్న అని" కొనియాడారు.

## బీజేపీ నాయకుల వైఖరిపై కాంగ్రెస్ ఆగ్రహం

### అధికారులకు ఫిర్యాదు



మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి

దేశ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో పాటు పలు రాష్ట్రాల ముఖ్యమంత్రుల దిష్టిబొమ్మలను బీజేపీ నాయకులు దహనం చేయడాన్ని కృష్ణా జిల్లా కాంగ్రెస్ కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ ఘటనపై సోమవారం జిల్లా కలెక్టర్, పోలీస్ ఉన్నతాధికారులకు కాంగ్రెస్ శ్రేణులు రాతపూర్వక ఫిర్యాదులు అందజేశాయి.శాంతి భద్రతలకు విఘాతం కలగనీయవద్దుఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అందే శ్రీరామమూర్తి ఆధ్వ ర్యంలో పార్టీ నాయకులు మచిలీపట్నంలోని ప్రధాన కార్యాలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ:మచిలీపట్నంలో బీజేపీ నాయకులు యువతను రెచ్చగొడుతూ శాంతి భద్రతలకు భంగం కలిగిస్తున్నారు.తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, తమిళనాడు సీఎం ఎం.కే. స్టాలిన్ వంటి రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్నవారి దిష్టిబొమ్మలను తగలబెట్టడం అప్రజాస్వామికం.తక్షణమే ఇలాంటి చర్యలను అరికట్టి, పట్టణంలో లా అండ్ ఆర్డర్‌ను కాపాడా లని డిమాండ్ చేశారు.అధికారులకు ఫిర్యాదుల పర్వం అదనపు ఎస్పీ, డీఆర్వో, ఎస్పీ కార్యాలయం మరియు ఇనుగుదురు పోలీస్ స్టేషన్లలో కాంగ్రెస్ ప్రతినిధి బృందం ఫిర్యాదులు అందజేసింది. తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి శ్రీరామ పవన్‌ధీర్ శానం, ఉపాధ్యక్షులు విస్సంశెట్టి విజయ భాస్కర్, ప్రధాన కార్యదర్శి కొడమంచిలి చంద్రశేఖర్, మైనారిటీ చైర్మన్ సయ్యద్ నూరుద్దీన్, ఐటీ & సోషల్ మీడియా కన్వీనర్ నల్లబోలు శ్యామ్యూల్, జాయింట్ సెక్రటరీ అక్తర్ జమాని బేగం, యూత్ కాంగ్రెస్ నాయకులు వుల్లంకి లోకేష్, షేక్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## మచిలీపట్నంలో మిన్నంటిన విజనరీ పుట్టినరోజు వేడుకలు

### ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం



(ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా)

రాష్ట్ర ముఖ్యమంత్రి, అపర చాణక్యుడు నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు కృష్ణా జిల్లా కేంద్రం మచిలీపట్నంలో అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యా లయంలో పండుగ వాతావరణం నెలకొంది. తెలుగుదేశం పార్టీ శ్రేణులు, నేతలు భారీ సంఖ్యలో తరలివచ్చి తమ ప్రియతమ నాయకుడిపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు.పాలధారలతో కృతజ్ఞత.. కేక్ కటింగ్‌తో సంబరంఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చంద్ర బాబు నాయుడు చిత్రపటానికి నాయకులు ఘనంగా పాలాభిషేకం చేశారు.



అనంతరం కేక్ కట్ చేసి, బాణసంచా కాలుస్తూ మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ వేడుకలో పాల్గొన్న ముఖ్య నేతలుకొనకళ్ళ నారాయణరావు (ఆర్టీసీ చైర్మన్)బూరగడ్డ వేదవ్యాస్ (టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు, మాజీ డిప్యూటీ స్పీకర్)గొర్రెపాటి గోపీచంద్ (గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్)గోపు సత్యనారాయణ (జిల్లా ప్రధాన కార్యదర్శి)లోగిశెట్టి వెంకటస్వామి (నగర అధ్యక్షులు)కాగిత వెంకటేశ్వర రావు (రూరల్ అధ్యక్షులు)నవ్యాంధ్ర శిల్పి.. ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి!ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. రాష్ట్ర భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమించే విజనరీ నేత చంద్రబాబు అని కొనియాడారు.రాష్ట్రం మళ్ళీ అభివృద్ధి పథంలో పయనాలన్నా, పేదరికం లేని సమాజం సాకారం కావాలన్నా చంద్రబాబు నాయకత్వం అత్యంత అవసరం. ఆయన మరిన్ని పుట్టినరోజులు జరుపుకుంటూ, నిండు నూరేళ్లూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనసారా కోరుకుంటున్నాము. ముఖ్య నేతల ఆకాంక్షఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొని మచిలీపట్నం పురవీధుల్లో జై బాబు నినాదాలతో హోరెత్తించారు.

# ఐవిఆర్ కాల్స్‌తో హడలెత్తిపోతున్న ఉద్యోగులు

## చంద్రబాబు ఉద్యోగుల పట్ల గత హామీని నిలబెట్టుకోవాలి

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులను ఐ వి ఆర్ కాల్స్ హడలెత్తిస్తున్నాయి. ఏ ఉద్యోగిపై ఐ వి ఆర్ కాల్స్ ఇబ్బంది వస్తుందోనని ఏపీ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల్లో ఆందోళన నెలకొంది. ఏ ఉద్యోగి పైన అయినా ఏదో ఒక విషయమై గిట్టకపోతే ఆ ఉద్యోగి పనిచేయడం లేదనో, లేదా లంచం తీసుకుంటున్నారనో ఐ వి ఆర్ కాల్స్ ద్వారా పనీ పాట లేని వారు ఆరోపిస్తే నీతి నిజాయితీ గల ఉద్యోగులకు కూడా అపవాదులు వస్తాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఐ వి ఆర్ కాల్స్ వల్ల ఉద్యోగులకు విలువ లేకుండా పోతుందని విమర్శలు వెలువెత్తుతున్నాయి. రాత్రనకా పగలనకా ఎంత కష్టపడి పని చేసిన ఉద్యోగులకు కూడా ఈ ఐ వి ఆర్ కాల్స్ విలువ లేకుండా చేస్తున్నాయని మరి కొందరు విమర్శిస్తున్నారు.. ఇటీవల కాలంలో మార్కాపురం జిల్లాలో ఏకంగా 20 మంది గ్రామ కార్యదర్శులకు చెత్త సేకరణ పనులు చేయించడం దురదృష్టకరమని పలువురు అంటున్నారు. ఆన్లైన్ విధానంలో ఏపీ రాష్ట్రంలో దేశంలోని మొదటిసారిగా రూ. 1000 కోట్లు గ్రామ కార్యదర్శులు ఆధ్వర్యంలో పన్నులు వసూలు చేస్తే వారిని అభినందించడం మాని చెత్త సేకరణ పనులు చెప్పి అవమానించడం ఎంతవరకు సమంజసం అని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సీఎం చంద్రబాబు ఉద్యోగుల పట్ల హామీని నిలబెట్టుకోవాలి:: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికలకు వచ్చే ముందు ఉద్యోగులను బాగా చూసుకుంటానని, ఉద్యోగుల పట్ల తన వైఖరిని మార్చుకుంటానని, గతంలో చేసిన విధంగాతప్పిదాలు చేయడం కాకుండా ఉద్యోగులకు ఇబ్బందులు లేకుండా చూస్తానని చెప్పిన హామీని నిలబెట్టుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు కోరుతున్నారు. గత వైసిపి ప్రభుత్వం లో ఉపాధ్యాయులను వాష్ రూమ్ లఫోటోలు తీసి పంపాలని అవమానించారని అటువంటి ఇబ్బందులు జరగకుండా ఈ కూటమి ప్రభుత్వం చూసుకోవాలని మరికొందరు అంటున్నారు.

కావున ఈ ఐ వి ఆర్ కాల్స్ విధానం స్వస్తి చెప్పి, ఉద్యోగులకు గౌరవ మర్యాదలు కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల కల నెరవేర్చుతా

-ఎమ్మెల్యే బడేటి చంటి



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

అర్హులైన జర్నలిస్టులకు సొంత ఇళ్లు కల్పించేందుకు కృషి చేస్తానని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి హామీ ఇచ్చారు. సోమవారం ఆయన కార్యాలయంలో ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్, ఏపీ బీజేఏ ప్రతినిధులు కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను సానుకూలంగా పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని, ముఖ్యంగా ఇళ్ల అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన చర్యలు తీసుకునేలా చూస్తానన్నారు. జిల్లా జర్నలిస్టుల నాయకులు మాట్లాడుతూ, తమ సమస్యలపై ఎమ్మెల్యే స్పందనకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే ఈ విషయంలో ముందడుగు పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జబీర్, హరీష్ ఏపీబీజేఏ నారాయణ, జిల్లా అక్రిడిటేషన్ కమిటీ మెంబర్ కళ్యాణ్,తో పాటు జర్నలిస్టులు సుబ్రమణ్యం, ప్రతాప్, సాయి, జయరాం, వాసు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు

-చింతమనేని సేవా కార్యక్రమాలతో సందడి



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

టిడిపి జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు 76వ పుట్టినరోజు వేడుకలు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో ఏలూరులో ఘనంగా నిర్వహించారు. కార్యకర్తలు, అభిమానులతో నగరం పండగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఫైర్ స్టేషన్ సెంటర్ వద్ద స్వర్గీయ ఎన్ టి రామరావు విగ్రహానికి పూలమాలలు అర్పించిన అనంతరం, చంద్రబాబు నాయుడు విగ్రహానికి పాలాభిషేకం చేసి భారీ కేక్ కట్ చేశారు. వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ స్వయంగా తోపుడు బండి నడిపిస్తూ ఏలూరు సర్వజన ఆసుపత్రికి మామిడి పండ్లు తీసుకెళ్లి రోగులకు పంపిణీ చేశారు. వార్డులు సందర్శించి రోగులను పరామర్శించి, మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే అన్న క్యాంటీన్లలో పేదలకు ఉచిత భోజనాలు ఏర్పాటు చేసి, అదనంగా నాన్-వెజ్ వంటకాలు వడ్డించారు. ఈ సందర్భంగా నారా భువనేశ్వరి అందించిన విరాళాన్ని ఎమ్మెల్యే అభినందించారు. అన్నా క్యాంటీన్ వద్ద జరిగిన కార్యక్రమంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పాల్గొని చింతమనేని ప్రభాకర్ తో కలిసి వంటకాలను స్వయంగా వడ్డించారు. కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా
## నవ్యాంధ్ర అభివృద్ధికి ఆయన నాయకత్వమే కీలకం



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

నవ్యాంధ్ర పునర్నిర్మాణం ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు నాయకత్వంలోనే సాధ్యమని తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకత్వం పేర్కొంది. రాష్ట్రాభివృద్ధి కోసం ఆయన చూపుతున్న దృఢ సంకల్పం, పాలనా అనుభవం ప్రజలకు ఆదర్శమని తెలిపారు. ఏలూరులోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా టిడిపి అధ్యక్షులు బడేటి చంటి, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పాల్గొని, ఈ సందర్భంగా టిడిపి వ్యవస్థాపకుడు ఎన్ టి రామరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం దిశగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్న ముఖ్యమంత్రి కృషిని కొనియాడారు. పారిశ్రామికంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా రాష్ట్రాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పుట్టినరోజు సందర్భంగా పేదలకు సహాయం

ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు



పేదల ఉపాధి భద్రతకు అవసరమైన సాయాన్ని అందించడంలో తామెప్పుడూ ముందుంటామని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు సందర్భంగా ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలకు తోపుడు బండ్లు, విభిన్న ప్రతిభావంతులకు 6 ట్రైసైకిళ్లు పంపిణీ చేసి భరోసా కల్పించారు. పవర్‌పేటలోని క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రైస్ మిల్లర్ దివ్వెల జయబాబు సహకారంతో ఒకరికి రూ.10,000 ఆర్థిక సాయం అందజేశారు. చంద్రబాబు పుట్టిన రోజు సందర్భంగా నగరంలో కేక్ కటింగ్‌లు, అన్నదానాలు, చలివేంద్రాల ప్రారంభం వంటి సేవా కార్యక్రమాలతో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమాలకు ఎమ్మెల్యే బడేటి చంటి సారథ్యం వహించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, కో-ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు, పార్టీ నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం, నగర ప్రధాన కార్యదర్శి రెడ్డి పాల్గొన్నారు.

# బడి పిలుస్తోంది గోడపత్రిక ఆవిష్కరణ

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా



జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం “బడి పిలుస్తోంది” గోడ పత్రికలను జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ “బడి పిలుస్తోంది” కార్యక్రమం యొక్క ముఖ్యఉద్దేశ్యాలు 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఏప్రిల్ 17వ తేదీ నుండి ప్రవేశాలు ప్రక్రియను చేపట్టి మంచి ఫలితాలు సాధించాలని. ప్రభుత్వ, యంపిపి, జిల్లా పరిషత్తు ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలల్లో పిల్లలను చేర్పించడమే లక్ష్యంగా పెట్టుకోవాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో అయిదు సంవత్సరాలు నిండిన పిల్లలు, ప్రాథమిక పాఠశాలల్లో 5వ తరగతి పూర్తి చేసి, ఉన్నత పాఠశాలల్లో 6వ తరగతిలో చేరాల్సిన విద్యార్థులుపై ప్రత్యేక దృష్టిసారించాలని అన్నారు. మురికివాడల్లో నివసించే పిల్లలు, బడిమానేసిన వారు మరియు బడికి వెళ్ళని పిల్లలు, మోడల్ ప్రాథమిక పాఠశాలల పరిసరాల్లో నివసించే పిల్లలకు అవగాహన, ప్రోత్సాహం అందించే చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాల వయస్సు కలిగిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా తల్లి,దండ్రులకు అవగాహన కలిగించాలన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న పిల్లలు తల్లిదండ్రులకు, ప్రభుత్వ పాఠశాలల్లో లభించే ఈ క్రింది ప్రయోజనాలుపై అవగాహన కల్పించి, వారిని ప్రభుత్వ పాఠశాలలు వైపు ఆకర్షించేలా చూడాలని అన్నారు. మెరుగైన మౌలిక సదుపాయాలు. సుశిక్షితులు అయిన టీచర్లు, ఉచిత పాఠ్యపుస్తకాలు మరియు నోటు పుస్తకాలు, ఉచిత యూనిఫారాలు, డిజిటల్ క్లాసు రూమ్లు, నాణ్యమైన బోధన, ఇంగ్లీష్ మీడియం, మధ్యాహ్న భోజనపథకం తదితర పథకాలను వివరించి లక్ష్యాలను అధిగమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ, ఇంచార్జి జిల్లా రెవెన్యూ అధికారి యల్.దేవకీదేవి, ఇంచార్జి ఆర్డీవో ఐ.కిషోర్, జిల్లా విద్యాశాఖ అధికారి యం.వెంకటలక్ష్మమ్మ, సర్వశిక్ష అభియాన్ ఏపిసి డా.కె. పంకజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

### కేర సురక్ష ఇన్సూరెన్స్ పథకం 2026-27

# కొబ్బరి కార్మికుల సామాజిక భద్రత గోడపత్రికలు ఆవిష్కరణ

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.



జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం కొబ్బరి అభివృద్ధి బోర్డు మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్త సహకారంతో “కేర సురక్ష ఇన్సూరెన్స్ పథకం 2026-27 కొబ్బరి కార్మికుల సామాజిక భద్రత” గోడపత్రికలు, కరపత్రాలను జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ కొబ్బరి కార్మికులు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని, కొబ్బరి కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కేర సురక్ష ఇన్సూరెన్స్ పథకం ద్వారా కొబ్బరి కార్మికులకు అతి తక్కువ ప్రీమియంతో రూ 7 లక్షలు ప్రమాద భీమా రక్షణ కల్పించబడుతుందని, అర్హులైన ప్రతి కార్మికులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ పథకం ద్వారా ప్రమాదాలు సమయంలో ఆర్థిక భద్రత లభిస్తుందని, కార్మికులు కుటుంబాలకు కూడా ఉపశమనం కలుగుతుందని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు గ్రామ స్థాయిలో విస్తృత ప్రచారం చేపట్టి, ప్రతి అర్హులైన కార్మికునికి ఈ పథకం ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పథకం వర్తించే పనులు కొబ్బరి చెట్లు ఎక్కే వారు, నీరా తీసేవారు, కొబ్బరికాయలు దింపు తీసేవారు, హైబ్రిడైజేషన్ పనులు, కొబ్బరి కార్మికులు, కొబ్బరి పీచు తీయుట, వలుచుట వారు అర్హులని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ, ఇంచార్జి జిల్లా రెవెన్యూ అధికారి యల్.దేవకీదేవి, ఇంచార్జి ఆర్డీవో ఐ.కిషోర్, జిల్లా వ్యవసాయ శాఖ జెడి యస్.కె.హమీబ్ భాషా, ఏపి యంఐపి పిడి డా.యస్. రామ్మోహన్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి కె.షాజానాయక్, తదితరులు పాల్గొన్నారు.

### ఏలూరు రైతు సంపద సహజ, సేంద్రీయ

# ఆహార ఉత్పత్తులు రెండు రోజులు మెగా మేళా విజయవంతం

### జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా



జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం ఏలూరులో ఈ నెల 18,19 తేదీలలో రెండు రోజులు నిర్వహించిన ఏలూరు రైతు సంపద సహజ సేంద్రీయ ఆహార ఉత్పత్తులు మెగా మేళా అందరి సహకారంతో విజయవంతం అయ్యిందని, ఇదే స్ఫూర్తితో జరగబోయే కార్యక్రమాలకు విజయవంతం చేసి, ఏలూరు జిల్లాను ఆదర్శంగా నిలుపుదామని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. రాష్ట్రంలోనే మొదటగా సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులు మెగా మేళా విశేషంగా మంచి స్పందన వచ్చిందని, ఆరు గాలం శ్రమించిన ఆర్గానిక్ రైతులకు ఇది తొలి విజయం అని అన్నారు. ఈ రెండు రోజు కార్యక్రమంలో 80 రైతులు పాల్గొని, 180 రకాలు ఆహార ఉత్పత్తులను ప్రదర్శించి విక్రయించారని తెలిపారు. ఈ మెగా మేళాలో సుమారు 3,400 మంది ప్రజలు సందర్శించి, రెండు రోజులలో రూ 11 లక్షలు వరకు విక్రయాలు జరిగాయని తెలిపారు. 2 రోజులు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో విశేష కృషి చేసిన వ్యవసాయ శాఖ జెడి యస్.కె.హమీబ్ భాషా, ఏపి యంఐపి పిడి డా.యస్. రామ్మోహన్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి కె.షాజా నాయక్, డిఆర్డిఏ పిడి టి.వి. విజయలక్ష్మీ, మెప్మా పిడి యం.రాజబాబులను జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ, ఇంచార్జి జిల్లా రెవెన్యూ అధికారి యల్.దేవకీదేవి, ఇంచార్జి ఆర్డీవో ఐ.కిషోర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు కె.భాస్కర్, వివిధ శాఖలు అధికారులు పాల్గొన్నారు.

## రావులపాలెంలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆదేశాల మేరకు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రావులపాలెం అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, చంద్రబాబు నాయుడు దీర్ఘాయుష్షు, ఆయురారోగ్యాలతో ప్రజలకు సేవ చేసే శక్తిని ప్రసాదించాలని ప్రార్థించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు స్వీట్లు పంచిపెట్టి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి ప్రసాద్, సీనియర్ నాయకులు గుత్తుల పట్టాభిరామారావు, జక్కంపూడి బాలాజీ, మాసాబత్తుల ఆనందరావు, కాసా విజయసాగర్, చిన్నం శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# నీటి సంరక్షణపై విద్యార్థుల సృజనాత్మక పోస్టర్లు - అవగాహన ర్యాలీతో చైతన్యం

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి




ఆగిరిపల్లి మండల పరిధిలోని అడవినెక్కలం గ్రామంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జల్ పఖ్వాడా కార్యక్రమం సందర్భంగా విద్యార్థులు రూపొందించిన నీటి సంరక్షణ పోస్టర్ల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు తమ సృజనాత్మకతను ప్రతిబింబిస్తూ నీటి విలువ, సంరక్షణ అవసరం, వృథాను నివారించే మార్గాలపై ఆకర్షణీయమైన పోస్టర్లు తయారు చేసి సందేశాన్ని అందించారు. అనంతరం విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించి గ్రామ ప్రజలకు నీటిని ఆదా చేయాల్సిన అవసరంపై చైతన్యం కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి.వి. రమణ మాట్లాడుతూ నీటి సంరక్షణ ప్రాముఖ్యతను వివరించి, ప్రతి ఒక్కరూ నీటి వినియోగంలో జాగ్రత్తలు పాటిస్తూ జల వనరుల పరిరక్షణలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడమే కాకుండా సమాజానికి మంచి సందేశాన్ని అందించింది.

## కవులు నల్లా,బి.వి.వి లకు”అక్షర కవి మిత్ర” బిరుదుతో సన్మానం



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

పెనుగొండలో ఆదివారం రాత్రి జరిగిన శ్రీ శ్రీ కళావేదిక, చైతన్య సారస్వత పరిషత్‌సంయుక్తంగా నిర్వహించిన 166వ జాతీయ శతాదిక కవి సమ్మేళనంలో పాల్గొన్న అమలాపురం పట్టణానికి చెందిన శ్రీ శ్రీ కళావేదిక జిల్లా అధ్యక్షులు నల్లా నరసింహా మూర్తి, జిల్లా కన్వీనర్ బి .వి.వి సత్యనారాయణ లను సన్మానిస్తూ” అక్షర కవి మిత్ర” బిరుదును ప్రదానం చేసి శ్రీ శ్రీ కళా వేదిక సీఈవో కవిరత్న కత్తిమండ ప్రతాప్,శ్రీ శ్రీ కళావేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి టి. పార్థసారధి ఘనంగా సన్మానించారు జాతీయ కవి సమ్మేళనం లో నరసింహమూర్తి “అమరావతి ఆంధ్రుల గుండె చప్పుడు” కవితను, సత్యనారా యణ పద్యాలు చదివారు.

# ఘనంగా చంద్రబాబు 76 పుట్టినరోజు వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి-కూనవరం



మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అందరూ కలిసి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పది కేజీల కేకులు కట్ చేయడం జరిగింది అంతకుముందు తెలంగాణ రాష్ట్రంలో కొలువై ఉన్న భద్రాద్రి రాముని దర్శించుకుని నిండు నూరేళ్లు చంద్రబాబు నాయుడుని చల్లగా చూడాలని వారి పరిపాలనలో మేము చల్లగా ఉండాలని ఆ దేవుని కోరుకుంటూ తర్వాత పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేయడం జరిగింది అనంతరం పెద్దలు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఎన్నో మంచి కార్యక్రమాలు చేశారని గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఉన్నప్పుడు వారి వల్ల రాష్ట్రం అభివృద్ధి పథంలో హైదరాబాద్ హైటెక్ సిటీ భద్రాచలం కరకట్ట ఇంకా ఎన్నో మంచి కార్యక్రమాలు నిర్వహించారు అని రానున్న రోజుల్లో అభివృద్ధి పథంలో నడుస్తుంది అని ప్రపంచ పటంలో మన రాష్ట్రం అమరావతి ప్రత్యేక గుర్తింపు తెచ్చే విధంగా నిర్మిస్తారని అలాగే అతిపెద్ద ప్రాజెక్టు అయినా పోలవరం పూర్తి చేస్తారని నిర్వాసితులకు అందరికీ సరైన న్యాయం చేస్తారని వారు తెలియజేశారు

ఈ కార్యక్రమంటీడీపి మండల అధ్యక్షుడు యడవల్లి భాస్కర్ రావు ప్రధాన కార్యదర్శి పోడియం అప్పారావు ఉపాధ్యక్షులు చెలికాని ఉమామహేశ్వరరావు మాజీ మండల అధ్యక్షులు గడెసుల ప్రేమ్చంద్ మాజీ జెడ్పిటిసి ఎడవల్లి కన్యకా పరమేశ్వరి ఆర్గనైజింగ్ సెక్రెటరీ మడకం చిన్ని కోశాధికారి సోమక సత్యనారాయణ శ్రీమంతుల సతీష్, నాయకులు బండారు శివయ్య గ్రామ కమిటీ అధ్యక్షులు దన్నూరి శ్రీనివాసరావు మాజీ ఉప సర్పంచ్ బుచ్చిరాజు కారం రత్తయ్య భూతి ఇంచార్జి ఎడ్ వెంకటేశ్వర్లు యూనిటీ ఇన్చార్జి దాసర నాగేశ్వరావు యూనిటీ ఇన్చార్జి చెలికాని వెంకటలక్ష్మి సీతారామయ్ మాజీ ఎంపీటీసీ కూర సింగయ్య ఎస్టీ సెల్ అధ్యక్షులు సర్వేశ్వరరావు గ్రామ శాఖ అధ్యక్షులు బట్టు భాస్కరరావు చలికాని బాలు హెచ్ రాము గ్రామ శాఖ అధ్యక్షులు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి రవికిషోర్ గ్యాస్ శీను సూరిబాబు ఎడ్ల వెంకటేశ్వర్లు పూట్టి ముత్యం మరియు పార్టీ శ్రేణులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబికా ఫౌండేషన్ సహకారంతో వినికిడి యంత్రాలను పంపిణీ చేసిన ఎంపీ అంబికా

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం





అంబికా ఫౌండేషన్ సహకారంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఉచిత వినికిడి యంత్రాల పంపిణీ కార్యక్రమం ఓ ఎన్ జి సి సంస్థ సి ఎస్ ఆర్ నిధుల నుండి సుమారు రూ.30 లక్షల వ్యయంతో భారతీ సామాజిక్ సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో ఉచిత వినికిడి యంత్రాల పంపిణీ చేసిన అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, అంబికా ఫౌండేషన్ చైర్మన్ అంబికా విక్షిత్ 280 మంది చెవిటి సమస్యలతో బాధపడుతున్న రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, 130 మందికి ఆధునిక వినికిడి యంత్రాలను ఉచితంగా అందజేత ముఖ్య అతిథిగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ పాల్గొన్నారు. సోమవారం అంబికా ఫౌండేషన్ సహకారంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని అనంతపురం నగరంలోని క్రొత్తవూరు వాసవీ కళ్యాణ మండపంలో ఉచిత వినికిడి యంత్రాల పంపిణీ కార్యక్రమం మన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణచే ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మొత్తం 280 మంది చెవిటి సమస్యలతో బాధపడుతున్న రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అందులో అర్హత కలిగిన 130 మందికి ఆధునిక వినికిడి యంత్రాలను ఉచితంగా అందజేశారు. మిగిలిన వారందరికి మరో విడత వినికిడి యంత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించి అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న 10 మంది దివ్యాంగులకు ట్రైసైకిళ్లు అందజేసారు. ఈ వినికిడి యంత్రాల ద్వారా వారికి వినికిడి సామర్థ్యం మెరుగుపడి, వారి దైనందిన జీవితంలో సౌలభ్యం కలగనుంది. ఈ సందర్భంగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు ప్రజల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేవడుతున్నారని అన్నారు. సమాజంలోని ప్రతి వర్గం అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ఆయన పని చేస్తున్నారని తెలిపారు. ప్రత్యేకంగా పేదలు, వృద్ధులు, వికలాంగులు, అవసరమైన వారికి ప్రభుత్వ సహాయం చేరేలా ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల సేవే లక్ష్యంగా పనిచేస్తున్న నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని సేవా కార్యక్రమాల రూపంలో నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. భవిష్యత్తులో కూడా అంబికా ఫౌండేషన్ ద్వారా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి ప్రజలకు సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓఎన్‌జీసీ అధికారి శ్రీ ప్రశాంత్ శుక్లా, ఓఎన్‌జీసీ అధికారి అంకుష్ యాదవ్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు శ్రీ గోప మచ్చా నరసింహులు, ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ టి. నరసింహులు, జీజీహెచ్ ఆడియాలజిస్ట్ శ్రీ కె. నరేంద్ర, జీజీహెచ్ ఆడియాలజిస్ట్ శ్రీమతి కృష్ణ వేణి, జీజీహెచ్ ఆడియాలజిస్ట్ శ్రీ పి. నాగిరెడ్డి, జీజీహెచ్ ఆడియాలజిస్ట్ శ్రీ గణేష్ రెడ్డి, అభయ ఆడియాలజిస్ట్ శ్రీమతి వై. సమీరా, డబ్ల్యూడీఏ టీజీ,ఎస్‌జీ అసిస్టెంట్ డైరెక్టర్, సెక్రటరీ నాగభూషణ, కార్యవర్గ సభ్యుడు సత్యరాం గారు, మనోజ్, మాజీ మున్సిపల్ చైర్మన్ నూర్ మొహమ్మద్, ఓఎన్జిసి కంపెనీ ప్రతినిధులు, ఈఎన్ టి నిపుణులైన వైద్యులు మరియు సిబ్బంది, సాయినాథ్, అంబికా ఫౌండేషన్ వాలంటీర్లు, టీమ్ అంబికా సభ్యులు, స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# త్రీటౌన్ పోలీసులు జాగిలంతో రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్ స్టాండ్‌లలో ఆకస్మిక తనిఖీలు

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం



అనంతపురం రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్ స్టాండ్‌లలో త్రీటౌన్ పోలీసుల ఆధ్వర్యంలో పోలీసు జాగిలంతో సర్ప్రైజ్ చెకింగ్‌లు చేపట్టారు. గంజాయి నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. జిల్లాలో గంజాయి ఇతర మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోంది. జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఆదేశాలతో ఇతర రాష్ట్రాలు ఇతర ప్రాంతాల నుంచి జిల్లాలోకి ప్రవేశించే రైళ్లు, బస్సులు, పార్సిల్ సర్వీసులపై విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో సి.ఐ రాజేంద్రనాథ్ యాదవ్ పర్యవేక్షణలో ఎస్ ఐ నరసింహ ఆధ్వర్యంలో సిబ్బంది సమన్వయంతో తనిఖీలు నిర్వహించారు. నార్కోటిక్స్ డిటెక్షన్ జాగిలం టైగర్ సహకారంతో తనిఖీలు మరింత సమర్థవంతంగా కొనసాగించారు. స్థానిక రైల్వే స్టేషన్, బస్ స్టాండ్, పార్సిల్ కార్యాలయాల్లో సర్ప్రైజ్ చెకింగ్‌లు చేపట్టారు. ఇతర రాష్ట్రాల నుండి అనంతపురం మీదుగా వెళ్తున్న రైళ్లలో ప్రయాణీకులకు ఇబ్బంది కల్గకుండా చెక్ చేశారు. ఈ తనిఖీలలో అనుమానాస్పద వ్యక్తులు, అనుమానాస్పద లగేజీ బ్యాగులు, తదితరాలపై ప్రత్యేక దృష్టి సారించి పరిశీలించారు. ప్రజలు కూడా గంజాయి, తదితర మాదక ద్రవ్యాల నియంత్రణలో పోలీసులకు సహకరించాలని, ఎవరైనా మాదక ద్రవ్యాల సంబంధిత సమాచారం గమనించిన పక్షంలో వెంటనే ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 లేదా అత్యవసర సేవల నెంబర్ 112 కు సమాచారం అందించాలని ప్రయాణికులకు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ప్రతిభ కనబరిచే ప్రతి విద్యార్థికి ఆర్థిక సహాయం -పాంచజన్య శ్రీనివాసులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పాఠశాలలో విద్యనభ్యసించి, పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు, ఇంటర్మీడియట్ చదువుల్లో రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిస్తే ప్రతి విద్యార్థికి ఆర్థిక సహాయాన్ని అందిస్తామని పాఠశాల అధ్యక్షులు బాధ్యత పాంచజన్య శ్రీనివాసులు పేర్కొన్నారు. పాఠశాల విద్యార్థులు పదవ తరగతిలో ప్రతిభ కనబరచి, సువర్ణ భారతి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ కు చేరి ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ నేపథ్యంలో సువర్ణ భారతి జూనియర్ కళాశాల వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రిన్సిపాల్ నీలకంఠారెడ్డి, పరిపాలన అధికారి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పాంచజన్య పాఠశాలలో పాఠశాల అధ్యక్షులు శ్రీనివాసులు చేతుల మీదుగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమొంటోలను అందించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నీలకంఠారెడ్డి మాట్లాడుతూ, తమ కళాశాలలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు అడ్మిషన్ పొందారని తెలిపారు. అయితే వారందరూ పాఠశాల స్థాయిలో మంచి క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్చుకోవడం, అదే క్రమశిక్షణతో కళాశాలలో విద్యను అభ్యసించి ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో జిల్లా, రాష్ట్ర స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచినట్లు వివరించారు. అందుకోసం పాఠశాలలకు సైతం గుర్తింపు ఇవ్వాలన్న సంకల్పంతో ఆయా పాఠశాలల విద్యార్థులను వారి పాఠశాలల్లో అభినందన సభ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. పాఠశాల అధ్యక్షులు పాంచజన్య శ్రీనివాసులు మాట్లాడుతూ, తమ పాఠశాలలో విద్యతో పాటు క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలు బోధించడంతోనే వారు ఏ కళాశాలలో చేరిన పాఠశాల స్థాయిలో ఏ విధంగా అయితే అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని పేర్కొన్నారు. అదే ప్రతిభను ఉన్నత చదువుల్లో సైతం కనబరుస్తారన్నారు. ప్రతి సంవత్సరం పదవ తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులందరికీ ఉన్నత చదువులకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నామని, ఆ విద్యార్థులందరూ ఏ కళాశాలలో చదివిన రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిస్తే వారి ఉన్నత చదువులకు తన వంతు ఆర్థిక సహాయాన్ని అందజేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ షామీర్, చైతన్య, పాఠశాల కరస్పాండెంట్ నందకుమార్, ఏఓ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురం ఐసీడీఎస్ పీడీగా శశికళ

## పాత పీడీ ఎం.శ్రీదేవి నుంచి ఛార్జ్ తీసుకున్న శశికళ

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం



అనంతపురం ఐసీడీఎస్ పీడీగా శశికళ సోమవారం బాధ్యతలు చేపట్టారు. అన్నమయ్య జిల్లా రాయచోటి సీడీపీఓగా పని చేస్తున్న శశికళను అనంతపురం ఇంచార్జ్ పీడీగా నియమిస్తూ ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సూర్యకుమారి ఉత్తర్వులు జారీచేశారు. ఇప్పటి వరకు అనంతపురం పీడీగా పని పనిచేస్తున్న ఎం.శ్రీదేవి కడప జిల్లా బద్వేలు సీడీపీఓగా కొనసాగనున్నారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన శశికళ శ్రీదేవి నుంచి చార్జ్ తీసుకున్నారు. అంతకు ముందు సీనియర్ అసిస్టెంట్ బాబా నూరుద్దీన్, ఎక్స్ టెన్షన్ ఆఫీసర్ ఖాజీ రఫీ మున్నీసా, డీఈఓ గీత, సిబ్బంది హరి, మసూద్ బాషా, ఎం.ఎస్.కేలు హేమ, లక్ష్మీదేవి, సైరా బాను కొత్త పీడీ శశికళకు స్వాగతం పలికారు. కొత్తగా వచ్చిన పిడి ఆఫీస్ సిబ్బందితో కలిసి కొంతసేపు కలయ తిరిగి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# బీసీ గర్జన విజయవంతం చేద్దాం

## -గోడపత్రికలను విడుదల చేసిన దీపికా వేణురెడ్డి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



కూటమి ప్రభుత్వం బీసీలకు వ్యతిరేకంగా తీసుకుంటున్న నిర్ణయాలపై 26వ తేదీన అనంతపురంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీ గర్జన నిర్వహిస్తున్నట్లు, కార్యక్రమాన్ని అందరూ ఐక్యంగా విజయవంతం చేద్దామని నియోజకవర్గ సమన్వయకర్త దీపికా వేణు రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో బీసీ గర్జన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అబద్ధాల మాటలతో బీసీలకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే బీసీలకు గతంలో ఇచ్చిన హామీలన్నీ పూర్తిగా గాలికి వదిలేశారన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో బీసీలందరికీ ఎనలేని ప్రాధాన్యత కల్పించడం జరిగిందన్నారు. రాజకీయంగా 50% రిజర్వేషన్ కల్పించిన ఘనత ఒక జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్న విషయాన్ని తెలిపారు. బీసీలకు దక్కాల్సిన హక్కులను పొందేందుకు ప్రతి ఒక్కరూ తరలిరావాలని 26వ తేదీ బీసీగళం పేరుతో అనంతపురంలోని సప్తగిరి సర్కిల్ లలిత కళాపరిషత్ ప్రాంగణంలో పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బీసీల హక్కుల సాధించుకోవడం కోసం ప్రతి ఒక్క వైసీపీ కార్యకర్త కూడా తరలి రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ , మండల, గ్రామ, వార్డు అధ్యక్షులు నాయకులు, వైఎస్ఆర్సీపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిక్సూచి నారా చంద్రబాబు నాయుడు

### తెదేపా మండల అధ్యక్షులుయనమలమదనమోహన్ లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ఎండి నాయక్ ఆధ్వర్యంలో

ప్రజాభూమి బ్యూరో అన్నమయ్య



ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిక్సూచి నారా చంద్రబాబు నాయుడు అని లక్కిరెడ్డిపల్లి మండల తెదేపా అధ్యక్షులు యనమల మదనమోహన్ లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ఎండి షఫీ నాయక్ పేర్కొన్నారు లక్కిరెడ్డిపల్లి మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు మండల తెదేపా అధ్యక్షులు యనమల మదనమోహన్ మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి తెలుగు తమ్ముళ్లు సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ప్రెసిడెంట్ దేవ నాథ్ రెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ సంకారపు జయరాం , గంగమ్మ దేవస్థానం చైర్మన్ సోడి వెంకటేశ్వర్లు ,మండ్ల రామాంజనేయులు, అన్వర్ ,మండల తెలుగు యువత అధ్యక్షులు కొలిమి పకీరయ్య మసూద్ తదితరులు పాల్గొన్నారు

# చంద్రబాబు నాయుడుకు అన్న క్యాంటీన్లో ఘనంగా జన్మదిన వేడుకలు

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం అనంతపురం నగరంలోని రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న అన్నా క్యాంటీన్లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, అనంతపురం అర్బన్



శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేదలు, కార్మికులు, విద్యార్థులతో కలిసి సీఎం చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు జరుపుకొని కేక్ కట్ చేసి వారికి పంపిణీ చేశాము. అన్నా క్యాంటీన్లో అందిస్తున్న ఆహారం నాణ్యత, పరిశుభ్రతను పరిశీలించి అక్కడ భోజనం చేస్తున్న వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. చాలా మంది కార్మికులు మరియు ఇతర వర్గాల వారు అన్నా క్యాంటీన్ల వల్ల తక్కువ ఖర్చుతో మూడు పూటల ఆహారం లభిస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన సందర్భంగా ఆయన సతీమణి నారా భువనేశ్వరి అన్నా క్యాంటీన్ల కోసం ఎంతో కృషి చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని అన్నా క్యాంటీన్లకు రూ.76 లక్షల విరాళం అందజేయడం అభినందనీయం అన్నారు. పేద ప్రజలకు నామమాత్రపు రుసుముతో మూడు పూటలా భోజనం, టిఫిన్ అందిస్తున్న ఈ కార్యక్రమం నిజంగా ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కే. నూర్ మహమ్మద్, వెంకటేశ్వర్ రెడ్డి, స్థానిక కార్పొరేషన్ల డైరెక్టర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డ్రోన్ల సాయంతో కట్టుదిట్ట పర్యవేక్షణ సీఐ.టి. నరసింహులు

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడంతో పాటు శాంతి భద్రతలను కాపాడేందుకు పోలీసులు ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్నారు. ఈ క్రమంలో బీడాలమిట్ట, శ్రీరామ్ నగర్, క్రిస్టియన్ కాలనీ, తువ్వపల్లి బ్రిడ్జి ప్రాంతాల్లో డ్రోన్ల సాయంతో కట్టుదిట్ట పర్యవేక్షణ, నిఘా చర్యలు చేపట్టినట్లు సీఐ టి. నరసింహులు తెలిపారు. డ్రోన్ సర్వేలెన్స్ ద్వారా అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించి వెంటనే చర్యలు తీసుకునే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ముఖ్యంగా సాయంత్రం, రాత్రి వేళల్లో నిఘాను మరింత పెంచుతూ తనిఖీలు కట్టుదిట్టం చేయనున్నట్లు చెప్పారు. ప్రజలు తమ పరిసరాల్లో అనుమానా స్పద వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సీఐ విజ్ఞప్తి చేశారు. పట్టణంలో శాంతి, భద్రతలను కాపాడటం పోలీసుల ప్రధాన బాధ్యతగా సీఐ పేర్కొన్నారు.

# వైకాపా ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కేబీ శంకరయ్య

## -దీపికను సన్మానించిన ఎస్టీ నేతలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



వైకాపా రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శిగా హిందూపురానికి చెందిన కేబి శంకరయ్య నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర పార్టీ కార్యాలయం నుండి ఆయనకు నియామక ఉత్తర్వులు అందాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర పార్టీ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వైకాపా బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన వైకాపా సమన్వయకర్త దీపిక, నియోజకవర్గ వైకాపా నేత గుడ్డంపల్లి వేణురెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శంకరయ్య తో పాటు ఎస్టీ నాయకులు పార్టీ కార్యాలయంలో సమన్వయకర్త దీపికా వేణు రెడ్డిని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామస్థాయి అనుబంధ విభాగాలఅధ్యక్షులు, నాయకులు వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు

## -బస్సు ప్రమాదాల నివారణపై అవగాహన

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం అగ్ని మాపక కేంద్రం ఆధ్వర్యంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న వారోత్సవాలు ముగిశాయి. ఇందులో భాగంగా సోమవారం అగ్ని మాపక కేంద్రం అధికారి ప్రభాకర్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లో బస్సుల్లో జరిగే అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఆర్టీసీ గ్యారేజ్ లో ఎయిర్ కండిషన్ బస్సులలో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ , ఇంజన్ ఓవర్ హిట్, డీజిల్ పెట్రోల్ లీకేజీ వల్ల అగ్నిప్రమాదాలు జరిగితే ఎలా ఆర్పాలి అన్న విషయాలపై ప్రయోగాత్మకంగా ప్రదర్శించారు. అదే విధంగా మంటలు వ్యాపించకుండా ఎప్పటికప్పుడు నివారించే పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఆయా పరికరాలు ఏ విధంగా పనిచేస్తాయో అగ్నిమాపక సిబ్బంది వివరించారు. ఈ కార్యక్రమం డిపో మేనేజర్ ముని రామయ్య, సెక్యూరిటీ, మెకానిక్ సూపర్ వైజర్లు, మెకానిక్ లు, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

# రహదారి రోడ్డు భద్రతా నియమాలను కఠినంగా అమలు చేస్తాం --మైనర్ రైడింగ్ నియంత్రణకు ప్రత్యేకచర్యలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో రహదారి భద్రతా నియమాలను కఠినంగా అమలు చేస్తామని హిందూపురం డి.ఎస్.పి కెవి మహేష్ స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. సోమవారం ఇందుకు సంబంధించి మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి డిఎస్పీ వివరాలను వెల్లడించారు. మోటార్ వాహన చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విషయంలో ఎవరిని ఉపేక్షించే ప్రసక్తే ఉండదన్నారు. నిబంధనల ప్రకారం మైనర్ డ్రైవింగ్ నేరమని, నిబంధనల అతిక్రమనకు పాల్పడితే జరిమానా విధించడంతోపాటు తల్లిదండ్రులకు జైలుశిక్ష విధించడం జరుగుతుందన్నారు. ప్రధానంగా ట్రిపుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్, బైక్ స్టంట్ చేసే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. అలాగే మద్యం సేవించి వాహనాలను నడపడం నేరమన్నారు. అలా మద్యం సేవించి వాహనాన్ని నడిపితే రూ.10 వేల వరకు జరిమానా విధిస్తామన్నారు. మరోసారి పట్టుబడితే రూ.15 వేల వరకు జరిమాన విధించి జైలుకు పంపించడం జరుగుతుందన్నారు. హిందూపురం వ్యాప్తంగా సీసీ కెమెరాల ద్వారా 300లకు పైగా డ్రోన్ కెమెరాల ద్వారా నిరంతరం నిఘా ఉంటుందన్నారు. ద్విచక్ర వాహనాలను తప్పనిసరిగా హెల్మెట్లు ధరించి వాహనాన్ని నడపాలన్నారు. వాహనాదారులందరూ నిబంధనను పాటించి ప్రమాదాల నివారణకు పోలీసు శాఖతో సహకరించాలని డిఎస్పీ కోరారు. ఈ సమావేశంలో సిఐలు రాజగోపాల్ నాయుడు, అబ్దుల్ కరీం, జనార్ధన్, ఎస్సై శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో విద్యాభ్యాసం సాగించాలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణతో విద్యాభ్యాసం సాగించాలని మండల విద్యాశాఖ అధికారి గంగప్ప, కొట్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభ సూచించారు. సోమవారం పాఠశాలలో వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పట్టుదలతో విద్యాభ్యాసం సాగిస్తే ఎంతటి ఉన్నత శిఖరాన్ని అయినా చేరుకోవచ్చన్నారు. విద్య నేర్చుకోవడం వల్ల సమాజంలో ప్రత్యేక గౌరవ మర్యాదలు ఉంటాయన్నారు. బాగా చదువుకుని అటు తల్లిదండ్రులకు ఇటు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఇందులో భాగంగా కొట్నూరు ఉన్నత పాఠశాలలో చదివి ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూప్ లో 470కి 460 మార్కులు పొందిన ఆనందరెడ్డి, నాగలక్ష్మి దంపతుల కుమార్తె చందనను ఘనంగా సన్మానించారు. ఇందులో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగాధర్, గంగప్ప, నరసింహమూర్తి, సిఆర్ఎంటి లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్తి పీహెచ్సీ భవనానికి నిధుల మంజూరు - ముదిగుబ్బ ప్రజలకు ఊరట

ప్రజాభూమి, ముదిగుబ్బ:



శ్రీ సత్యసాయి జిల్లా ముదిగుబ్బలో సంవత్సరాలుగా అసంపూర్తిగా నిలిచిపోయిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్సీ) భవన నిర్మాణానికి చివరికి మోక్షం లభించింది. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ చొరవతో ఈ భవన నిర్మాణం పూర్తి చేసేందుకు రూ.1.69 కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. దాదాపు పదేళ్ల క్రితం ప్రారంభమైన ఈ పీహెచ్సీ నిర్మాణం మధ్యలోనే ఆగిపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 2019 నుంచి 2024 వరకు అధికారంలో ఉన్న ప్రభుత్వం అవసరమైన నిధులు కేటాయించకపోవడంతో పనులు నిలిచిపోయాయి. పలుమార్లు ప్రజలు అధికారులను, ప్రజాప్రతినిధులను సంప్రదించినా సమస్యకు పరిష్కారం దొరకలేదు.అయితే 2024 ఎన్నికల సమయంలో ముదిగుబ్బ పర్యటనకు వచ్చిన సత్యకుమార్ యాదవ్, ఈ సమస్యను స్వయంగా పరిశీలించి, తాను గెలిస్తే పీహెచ్సీ నిర్మాణాన్ని పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఆ హామీని నిలబెట్టుకుంటూ, ఎన్నికల అనంతరం వివిధ శాఖలతో నిరంతరం చర్చలు జరిపి అవసరమైన నిధులను సమకూర్చడంలో విజయం సాధించారు. ఈ మేరకు ఆరోగ్య ఒ కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ 20 ఏప్రిల్ 2026 తేదీతో అధికారిక ఉత్తర్వులు జారీ చేస్తూ రూ.1.69 కోట్ల నిధులను విడుదల చేసినట్లు వెల్లడించారు. దీంతో మిగిలిన నిర్మాణ పనులు త్వరలోనే పునఃప్రారంభమై పూర్తి కానున్నాయి. పీహెచ్సీ భవనం పూర్తయితే ముదిగుబ్బతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి రానున్నాయి. అత్యవసర చికిత్సలు, గర్భిణీ స్త్రీల సంరక్షణ, సాధారణ వైద్య సేవలు స్థానికంగానే లభించడం వల్ల ప్రజలకు ఎంతో ఉపశమనం కలుగనుంది. ఈ నిర్ణయంపై ముదిగుబ్బ మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని విస్మరించకుండా అమలు చేసినందుకు మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధి ఉంటే అభివృద్ధి సాధ్యమని ఈ చర్య మరోసారి నిరూపించిందని బిజెపి నాయకులు అభిప్రాయపడుతున్నారు.

ప్రజాభూమి

వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7

మంగళవారం 21 ఏప్రిల్ 2026

# బత్యాల భవన్లో ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

## సీఎం జన్మదిన వేడుకలను అట్టహాసంగా నిర్వహించిన మాజీ ఎమ్మెల్సీ బత్యాల




ప్రజాభూమి, రాజంపేట: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి జన్మదినం సందర్భంగా రాష్ట్రంలో అర్హులైన వారందరికీ వితంతు, దివ్యాంగ, వృద్ధాప్య పింఛన్లను మంజూరు చేస్తే ఆయన పేరు చిరస్థాయిగా చరిత్రలో నిలిచిపోతుందని మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్ రాయుడు తెలిపారు. సోమవారం రాజంపేట పట్టణంలోని బత్యాల భవన్ నందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి చంద్రబాబు గారి బర్తడే కేకును కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం బత్యాల భవన్ ఎదురుగా భారీ బాణసంచా పేల్చి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంతకు ముందుగా అక్కడికి విచ్చేసిన పేద బడుగు బలహీన వర్గాల ప్రజలందరికీ అల్పాహార విందును ఏర్పాటు చేసి వారితో కలిసి అల్పాహార విందును స్వీకరించారు. ఈ సందర్భంగా బత్యాల మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నిజమైన టిడిపి నాయకులు, కార్యకర్తలకు న్యాయం జరగడం లేదని వైసీపీ నుంచి వచ్చిన వారికే ప్రాధాన్య ఇస్తున్నారని తెలిపారు. ఈ విషయాన్ని అధిష్టానం గుర్తించి పార్టీ కోసం కష్టపడి వైసీపీ నాయకులు పెట్టించిన తప్పుడు కేసుల్లో ఇరుక్కున్న వారిపై కేసులు లేకుండా చేసి వారిని గుర్తించి స్థాయికి తగ్గ పదవులను ఇచ్చినప్పుడే పార్టీ అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని హితవు పలికారు. అదేవిధంగా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పి4 పథకం ద్వారా ప్రతి నియోజకవర్గంలో ఉన్నటువంటి ఇన్చార్జులు, ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు వారి వారి పరిధిలో పింఛను మంజూరు కానీ వారిని గుర్తించి వారికి సొంతగా పింఛన్లను మంజూరు చేసినప్పుడే పేద ప్రజలందరూ కూడా తెలుగుదేశం పార్టీని మరిచిపోకుండా బ్రహ్మరథం పడతారని తెలిపారు. నేను కూడా నా సొంత నియోజకవర్గమైన రైల్వేకోడూరు నియోజకవర్గంలోని పలు మండలాల్లో నివసిస్తూ పింఛన్ కు నోచుకోని వితంతువులను గుర్తించి నా సొంత నిధులతో కొన్ని సంవత్సరాలుగా బత్యాల భరోసా పేరుతో ప్రతి నెల 1వ తేదీ కంటే ముందుగానే పింఛన్లను అందజేస్తున్నానని పేర్కొన్నారు. రాజంపేట నియోజకవర్గంలో కూడా పలువురు పింఛన్లకు నోచుకోని వారు నా వద్దకు వచ్చి పింఛన్లు మంజూరు చేయమని పలుమార్లు ప్రాధేయపడ్డారని అయితే, వారికి నేను ఒకటే చెప్పానని టిడిపి పార్టీకి విధేయుడుగా ఉంటూ ఇక్కడ పనిచేస్తున్న ఇంచార్జ్ కు వ్యతిరేకంగా నేను ఎప్పుడూ పని చేయనని తెలిపారు. అయితే నేను రాజంపేటలో టీడీపీ ఇంచార్జిగా పనిచేసిన ఐదు సంవత్సరాల్లో కొంతమంది నాయకులు నాకు వ్యతిరేకంగా పనిచేశారని అలాంటి పనులు నేనెప్పుడూ చేయనని చెప్పారు. "ఐయామ్ ఏ నాట్ బెగ్గర్" నేను పదవులు ఎప్పుడూ అడుక్కోనని పార్టీ పరంగా పార్టీ కార్యక్రమాలను నా వంతుగా నేను చేసుకుంటూ ముందుకు సాగుతుంటానని అన్నారు., అధిష్టానం గుర్తించి పదవిని ఇస్తే తీసుకుంటానని., ఒకవేళ ఏ పదవి ఇవ్వకపోయినా పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తూ నా సేవలను ప్రజలకు అందిస్తూ పార్టీని బలోపేతం చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. హ్యాపీ బర్త్డే సీఎం సార్ అంటూ నినాదాలు చేసి తన ప్రసంగాన్ని ముగించి ఈ కార్యక్రమానికి విచ్చేసిన కార్యకర్తలకు, నాయకులకు మిఠాయిలు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో రాజంపేట నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అగ్నిమాపక వారోత్సవాలు ఘనంగా ముగింపు

## ప్రజల్లో అగ్ని ప్రమాదాలపై అవగాహన - పరికరాల వినియోగంపై ప్రదర్శనలు -అగ్నిమాపక కేంద్రాధికారి బి. శివరామి రెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె



అగ్నిమాపక వారోత్సవాలు సోమవారం స్థానిక అగ్నిమాపక కేంద్రంలో ఘనంగా ముగిశాయని అగ్నిమాపక కేంద్రాధికారి బి. శివరామిరెడ్డి తెలి పారు. ఈ కార్యక్రమం అగ్నిమాపక కేంద్రాధికారి బి. శివరామి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమా నికి చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు, ప్రభుత్వ గురుకుల పాఠశాల విద్యార్థులు హాజరై కార్యక్రమా న్ని విజయవంతం చేశారు. అగ్నిమాపక కేంద్ర సిబ్బంది అగ్ని ప్రమాదాల సమయంలో తీసుకో వాల్సిన జాగ్రత్తలు, అలాగే అగ్నిమాపక పరికరాల వినియోగ విధానాన్ని ప్రత్యక్ష ప్రదర్శనల ద్వారా వివరించారు. గృహాలు, విద్యాసంస్థలు, వ్యాపార ప్రదేశాల్లో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. వేసవి కాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉషాకిరణ్ హైస్కూల్ కరస్పాండెంట్ బి.ఎస్. రమణారెడ్డి మాట్లాడుతూ,అగ్ని ప్రమాదా ల నివారణలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతో ముఖ్య మని అన్నారు. అనంతరం ప్రభుత్వ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సుగుణమ్మ మాట్లాడుతూ, విద్యార్థుల్లో భద్రతా అవగాహన పెంపొందించేందు కు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతా యని తెలిపారు. ఏవైనా అగ్ని ప్రమాదాలు సంభవించిన వెంటనే టోల్‌ఫ్రీ నంబర్ 101, వేంపల్లి ఫైర్ స్టేషన్ నంబర్ 9441768101, ఫైర్ ఆఫీసర్ నంబర్ 8977728628 లను సంప్రదించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్ర సిబ్బంది హరిబాబు, సంజీవ్ రెడ్డి, సురేంద్ర రెడ్డి, భీమాంజనేయులు, మహమ్మద్ రఫీ, నవీన్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నవ్యాంధ్ర నవనిర్మాణ రూపకర్త నారా చంద్రబాబు నాయుడు

## పేదవాడి ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్లు -బీటెక్ రవి

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి సమీపంలో ఉన్న అన్న క్యాంటీన్ వద్ద సోమవారం పండుగ వాతావరణం నెలకొంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76 వ జన్మదినాన్ని పురస్కరించుకుని పులివెందుల టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ బీటెక్ రవి ఆధ్వర్యం లో



జన్మదిన వేడుకలు అంబరాన్నంటాయి. కూటమి నాయకులు, కార్యకర్తల మధ్య ఆయన కేక్ కట్ చేసి చంద్రబాబు నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం అన్న క్యాంటీన్ లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో బీటెక్ రవి స్వయంగా పాల్గొని, అక్కడికి వచ్చిన సామాన్యులకు, పేదలకు భోజనాలు వడ్డించారు. ఆయన కూడా అక్కడే అన్నం పెట్టించుకుని నాయకులతో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా చంద్రబాబు ప్రారంభించిన అన్న క్యాంటీన్లు నేడు ఎందరికో ఆసరాగా నిలుస్తున్నా యని ఆయన అన్నారు. ఆయన పుట్టినరోజున ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం గర్వంగా ఉందని పేర్కొన్నారు. పేదోడు మూడు పూటలా కడుపునిండా భోంచేసేందుకు ఐదు రూపాయలకే టిఫిన్ భోజనాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నా రు. ఈ కార్యక్రమంలో వేంపల్లె టీడీపీ ఇంచార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి, తొండూరు మండల టీడీపీ పరిశీలకుడు మారెడ్డి భరత్ రెడ్డి , పార్థసార థి రెడ్డి, హజ్ కమిటీ మెంబర్ మహబూబ్ బాషా, టి ఎన్ టి యు సి అధికార ప్రతినిధి నల్లగారి భాస్కర్ రెడ్డి, పుష్ప నాథ్ రెడ్డి, ఓబుల రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్జీలను ప్రత్యేక శ్రద్ధ తో పరిష్కరించాలి

## - జిల్లా జాయింట్ కలెక్టర్

ప్రజాభూమి ప్రతినిధి,వైఎస్ ఆర్ కడప:: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డా .నిధి మీనా అధికారులను ఆదేశించారు

సోమవారం కలెక్టరేట్లోని సభా భవన్ సమావేశ హాలు నందు.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ తో పాటు ఇంచార్జి డి ఆర్ ఓ వెంకట పతి,వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను



స్వీకరించారు. ఈ సంద ర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తోంద న్నారు. ఈవేదిక ద్వారా అంతే అర్జీల పరిష్కారం లో అధికారులు అలసత్వం వీడి ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేయాలని, అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలనన్నారు. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకం గా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరి గా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు.క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలాఅర్జీలను పరిష్కరించాలన్నారు. ఎండార్స్ ఇచ్చిన అర్జీలకు జిల్లా అధికారులు ఖచ్చితంగాపరిశీలిం చాలన్నారు.పిజిఆర్ఎస్ లో రీ ఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలని, జిల్లా అధికారులకు అందిన అర్జీలను పరిష్కరించేందుకు సమయం కేటాయించి సమీక్ష చేయాలన్నారు..అలాగే అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఏ లేకుండా చూడాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.

# ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

## ప్రజాసమస్యల పరిష్కారంకోసమే ప్రజా దర్బార్

### ప్రజా దర్బార్ లో బీటెక్ రవి



పులివెందుల అర్బన్ ఏప్రిల్ 20 (ఆంధ్రప్రభ) కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని, ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, రాష్ట్రంలో వైకాపా పార్టీని ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని, ప్రజా సమస్యల పరిష్కా రమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి అన్నారు. సోమవారం ఆయన టిడిపి కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గం నుండి వచ్చిన ప్రజల నుండి పలు సమస్యలను సావదా నంగా విని , వారిచ్చిన అర్జీలను ఆయన స్వీకరిం చారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను విని సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాపా పార్టీని నమ్మే పరిస్థితులలో ప్రజలు లేరన్నారు. ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం ఎల్లవేళల కృషి చేస్తామన్నారు.పులివెందుల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే మా ప్రధాన ధ్యేయం ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒకటి ఒకటి నెరవేర్చుకుంటూ వస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు పులివెందులకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మూడు రోజులపాటు కడప జిల్లా పర్యటనలో పాల్గొనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపారు. ఈ సంద ర్భంగా 21 న మధ్యాహ్నం 2.30 కి బెంగళూరు నుంచి హెలికాప్టర్ లో పులివెందుల చేరుకొని అక్కడినుండి కాన్వాయ్ తో కార్యాలయం చేరుకుం టారు.సాయంత్రం 4 నుంచి 6.55 వరకు పులివెం దుల క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్య క్రమాన్ని నిర్వహించనున్నారు.రాత్రికి పులివెందు లలోని ఆయన నివాసంలో బస చేయనున్నారు. 22న లింగాల మండలం ఇప్పట్ల గ్రామంలో సుధాక ర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించనున్నా రు.ఉదయం 11 నుంచి సాయంత్రం వరకు క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వ హించనున్నారు. 23 ఉదయం 8.30 కి పులివెందు ల నుంచి తిరిగి బెంగళూరు కు తిరిగి వెళ్ళనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపారు.

# ఇంటర్ ఫలితాలలో జిల్లాలో ప్రధమ స్థానం పొందిన వైఎస్ విఆర్ఎం బాలికల ప్రభుత్వ కళాశాల

## ఇంటర్ లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్,అధ్యాపక బృందం

ప్రజాభూమి,పులివెందుల




ఇంటర్ ఫలితాలలో జిల్లాలోనే వై ఎస్ వెంకటరెడ్డి మెమోరియల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రథమ స్థానం లో నిలిచిందని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు తెలిపారు. సోమ వారం స్థానిక కళాశాలలో ఇంటర్ ఫలితాలలో ఉత్తీర్ణత కనబరచిన మొదటి సంవత్సరం,రెండవ సంవత్సరం విద్యార్థినిలను డివిఓ ఆదేశాల మేరకు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు అధ్యాపక బృందం తో కలిసి పుష్పగుచ్ఛాలను అందజేసి అభినందిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విజయంతో ప్రభుత్వ కళాశాలల పట్ల ప్రజల నమ్మకాన్ని నిలబెట్టిన వారమవుతామన్నారు. విద్యార్థినిలు కష్టపడి చదివి కళాశాలకు ఇటు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ముఖ్యంగా ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థు లు 82 శాతం ఉత్తీర్ణత సాధించి వై ఎస్ వి ఆర్ ఎం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను మొదటి స్థానంలో నిలబెట్టారన్నారు, అలాగే ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 83 శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాలో మూడవ స్థానం దక్కించుకున్నా రు . ఇంటర్ రెండవ సంవత్సరం విద్యార్థిని హలీమా సాదియా 987 మార్కులు సాధించి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు అలాగే జోష్ణ 984, శైలజ 984, చైతన్య 952 మార్కులు సాధించి జిల్లాలో ద్వితీయ స్థానంలో నిలిచారన్నా రు.అలాగే రెండవ సంవత్సరం ఎచ్ఈసి లో సునీత 974 మార్కులు సాధించి రాష్ట్రంలో రెండవ స్థానం జిల్లాలో మొదటి స్థానంలో నిలిచిందన్నారు అలాగే మొదటి సంవత్సరం విద్యార్థినులు తన్విత 455, అర్షియా 439 ,రెడ్డి కుందన 490 ,రజిత 472 మార్కులు సాధించారు సాధించారన్నారు.

# మాధవరం-1లో తాగునీటి వృధా..

## పంచాయతీ అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం!



ప్రజాభూమి, సిద్దవటం: మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజా సమస్యలు గాలికి వదిలేశారు. పార్వతీపురం రోడ్ నెంబర్-2 చివరన పెన్నా నది నుండి వచ్చే తాగునీటి పైపు పగిలిపోయి నెలలు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ఫలితంగా వేల లీటర్ల నీరు వృధాగా పోతుండగా, అటు ఎండల తీవ్రతతో స్థానికులు చుక్క నీటి కోసం అల్లాడుతున్నారు. ఈ సమస్యపై పత్రికా మీడియా ప్రతినిధులు పలుమార్లు పంచాయతీ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లినా, ఆయన మాటలతో కాలక్షేపం చేస్తున్నారే తప్ప మరమ్మతులు చేయడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే లీకేజీని అరికట్టి, తమ దాహార్తిని తీర్చాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# సిద్ధవటంలో మిన్నంటిన చంద్రబాబు జన్మదిన వేడుకలు

## పార్టీ శ్రేణుల సంబరాలు కేక్ కటింగ్!



ప్రజాభూమి, సిద్ధవటం: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు సిద్ధవటం మండల వ్యాప్తంగా అత్యంత వైభవంగా జరిగాయి. తమ అభిమాన నాయకుడి పుట్టినరోజును పురస్కరించుకుని మండలంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించారు. సిద్ధవటం మండల పార్టీ కార్యాలయంతో పాటు వివిధ గ్రామాల్లో నాయకులు భారీ కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా పలుచోట్ల చంద్రబాబు నాయుడు గారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, రాష్ట్ర అభివృద్ధిలో ఆయన పాత్ర మరింత కీలకం కావాలని కోరుకుంటూ స్థానిక ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర అభివృద్ధికి విజనరీ లీడర్ అయిన చంద్రబాబు నాయుడు గారి నాయకత్వం ఎంతో అవసరమని, ఆయన అడుగుజాడల్లో నడుస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని స్థానిక నాయకులు పేర్కొన్నారు.

# శ్రీనివాసులు రెడ్డిని ఘనంగా సత్కరించిన చేనేత నాయకులు

## చేనేత సమస్యలపై టిడిపి జోనల్ కో-ఆర్డినేటర్ కు వినతి

ప్రజాభూమి, సిద్దవటం: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను కడప




శాసనసభ్యురాలు, ప్రభుత్వ విప్ మాధవి రెడ్డి, టీడీపీ జోనల్ కో-ఆర్డినేటర్ రెడ్డెప్పగారి శ్రీనివాసులు రెడ్డి నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సిద్ధవటం, ఒంటిమిట్ట మండలాలకు చెందిన టీడీపీ , చేనేత నాయకులు పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా టీడీపీ జోనల్ కో-ఆర్డినేటర్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులు రెడ్డిని పుష్పగుచ్ఛం అందించి శాలువాతో నాయకులు ఘనంగా సత్కరిం చారు. అనంతరం, చేనేత నాయకులు ఒక వినతి పత్రాన్ని అందజేస్తూ.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని చేనేత అనుబంధ పనులు చేసే కార్మికుల కుటుంబాలకు కూడా వర్తింపజేయాలని కోరారు. దీనిపై శ్రీనివాసులు రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, తక్షణమే అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు పుత్తా బాబు, మామిళ్ళ శ్రీహరి, రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం యువజన విభాగం కార్యదర్శి అవ్వారు రవిశంకర్, చేనేత సొసైటీ చైర్మన్ జింకా శ్రీనివాసులు, వార్డు మెంబర్ ఉక్కడాల శివ, బిట్టా రాజేంద్ర, పోలిచర్ల సుబ్బయ్య తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మహాభారత యజ్ఞం కు 5116విరాళం

## తమ దాతృత్వం చాటుకున్న సమరతసే ఫౌండేషన్ -ప్రసాద్ రెడ్డి

ప్రజాభూమి :పీలేరు



కంభంవారి పల్లి మండలం, గర్నిమిట్టలో మహాభారతం యజ్ఞం నిర్వహిస్తున్న బెస్తల శ్రీనివాసులు కు హిందూ ధార్మిక సంస్థ అయిన సమరసత సేవా ఫౌండేషన్ వారు అభినందించడం జరిగింది.వారికీ 5116 మహా భారత యజ్ఞం కి మరియు హరిదాసు బృందానికి 500 రూపాయలు విరాళంగా ఫౌండేషన్ కార్యానివాహక కార్యదర్శి ప్రసాద్ రెడ్డీ ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది కార్యక్రమంలో సమరసత సేవా ఫౌండేషన్ అన్నమయ్య జిల్లా ప్రభుత్వ సంబంధాల ప్రముఖ్(గ్రా=హ) చీపాటి వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ ఇలాఖీ సంస్థ ప్రారంభం మరియు చేస్తున్న పని గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దుగ్గనపల్లి బలరామి రెడ్డి , బండి శ్రీరాములు , మండల కార్యవాహ క కార్యదర్శి ప్రసాద్ రెడ్డి , జిల్లా ధర్మ ప్రచారక్ కర్రే శ్రీనివాసులు , ఖండ ధర్మ ప్రచారక్ శ్రీ తోట వెంకటరమణ , చిలకపాటి వెంకటరమణయ్య , గోవింద్ పాల్గొన్నారు.

# మంటలను అదుపు చేసేందుకు అత్యాధునిక పరికరాలు -ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు

ప్రజాభూమి,పులివెందుల



అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు మంటలను అదుపు చేసేందుకు అత్యధిక పరికరాలను ఉప యోగిస్తామని అగ్నిమాపక శాఖ అధికారి సునీల్ కుమార్ తెలియజేశారు. సోమవారం స్థానిక అగ్నిమాపక శాఖ కేంద్రంలో అగ్నిమాపక వారోత్స వాలు ముగింపు కార్యక్రమం లో భాగంగా అగ్నిమా పక శాఖలో ఉపయోగించే పరికరాలు బయట ఉంచి కేంద్రం కు వచ్చినటువంటి డ్వాక్రా మహిళ లకు, పాఠశాల విద్యార్థులకు వాటి పనితీరును గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఫైర్ అధికారి సునీల్ కుమార్ వివిధ రకాల అగ్ని ప్రమాదాల గురించి అవి జరగడానికి కారణాలను వివరించి వాటిని ఎలా ఆర్పి వేయాలో వివరించారు. అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శంకర్ నాయక్, డ్వాక్రా మహిళలు, నివేదిత పాఠశాల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మదనంజేరి మేతబీడు భూముల్లో "అక్రమ గ్రావెల్ "తవ్వకాలు

## చోద్యం చూస్తున్న రెవెన్యూ శాఖ అధికారులు

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.



సత్యవేడు మండలంలో గ్రావెల్ మాఫియా. పేట్రేగిపోతోంది.మామూళ్ల మత్తులో పడి జిల్లా మైన్స్ శాఖ అధికారులు విచ్చలవిడిగా గ్రావెల్ తవ్వకాలు,తరలింపుకు సంబంధించి అనుమతులు ఇవ్వడంతో రాత్రనకా,పగలనకా ట్రిప్పర్ల ద్వారా గ్రావెల్ తమిళనాడుకు తరలిస్తున్నారు. కొన్నిచోట్ల అనుమతులతో గ్రామాలు తరలింపు జరుగుతున్న,మరి కొన్నిచోట్ల ఎలాంటి అనుమతులు లేకనే గ్రావెల్ మట్టిని తరలిస్తున్నారు.ఇందుకు సత్యవేడు మండలం మదనంజేరి గ్రామంలో మేత బీడు భూముల్లో జరుగుతున్న గ్రావెల్ అక్రమ తవ్వకాలే నిదర్శనగా నిలుస్తోంది.సర్వేనెంబర్ 186/3 లో 5-00 ఎకరాల మేతబీడు భూముల్లో గ్రావెల్ అక్రమ తవ్వకాలు జరుగుతోంది. ప్రొక్లైన్ ద్వారా మేత బీడు భూముల్లో అక్రమంగా తవ్వేస్తూ ట్రిప్పర్ల ద్వారా మట్టిని చెన్నైకు తరలిస్తున్నారు.పైగా ఎలాంటి అనుమతులు లేకున్న అధికారులను బుట్టలో వేసుకొనిహా చెన్నై వాసులు కొందరు మేతబీడు భూములను తవ్వుతూ అక్రమంగా తరలిస్తున్నారు. ఈ తంతు గత నెల రోజులుగా కొనసాగుతున్న సంబంధిత రెవెన్యూ అధికారులు చోద్యం చూడడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.సాధారణంగా నిబంధనల మేరకు గ్రావెల్ తలింపు కోసం జిల్లా మైన్స్ అధికారుల అనుమతులు తీసుకోవడంతోపాటు ఒక టన్నుకు ప్రభుత్వానికి 26 రూపాయలను సీనరేజ్ చెల్లించాల్సి ఉంది.అయితే ఇక్కడ ఎటువంటి అనుమతులు లేకనే మేతబీడు భూముల్లో విచ్చలవిడిగా తవ్వకాలు జరుపుతూ గ్రావెల్ మాఫియా రెచ్చిపోతుంది. పైగా తమిళనాడులో చట్టాలు కఠినంగా ఉండడంతో మట్టి తీయడానికి అక్కడ అధికారులు అనుమతులు ఇచ్చే ప్రసక్తే లేదు. ఒకవేళ ఎవరైనా సరే తమిళనాడులో మట్టి తవ్వకాలు జరిపితే వాహనాన్ని సీజ్ చేయడంతో పాటు సంబంధిత యజమానిపై కూడా కేసులు నమోదు చేయడం వల్ల ఊచలు లెక్క పెట్టాల్సిందే. దీన్ని ఆసరా చేసుకొని మట్టి మాఫియా గద్దలు తమిళనాడుకు సరిహద్దు ప్రాంతమైన సత్యవేడులో వాలిపోతున్నారు.ఈ నేపథ్యంలో మట్టి తవ్వకాలు చేస్తూ ప్రతిరోజు వందలాది ట్రిప్పర్ల ద్వారా తమిళనాడుకు తరలిస్తున్నారు.తమిళనాడులో మట్టికి డిమాండు పెరగడంతో ఇటీవల మట్టి మాఫియా ఆగడాలు పెరిగిపోతున్నాయి. ఒక ట్రిప్పరు గ్రావెల్ తమిళనాడులో దాదాపు 25 నుంచి 30 వేల రూపాయల వరకు ధర పలుకుతోంది.సత్యవేడు మండలంలో ఒకపక్క ఇసుక మరోపక్క గ్రావెల్ దందా ఇస్తారాజ్యంగా కొనసాగుతున్న సంబంధిత రెవెన్యూ అధికారులు ప్రేక్షక పాత్ర పోషించడం పట్ల సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. పైగ అనుమతులు లేకనే సీనరేజ్ సైతం ఎగ్గొట్టడంతో ప్రభుత్వ ఆదాయానికి భారీ గండుపడుతుంది.తత్వరా ఇక్కడ ఉన్న సహజ సంపద లూటీ అవుతోంది.మట్టి మాఫియాకు మండల శాఖ అధికారులు కాకుండా జిల్లా స్థాయి అధికారులు కూడా సహకరిస్తున్న కారణంగానే మట్టి దందా కొనసాగుతున్నట్టు ప్రచారం జరుగుతోంది. గ్రావెల్ తరలింపుకు సంబంధించి ప్రభుత్వానికి చెల్లించేది స్వల్పమే అయినా దానిని కూడా మట్టి మాఫియా ఎగ్గొట్టి లక్షలాది రూపాయలు అనతి కాలంలోనే ఆర్జిస్తున్నారు.దీనిపై జిల్లా కలెక్టర్ స్పందించి మేత బీడు భూముల్లో ఆక్రమంగా జరుగుతున్న గ్రావెల్ తవ్వకాలను నిలుపుదల చేయడానికి అవసరమైన చర్యలు తీసుకొని మేత బీడు భూములను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## అక్షయ తృతీయ సందర్భంగా సేవా స్ఫూర్తి చాటిన వాకర్స్ అసోసియేషన్ -- తిరుపతి మున్సిపల్ పార్క్‌లో 500 మందికి మజ్జిగ పంపిణీ

ప్రజా భూమి తిరుపతి 20:



అక్షయ తృతీయ సందర్భంగా తిరుపతి మున్సిపల్ పార్క్ ఆవరణలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇదే సందర్భంగా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా బీసీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి వారు నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆ దేవదేవుని ప్రార్థిస్తున్నామని జగన్నాథం ఈ సందర్భంగా తెలియపరిచారు.ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని నిర్వహించిన ఈ సేవా కార్యక్రమంలో దాదాపు 500 మందికి మజ్జిగ అందజేసి ప్రజలకు ఉపశమనం కలిగించారు.ఈ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించిన వి. జగన్నాథం వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, బీసీ నాయకులు ఘనంగా సన్మానించారు. గత ఐదు సంవత్సరాలుగా అక్షయ తృతీయ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిరంతరంగా నిర్వహిస్తున్నామని, భవిష్యత్తులో కూడా ఇదే సేవా భావంతో కొనసాగిస్తామని ఆయన తెలిపారు.కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు కె. ఈశ్వర్ రెడ్డి, సాంబశివరెడ్డి, ట్రెజరర్ డి. గురవ రెడ్డి, ఈసీ సభ్యులు ఆర్. వెంకటరావు, చంద్రమౌళి, కె. మునిరత్నం, వెంకటగురునాథం, పి. బాలంకి, ఆర్. మధు, రాజు, టి. సుదర్శన్, సుబ్బారావు, బీసీ నాయకులు శ్రీనివాసులు, అక్కినపల్లి లక్ష్మయ్య,తదితరులు పాల్గొన్నారు.వేసవి కాలంలో ప్రజలకు తాగునీరు, మజ్జిగ వంటి శీతల పానీయాలు అందించడం ద్వారా ఉపశమనం కలిగించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమానికి హాజరైన వాకర్లు, స్థానికులు ఈ సేవా కార్యక్రమాన్ని అభినందించారు.

## ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా అన్నప్రసాదానికి రూ.44 లక్షల విరాళం

ప్రజాభూమి తిరుమల 20:



ఏప్రిల్ 20న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని, గుంటూరుకు చెందిన భాష్యం ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ బి. రామకృష్ణ తిరుమలలో ఒక్కరోజు శ్రీ వారి అన్నప్రసాద వితరణ కోసం రూ.44 లక్షలను విరాళంగా అందించారు.ఈ సందర్భంగా తిరుపతిలోని టీటీడీ అదనపు ఈవో క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో, టీటీడీ అన్నప్రసాద విభాగం డిప్యూటీ ఈవో శ్రీ రాజేంద్రకు విరాళం డిడిని దాత అందజేశారు.ఈ సందర్భంగా టీటీడీ అధికారులు మాట్లాడుతూ, తిరుమలలో నిత్యం వేలాది మంది భక్తులకు అందిస్తున్న అన్నప్రసాద సేవకు దాతల సహకారం ఎంతో ప్రాధాన్యమైందని తెలిపారు. సీఎం చంద్రబాబుకు శ్రీవారి దివ్య ఆశీస్సులు -- టిటిడి నుంచి తీర్థ ప్రసాదాలు, శ్రీవారి చిత్రపటం ను అందజేశారు.భక్తుల సేవలో భాగంగా ఇటువంటి దాతృత్వం మరింత మందికి స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## గూడూరులో విద్యుత్ స్తంభాల గందరగోళం -- తోలిన స్తంభాలు మళ్లీ తరలింపు, నివాసితుల్లో ఆందోళన

ప్రజాభూమి గూడూరు 20:



గూడూరు పట్టణంలోని చర్చ్ కాంపౌండ్ పరిధిలో విద్యుత్ స్తంభాల విషయంలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. గతంలో కురిసిన వర్షాల కారణంగా కొన్ని విద్యుత్ స్తంభాలు పడిపోయే ప్రమాదంలో ఉండగా, వైర్లు కిందకి వాలిపోవడంతో స్థానిక కుటుంబాలు అప్పటి ఏఈ ఏడుకొండలకు పలుమార్లు విన్నవించారు.దీనికి స్పందించిన అధికారులు నాలుగు విద్యుత్ స్తంభాలను మరమ్మతుల కోసం తొలగించారు. అయితే ప్రస్తుతం ఆ స్తంభాలను అక్కడి నుంచి పూర్తిగా తరలించడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. "స్తంభాలను ఎందుకు తీసేస్తున్నారు? ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది?" అని ప్రశ్నిస్తున్నారు.ఈ విషయంపై అధికారులను ప్రశ్నించగా, గతంలో ఎటువంటి ఎస్టిమేషన్ లేకుండా స్తంభాలను తొలగించారని, ఇప్పుడు ఎస్టిమేషన్ తయారయ్యాక మళ్లీ స్తంభాలను ఏర్పాటు చేస్తామని, ఇదే విషయాన్ని డీఈ కూడా సమర్థించారు.అయితే, మొదట ఎస్టిమేషన్ లేకుండానే స్తంభాలను ఎలా తొలగించారు? ఇప్పుడు ఎందుకు ఆలస్యం జరుగుతోందో అర్థం కావడం లేదని చర్చ్ కాంపౌండ్ నివాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి సమస్యను త్వరగా పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

## చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా చెంగాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

ప్రజాభూమి సూళ్లూరుపేట 20



నారా చంద్రబాబు నాయుడు 76వ పుట్టినరోజు సందర్భంగా సూళ్లూరుపేట లోని శ్రీ చెంగాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ఆధ్వర్యంలో హోమాలు, అర్చనలు జరిపి రాష్ట్ర శ్రేయస్సు కోరుకున్నారు. చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న నాయకుడని ఎమ్మెల్యే కొనియాడారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు. రాష్ట్రంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొని అభివృద్ధి కొనసాగాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.చంద్రబాబుకు ఆయురారోగ్యాలు కలగాలని, ప్రజల ఆశలు నెరవేర్చాలని నాయకులు ఆకాంక్షించారు.

## పిచ్చాటూరు లో సీసీ రోడ్డు ప్రారంభోత్సవం లో ఎమ్మెల్యే ఆదిమూలం

ప్రజాభూమి ప్రతినిధి (పిచ్చాటూరు) కేవీబీపురం



మండల కేంద్రమైన పిచ్చాటూరు లో ఉపాధి హామీ నిధులతో నూతనంగా నిర్మించిన సిమెంట్ కాంక్రీట్ రోడ్డు ను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ప్రారంభోత్సవం చేశారు. ఉదయం 10 గంటలకు పిచ్చాటూరు లోని టూటౌన్ కు చేరుకున్న ఎమ్మెల్యే నూతన సీసీ రోడ్డు ను సాంప్రదాయ బద్దంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ హాయంలో పల్లెలు, పట్టణాల్లోని వీధులకు మోక్షం కలిగిందన్నారు. భారీగా సిమెంట్ కాంక్రీట్ రోడ్లను నిర్మాణం చేపట్టి ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తున్నామని ఎమ్మెల్యే ఆదిమూలం స్పష్టం చేశారు. అలాగే అన్నదాతలకు రైతు ఎన్టీఆర్ రైతు భరోసా, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పెన్షన్ పెంపు వంటి పథకాలతో ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే వివరించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న వినాయక స్వామి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించడానికి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో అన్నీ శాఖలకు చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులు, ఏ ఎం సీ మాజీ చైర్మన్ డి ఇలంగోవన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో అవగాహన పెంపు -- తుమ్మలగుంట జడ్పి హైస్కూల్‌లో శక్తి బృందం చైతన్య కార్యక్రమం

ప్రజాభూమి తిరుపతి రూరల్ 20:



తుమ్మలగుంట సమీపంలోని ప్రభుత్వ జడ్పి హైస్కూల్‌లో శక్తి బృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యవ్వన దశలో ఎదురయ్యే ఆకర్షణలను నియంత్రించకపోతే కలిగే పరిణామాలు, వాటి వల్ల జీవితంలో ఎదురయ్యే సమస్యలను వివరిస్తూ కొన్ని ఉదాహరణలు వివరించారు. అలాగే పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. చదువు ద్వారా వ్యక్తిగత స్థాయిని ఎలా పెంపొందించుకోవాలి, మన ప్రవర్తన ఇతరులకు ఆదర్శంగా ఉండేలా ఎలా ఉండాలి, నైతిక విలువలను పాటించడం ఎంత ముఖ్యమో తెలియజేశారు.తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకుని సరైన ప్రవర్తన కలిగి ఉండాలని సూచించారు. సామాజిక మాధ్యమాల ద్వారా జరుగుతున్న మోసాలపై అప్రమత్తంగా ఉండాలని, గంజాయి, మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి వివరించారు. అలాగే పరీక్షల ఒత్తిడిని సమర్థంగా ఎదుర్కొని ఆత్మహత్య వంటి ఆలోచనలను దూరంగా ఉంచుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలు, వేగంగా వాహనం నడపడం వల్ల కలిగే ప్రమాదాలు, ముగ్గురు కలిసి ప్రయాణించడం వంటి ప్రమాదాలపై అవగాహన కల్పించారు.శక్తి యాప్ వినియోగం, సైబర్ నేరాల సహాయ నంబర్ 1930, అత్యవసర సేవల నంబర్ 112, మాదకద్రవ్యాల నియంత్రణ సహాయ నంబర్ 1972 గురించి కూడా వివరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు చురుకుగా పాల్గొని, శక్తి బృందం అందించిన సూచనలను అభినందించారు.

## సామాజిక సంస్కర్త, సమానత్వ దూత బసవేశ్వరుడు గారి జయంతి సందర్భంగా ఘన నివాళులులి

**సమానత్వం, కాయక సిద్ధాంతం మార్గంలోనే సమాజ అభివృద్ధి సాధ్యం : జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు .**

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.



సామాజిక సంస్కర్త బసవేశ్వరుడు .జయంతి సందర్భంగా ఆయన చేసిన విశిష్ట సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు తెలిపారు. సోమవారం ఉదయం తిరుపతి కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన బసవేశ్వరుడు చిత్రపటానికి ఐ సి డి పి డి, డి ఎం హెచ్ ఓ, డి ఐ పి ఆర్ ఓ తదితరులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బసవేశ్వరుడు కులమత భేదాలను వ్యతిరేకిస్తూ సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేశారని తెలిపారు. "కాయకమే కైలాసం " అనే సిద్ధాంతంతో ప్రతి వ్యక్తి తన కృషితోనే ఎదగాలని ఆయన ఇచ్చిన సందేశం నేటికీ ప్రాసంగికమని అన్నారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. సమాన అవకాశాలు, సామాజిక న్యాయం, నైతిక విలువల ఆధారంగా సమాజాన్ని నిర్మించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, బసవేశ్వరుడు గారి ఆశయాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ కార్యాలయ ఏ ఓ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు జన్మదినం సందర్భంగా అలిపిరిలో ప్రత్యేక పూజలు

ప్రజా భూమి తిరుపతి 20:



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని తిరుపతిలోని అలిపిరి వద్ద ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొబ్బరికాయలు కొట్టి ముఖ్యమంత్రికి ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కలగాలని ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ పనబాక లక్ష్మీ పాల్గొని ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించిన ఏర్పేడు మండల టిడిపి నాయకులు.

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు . పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించిన ఏర్పేడు మండల టిడిపి నాయకులు. ఆంధ్రప్రదేశ్ అభ్యుదయానికి అంకితభావంతో కృషి చేస్తున్న మహానేత, దూరదృష్టి కలిగిన ప్రజానాయకుడు, అభివృద్ధి శిల్పి నారా చంద్రబాబుకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. రాష్ట్ర భవిష్యత్తును ముందుగానే ఆలోచించే అరుదైన నాయకత్వం మీది... సాంకేతికతను పాలనలోకి తీసుకువచ్చిన సంస్కర్త మీరు...హైదరాబాద్‌ను ఐటీ ప్రపంచంలో వెలుగొందించిన దూరదృష్టి మీది... విశాఖపట్నాన్ని కొత్త అవకాశాల నగరంగా తీర్చిదిద్దుతున్న నాయకుడు మీరు...అమరావతిని కేవలం రాజధానిగా కాదు, భవిష్యత్ తరాలకు ఆదర్శ నగరంగా రూపకల్పన చేసిన మహత్తర దృష్టి మీది. యువతకు ఉద్యోగాలు, రైతుకు భరోసా, మహిళలకు గౌరవం, పేదలకు సంక్షేమం అందించే ప్రజాహిత పరిపాలన మీ ప్రత్యేకత. కష్టాలను అవకాశాలుగా మార్చే ధైర్యం... సవాళ్లను విజయాలుగా మలిచే సంకల్పం... ప్రతి తెలుగువాడి గుండెల్లో స్థానం సంపాదించిన నాయకత్వం మీది.మీరు ఆరోగ్యంగా, ఆనందంగా, దీర్ఘాయుష్షుతో ఉండాలని కోరుకుంటూ...మీ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ మరింత అభివృద్ధి శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ...హ్యాపీ బర్త్‌డే చంద్రన్నా! మీ విజన్ మా విశ్వాసం... మీ నాయకత్వం రాష్ట్రానికి దిక్సూచి... జయహో చంద్రబాబు నాయుడు. అంటూ నినాదాలు చేస్తూ ఆయన పుట్టినరోజును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ. ఏర్పేడు మండల నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## కొట్టే సాయి ప్రసాద్ చైర్మన్ మరియు ఈవో కలిసి వాటర్ క్యాన్ల డొనేషన్

ప్రజాభూమి శ్రీకాళహస్తి 20:



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. దేవస్థాన పాలకమండలి చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ తన ఉదారతను చాటుకుంటూ దేవస్థానానికి విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భక్తుల సౌకర్యార్థం దేవస్థానానికి అవసరమైన వస్తువులను అందించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఈవో బి.కె. వెంకటేశ్వర్లు పాల్గొని చైర్మన్ చేసిన ఈ విరాళాన్ని అభినందించారు. స్వామి వారి సేవలో భాగస్వాములవ్వడం పట్ల చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్‌కు ఈవో ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు మరియు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## పాఠశాల వార్షికోత్సవ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన హెడ్మాస్టర్ సుజాతమ్మ.

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.



ఏర్పేడు మండలం పాగలి ఫౌండేషన్ స్కూల్ నందూ ఈ రోజు పాఠశాల వార్షికోత్సవం జరిగింది హెడ్ మాస్టర్ సుజాతమ్మ . అధ్వర్యం లో విద్యార్థుల కు సరస్వతీ పూజ డాన్స్ కార్యక్రమం విద్యార్థులు తల్లిదండ్రులు సమాక్షీ లో నిర్వాహిం చారు హెడ్ మాస్టర్ సుజాతమ్మ . మాట్లడుతు విద్యార్థులు బాగా ఉన్నత విద్య చదావలాని విద్యార్థులు అసిర్వాదం అందిందించారు ఈ కార్యక్రమం లో విద్యార్థులు తల్లిదండ్రులు అదిక సంఖ్య పాల్గొన్నారు . ఈ సందర్భంలో ఆనందం వ్యక్తపరిచారు .ఈ కార్యక్రమం లో హెడ్ మాస్టర్ సుజాతమ్మ సిఆర్పి సురేష్‌బాబు క్లస్టర్ టీచర్ అన్నపూర్ణ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమి అభ్యర్థిని గెలిపించండి... అభివృద్ధికి బాటలు వేయండి..

**సోర్ ప్రాంత ప్రజలను అభ్యర్థించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**

ప్రజా భూమి ప్రతినిధి, చిత్తూరు



ఎన్డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థిని గెలిపించి అభివృద్ధికి బాటలు వేసుకోవాలని హోసోర్ ప్రాంత ప్రజలను అభ్యర్థించారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఎన్డీఏ కూటమికి మద్దతుగా.. సోమవారం కర్ణాటక- తమిళనాడు సరిహద్దు ప్రాంతమైన కృష్ణా జిల్లా,హోసోర్,బాగలూరు ప్రాంతాల్లో బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అంతకుముందు హోసోర్ చేరుకున్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావుకు ఆ ప్రాంతం బిజెపి మండలాధ్యక్షులు మోహన్ కుమార్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు గజమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ.., ఎన్డీఏ కూటమి అభ్యర్థి బాలకృష్ణా రెడ్డిని గెలిపించాలని హోసోర్ ప్రాంత ప్రజలను అభ్యర్థించారు. తర్వాత జరిగిన బహిరంగ సభలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ.. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎన్డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థిని గెలిపించు కోవడం చాలా అవసరం అన్నారు. భారత దేశ సమగ్రతను, సార్వభౌమత్వాన్ని కాపాడేది ఒక్క ఎన్డీఏ సర్కార్ మాత్రమే అన్నారు. భారతావనిని ప్రగతి పథంలో నడిపించడంలో పాటు, గొప్ప గొప్ప సంస్కరణలతో ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడుతోందని తెలిపారు. అటువంటి ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి హోసోర్ ప్రాంత ప్రజలంతా మద్దతుగా నిలవాలని, బాలకృష్ణా రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో బిజెపి నాయకులు నాగరాజు,నంజప్ప,ఆనంద, గోపి,సూర్యకుమార్, చంద్రశేఖర్,లింగన్న, అభిషేక్,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రత పై అవగాహన సదస్సు

ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్




శ్రీకాళహస్తి లో మహిళల భద్రతపై పోలీస్ శాఖ ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని వన్ టౌన్ సీఐ ప్రకాష్ అన్నారు. పట్టణం పరిధిలోని వన్ టౌన్ సీఐ ఆధ్వర్యంలో సోమవారం వీఎంసీ సర్కిల్ సమీపంలోని మహేష్ కళ్యాణ మండపంలో డ్వాక్రా సంఘాలు, అంగన్వాడి కార్యకర్తలు, విద్యార్థులకు మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీఐ ప్రకాష్ కుమార్ మాట్లాడుతూ సైబర్ నేరాల నివారణ, మహిళల భద్రతకు సంబంధించిన చట్టాలు, బాలలపై జరిగే దుర్వినియోగం, బాల్య వివాహాల నిరోధం, గృహ హింస,మహిళలు తమ హక్కులు, రక్షణ చర్యలు మరియు అందుబాటులో ఉన్న సహాయక వ్యవస్థలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా. విజయలక్ష్మి, సిడిపిఓ శాంతి దుర్గ,నయీమున్నీసా, ఏపీపీ,ప్రజ్ఞాశ్రీ అడ్వకేట్,భారతీ, ప్రిన్సిపాల్, శ్రీదేవి హెడ్ మిస్ట్రెస్, శ్రీదేవి తదితరులతో పాటు సుమారు 400 మంది పాల్గొన్నారు.

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 9
మంగళవారం 21 ఏప్రిల్ 2026

# మహిళలు - విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన చిత్తూరు శక్తి టీమ్స్

ప్రజా భూమి ప్రతినిధి, చిత్తూరు




చిత్తూరు పట్టణంలోని కాంఫోర్డ్ పాఠశాల నందు విద్యార్థులకు మరియు తేనబండ ప్రాంతంలో మహిళలకు ప్రత్యేకంగా సోమవారం భద్రతపై అవగాహన కార్యక్రమాలను చిత్తూరు శక్తి టీమ్స్ నిర్వహించారు. చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఐపీఎస్ ఆదేశాల మేరకు, శక్తి టీం నోడల్ అధికారి అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ & ఇంచార్జ్ అడ్మిన్ ఎస్.ఆర్. రాజశేఖర్ రాజు పర్యవేక్షణలో, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస రావు ఆధ్వర్యంలో, ఎస్.ఐ శ్రీమతి కరీమునిస్సా మరియు శక్తి బృందం సభ్యులు ఈ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించారు.

పాఠశాల విద్యార్థుల కోసం నిర్వహించిన కార్యక్రమం: కాంఫోర్డ్ పాఠశాలలో విద్యార్థులకు బాలల రక్షణ, గుడ్ టచ్ – బ్యాడ్ టచ్, ఆన్‌లైన్ భద్రత, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.



అపరిచితులతో మాట్లాడేటప్పుడు జాగ్రత్తలు పాటించడం, అనుమానాస్పద పరిస్థితుల్లో తల్లిదండ్రులు లేదా ఉపాధ్యాయులకు వెంటనే తెలియజేయడం వంటి ముఖ్య సూచనలు అందించారు. అలాగే విద్యార్థులు అత్యవసర పరిస్థితుల్లో పోలీసులను ఎలా సంప్రదించాలి అనే విషయాన్ని వివరించారు.

మహిళల కోసం నిర్వహించిన కార్యక్రమం: తేనబండ ప్రాంతంలో మహిళలకు ప్రత్యేకంగా మహిళలపై జరుగుతున్న నేరాలు, వాటి నివారణ చర్యలు, చట్టపరమైన రక్షణలు మరియు వ్యక్తిగత భద్రతా సూచనలపై సవివరంగా అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఒంటరిగా ప్రయాణించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుమానాస్పద వ్యక్తులపై అప్రమత్తత, మరియు అత్యవసర పరిస్థితుల్లో స్పందించే విధానంపై మార్గదర్శకాలు ఇచ్చారు. ఈ సందర్భంగా శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడం, వినియోగ విధానం, ఎస్ ఓ ఎస్ ఫీచర్ ద్వారా తక్షణ సహాయం పొందే విధానం గురించి ప్రాక్టికల్‌గా వివరించారు. మహిళలు తమ పరిసర ప్రాంతాల్లో కూడా ఈ అవగాహనను విస్తరించి, ఇతర మహిళలు మరియు బాలికలకు తెలియజేయాలని సూచించారు.మహిళలు మరియు పిల్లల భద్రతకు చిత్తూరు జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని, ప్రజలు పోలీసుల సహకారంతో అప్రమత్తంగా ఉంటే నేరాలను తగ్గించవచ్చని అధికారులు తెలిపారు.

### ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు ఘనంగా

# సేవా కార్యక్రమాలతో ప్రత్యేకంగా నిర్వహణ

ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రపోతు చెంచు రామానాయుడు ఆధ్వర్యంలో నిర్వహించగాపార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారుఅనంతరం పేదలకు అన్నదానం నిర్వహించి, సేవా కార్యక్రమాలతో ముఖ్యమంత్రి పుట్టినరోజును ప్రత్యేకంగా జరుపుకున్నారు. మండల అధ్యక్షుడు చెంచు రామానాయుడు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న దూరదృష్టి గల నాయకుడని కొనియాడారు. ఐటీ రంగం అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, రైతు సంక్షేమం వంటి అనేక రంగాల్లో ఆయన తీసుకున్న నిర్ణయాలు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాయని తెలిపారు. అంతేకాకుండా, అమరావతి రాజధాని నిర్మాణానికి శ్రీకారం చుట్టిన "అమరావతి సృష్టికర్త"గా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందని పేర్కొన్నారు. మామిళ్ళపల్లి సుధాకర్ నాయుడు మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు పరిపాలనలో




పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తున్నారని అన్నారు. ఆధునిక సదుపాయాలతో అంతర్జాతీయ స్థాయిలో రాజధాని అమరావతిని అభివృద్ధి చేయాలన్న ఆయన దూరదృష్టి ప్రశంసనీయమని తెలిపారు. మాజీ గ్రంథాలయ శాఖ చైర్మన్ తుమ్మల కన్నయ్య నాయుడు మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని, సంక్షేమం మరియు అభివృద్ధి రెండింటినీ సమతౌల్యంగా తీసుకెళ్తున్నారని అన్నారు. అమరావతి నిర్మాణం ద్వారా భవిష్యత్ తరాలకు ఒక ఆధునిక నగరాన్ని అందించాలన్న సంకల్పం ఆయనదేనని చెప్పారు. సింగల్ విండో చైర్మన్ వేంపల్లి సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ, రైతు సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తూ రైతుల జీవితాల్లో మార్పు తీసుకువస్తున్నారని కొనియాడారు. గ్రామీణాభివృద్ధి, మౌలిక వసతుల పెంపు వంటి అంశాల్లో ఆయన చూపుతున్న చొరవ ప్రశంసనీయమని అన్నారు. అమరావతి అభివృద్ధి ద్వారా రాష్ట్రానికి కొత్త గుర్తింపు తీసుకువచ్చిన నాయకుడు చంద్రబాబు నాయుడేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ప్రగతికి పర్యాయపదం చంద్రబాబు!

## -డా.యం.ఉమేష్ రావు,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, బిసి విభాగం

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

భావితరాలకు భరోసా,అమరావతి సృష్టికర్త, గత ఐదు దశాబ్దాలుగా తెలుగు వారి అభ్యున్నతికి నిరంతరం శ్రమిస్తున్న నిత్య కృషీవలుడు అయిన మన చంద్రబాబు ప్రగతికి పర్యాయపదంగా ప్రపంచ కీర్తి గడించారని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు కొనియాడారు.గడచిన నాలుగు దశాబ్దాలుగా విజనరీ లీడర్ గా, విశ్రమించని యోధుడు సీఎం చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీ సరస్వతీ బాయి పురపాలక ఉన్నత పాఠశాలలో పదవతరగతి చదువుచున్న విద్యార్థులకు ఉపయోగపడే విధంగా అట్లాస్ పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 38,000 పాఠశాలలు నిర్మించి 1.6 లక్షల ఉపాధ్యాయులను నియమించి విద్యా వ్యవస్థను పటిష్టం చేసిన ఘనుడు,ఆడపిల్లల చదువు ఆగకూడదనే సంకల్పంతో బడికి వెళ్ళే విద్యార్థినులకు 3 లక్షల సైకిళ్ళు ఇచ్చి వారిని ఎంతగానో ప్రోత్సహించిన మహనీయుడు చంద్రబాబు అని కొనియాడారు. ఇంజనీరింగ్ కాలేజీల సంఖ్యను 28 నుంచి 225 కి పెంచి,ఫీజును రూ.60 వేల నుంచి రూ.29 వేలకి తగ్గించి, దిగువ మధ్యతరగతి విద్యార్థులకు సాంకేతిక విద్యను



చేరువ చేసిన మహనీయుడు,ఇంజనీరింగ్ సీట్ల సంఖ్యను 10,455 నుంచి 62,750 కి పెంచి, వాటి భర్తీకి ఆన్ లైన్ విధానం ప్రవేశపెట్టి, ఇంజనీరింగ్ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దిన దార్శనికుడు మన సిబియన్ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులు మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి యం.సుబ్బయ్య,మాజీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు,బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు,తంగేళ్ళ పాలెం పిఏసియస్ చైర్మన్ బీమాల భాస్కర్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్,నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు మణి,తిరుపతి పార్లమెంటు నాయకులు సయ్యద్ చాంద్ బాషా,నూర్ మొహమ్మద్,గాజుల భగత్,సులేమాన్, ప్రధానోపాధ్యాయులు బృందమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో కలిసి ఏపీ సీఎం జన్మదిన వేడుకల్లో పాల్గొన్న రెడ్డి వారి గురువారెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి శ్రీ కాళహస్తి.

సోమవారం నవ్యాంధ్ర నిర్మాత అమరావతి సృష్టికర్త సైబరాబాద్ నిర్మాణ కర్త దార్శనికుడు ఒక స్ఫూర్తిదాత అయిన దైవ సమానులైన జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు .76వ జన్మదిన సందర్భంగా శ్రీకాళహస్తిలోని గ్రేడ్ వన్ గ్రంథాలయం నందు ఉమ్మడి చిత్తూరు జిల్లాగ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి వారికి శుభాకాంక్షలు తెలిపి విద్యార్థినీ విద్యార్థులకు తెలుగు నిఘంటువు పెద్ద బాలశిక్ష పుస్తకాలను ముఖ్యమంత్రి .జన్మదిన సందర్భంగా నాయకులతో కలిసి అందజేసిన ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డివారి గురవారెడ్డి ఆ సందర్భంగా గురువారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు . 76 సంవత్సరాల వయసులో కూడా పేద ప్రజల సంక్షేమ అభివృద్ధి కొరకు రాష్ట్ర అభివృద్ధి కొరకు తెలుగు ప్రజల అభ్యున్నత కొరకు నిరంతరం పనిచేస్తూ ఉంటారని రాష్ట్రంలో ముఖ్యమంత్రి పేద ప్రజల కోసం అన్నం పెట్టడం కోసం రాష్ట్రంలో అన్న క్యాంటీన్లను తీసుకొస్తే మరి దాన్ని స్ఫూర్తిగా తీసుకున్నటువంటి వారి సతీమణి భువనేశ్వరఅమ్మగారు చంద్రబాబు నాయుడు .జన్మదిన సందర్భంగా ఒక్కరోజు అన్నా క్యాంటీన్ల ఖర్చు మొత్తాన్ని 76 లక్షల రూపాయలను విరాళంగా అందజేయడం అదే అన్న క్యాంటీన్లోనే పేద ప్రజల మధ్య పుట్టినరోజు రోజు నాడు గడిపి వారితో కలిపి భోజనం



చేసేటటువంటి పేద ప్రజల అభివృద్ధి కోసం పాటుపడే నాయకుడు నారా చంద్రబాబునాయుడు . అనే విషయాన్ని ఈరోజు తెలియపరుస్తున్నా మన్నారు మరి భవిష్యత్ తరాల వారి కోసం నారా చంద్రబాబునాయుడు . నిరంతరం యువతకు మార్గదర్శకంగా ఉండి కష్టపడి పని చేస్తూ సంపద సృష్టించి ఆ సంపదను మన భవిష్యత్ తరాల కోసం ఖర్చు పెట్టేటటువంటి దూరదృష్టి కలిగినటువంటి నాయకుడు నారా చంద్రబాబునాయుడు . అన్నారు అటువంటి నారా చంద్రబాబునాయుడు .జన్మదిన సందర్భంగా ఈరోజు మీ అందరి సమక్షంలో సంబరాలు నిర్వహించి వారికి శుభాకాంక్షలు తెలపడం వారు దేవదేవుడు వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు శ్రీకాళహస్తిస్తున్న జ్ఞాన ప్రసూనాంబ దీవెనలు వారికి ఉండి ఆయురారోగ్యాలతో వారు ఉండాలని మనసారా కోరుకుంటున్నాం అన్నారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డి వారి గురవారెడ్డి తోపాటు రాష్ట్ర మాజీ కార్యదర్శి గాలి చలపతి నాయుడు క్లస్టర్ ఇంచార్జ్ పేట బాలాజీ రెడ్డి రాష్ట్ర యువత సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రతాపరెడ్డి మాజీ సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి పార్లమెంటు యువత అధికార ప్రతినిధి చెన్ను రాగవులు యాదవ్ పార్టీ నాయకులు మురళి ఆర్ముగం మోహన్ కృష్ణ గ్రంథాలయ సిబ్బంది పెద్ద ఎత్తున విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర భవిష్యత్తు కోసం బాబు నిండు నూరేళ్లు జీవించాలి : ఎస్ సి వి నాయుడు

ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్



శ్రీకాళహస్తి లో ఎస్ సి వి నాయుడు స్వగృహం లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. సీఎం చంద్రబాబు నాయుడు చిత్రపటాన్ని ఏర్పాటు చేసి మాజీ శాసనసభ్యులు ఎస్ సి వి నాయుడు సారథ్యంలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి, జన్మదిన కేకును ఎస్ సి వి నాయుడు కట్ చేసి నాయకులు కార్యకర్తలకు పంపిణీ చేశారు. చంద్రబాబు నాయుడు నాయకత్వం వర్ధిల్లాలి, టిడిపి జిందాబాద్, మంత్రి నారా లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఎస్ సి వి నాయుడు మాట్లాడుతూ ప్రపంచంలోనే విజన్ కలిగిన నాయకుడు చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. ఏపీని అక్షర క్రమంలోనే కాకుండా అభివృద్ధి పదంలో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిరంతర శ్రామికుడిగా చేస్తున్న కృషి ఎనలేనిదని, రాష్ట్ర అభ్యున్నతి కి, సమాజంలో పేదరికం నిర్మూలనకు చేపడుతున్న కార్యక్రమాలు చంద్రబాబు దార్శనీకత ను చాటుతున్నాయి అన్నారు. అలాంటి మహా నాయకుడు రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం నూరు నిండేళ్లు సంపూర్ణ ఆయురారోగ్యాలతో జీవించాలని శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుని ఆశీస్సులతో పాటు జీసస్, అల్లా సకల దేవతల దీవెనలు లభించాలని ఎస్ సి వి నాయుడు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 500 రూపాయల రాహు కేతుపూజల రద్దు చర్యను వెనక్కి తీసుకున్న ఈవో

ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్



శ్రీకాళహస్తి దేవస్థానంలో జరిగే 500 రూపాయల రాహు కేతు పూజలు రద్దు నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నట్లు దేవస్థానం ఈవో బి కే వెంకటేశులు తెలిపారు. ఈవో మాట్లాడుతూ శ్రీకాళహస్తి దేవస్థానం లో 16/04/2026 న జరిగిన ధర్మకర్తల మండలి సమావేశము లో రూ.500/- ల రాహు కేతు పూజ ధర పెంపుదల విషయమై వెండి ధర పెరుగుదల మరియు నిర్వహణ వ్యయం పెరిగిన దృష్ట్యా రూ.500/- ల రాహు కేతు పూజ ధరను రూ.750/- లకు పెంపుదల చేయుటకు శ్రీకాళహస్తి ధర్మకర్తల మండలి వారు నిర్ణయం తీసుకున్నారు.కాని ఇటీవల రూ.500/- ల రాహు కేతు పూజ ధర పెంపుదలపై వివిధ రకాలుగా వచ్చిన అభ్యర్థనల మేరకు శ్రీకాళహస్తి దేవస్థానం ధర్మకర్తల మండలి వారు రూ.500/- ల రాహు కేతు పూజ ధర పెంపుదలపై పునః సమీక్షించి రూ.500/- ల రాహు కేతు పూజ ధరను కొనసాగించాలని తెలిపారు.

# ఆర్ సి పురంలో వైభవంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

### 1000 మందికి అన్న ప్రసాదాల వితరణ.

ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రాపురం



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను టిడిపి నాయకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. సోమవారం, అనుపల్లె, రామచంద్రాపురం ప్రధాన కూడలి వద్ద , మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బాణాసంచాల పేల్చి, భారీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పలువురికి స్వీట్లు, పంపిణీ చేశారు. అనంతరం వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేకల తిరుమలరెడ్డి, ఎంఎస్ ఎం ఈ రాష్ట్ర డైరెక్టర్ ఎం చిన్నబాబు, మాజీ ఎంపీపీలు డి బిందు మాధవి, టి కేశవుల నాయుడు, టిడిపి మాజీ అధ్యక్షులు ఈ ఉమాపతి నాయుడు, నీలకంఠ చౌదరి, కోరా హరిప్రసాద్, కే నరసింహారెడ్డి, నాయకులు మధుసూదన్ రెడ్డి, మురళి నాయుడు, సివి ప్రసాద్, విజయ్ కుమార్ రెడ్డి, ముద్దు కృష్ణారెడ్డి, సి రవికుమార్, ఎం చిరంజీవి, పి సురేష్ నాయుడు, మున్నార్ సాహెబ్, పంతల వెంకటేష్ నాయుడు, సుగుణమ్మ, గిరిధర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# జల సంరక్షణ అందరి బాధ్యత

ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు



మండలం లోని దిగువ సాంబయ్య పాళెం ఫౌండేషన్ స్కూల్ లో విద్యాశాఖ నిర్వహిస్తున్న జల పక్వాడ కార్యక్రమం లో భాగంగా విద్యార్థులు ,ఉపాధ్యాయులు కయ్యూరు బాలసుబ్రమణ్యం సహకారం తో నీటి సంరక్షణ పోస్టర్ ని తయారు చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా బాలు మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు నీటి పొదుపు మరియు చెట్లు నాటడం పై అవగాహన కల్గించాలని, వర్షపునీరు భూగర్భ జలాలుగా మారడంలో ఇంకుడు గుంతలు ప్రాముఖ్యతను వివరించాలని , వృధా నీటిని అరికట్టాలని సూచించారు. అనంతరం విద్యార్థులు తాము తయారు చేసిన జల సంరక్షణ పోస్టర్ తో గ్రామంలో నీటిని సంరక్షించండి,చెట్లను కాపాడండి అంటూ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు.

# ఘనంగా శ్రీకాళహస్తిలో సీఎం జన్మదిన వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదినాన్ని పురస్కరించుకుని శ్రీకాళహస్తిలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జయచంద్ర నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు తొట్టంబేడు ప్రాంతంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. స్థానికంగా ఉన్న తొట్టంబేడు ఏరియా ఆసుపత్రుల్లో రోగులకు పాలు, పండ్లు, బిస్కెట్లు, పంపిణీ చేయడంతో పాటు అన్న క్యాంటీన్లలో ఉచిత భోజనాన్ని అందించారు. ఈ సందర్భంగా జయచంద్ర నాయుడు మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు పేదల భవిష్యత్తును మార్చే నాయకుడని కొనియాడారు. ఐటీ రంగం అభివృద్ధి నుంచి అమరావతి నిర్మాణం వరకు ఆయన తీసుకున్న నిర్ణయాలు రాష్ట్రానికి దిశానిర్దేశం చేశాయని తెలిపారు. ప్రపంచ స్థాయిలో అమరావతికి గుర్తింపు తీసుకువచ్చిన దూరదృష్టి గల నాయకుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ యాదవ్, సూర్య ముదిరాజ్, మనీ యాదవ్, ఈశ్వరయ్య, నాగభూషణం, మాజీ ఎంపీటీసీ నాగరాజు, రమేష్ యాదవ్, ధనంజయులు, ముని తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు, మరియు ఆసుపత్రి సిబ్బంది డాక్టర్లు పాల్గొన్నారు.

# ధైర్యే స్పర్శ ప్రచార వాహనాలను ప్రారంభించిన డీఎస్పీ పార్థసారథి, సీఐ మల్లేష్ యాదవ్

ప్రజా భూమి ప్రతినిధి, కుప్పం

కుప్పం డీఎస్పీ కార్యాలయం వద్ద ధైర్యే స్పర్శ ప్రచార వాహనాలను ప్రారంభించిన డీఎస్పీ పార్థసారథి, రూరల్ సీఐ మల్లేష్ యాదవ్.. ఈ సందర్భంగా డీఎస్పీ పార్థసారథి మాట్లాడుతూ, జిల్లా ఎస్పీ ఆదేశాలతో మీ భద్రతే – మా బాధ్యత అనే కార్యక్రమంలో భాగంగా ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం..కడ పిడి సహకారంతో ధైర్యే స్పర్శ కార్యమాన్ని విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు 4 ప్రచార వాహనాలను నేడు ప్రారంభించడం జరిగింది.. గంజాయి, మహిళల పై లైంగిక దాడులు, బాల్య వివాహాలు, సైబర్ నేరాలు మరియు తదితర వాటి పై ప్రజలకు అవగాహన కపించడం జరుగుతుంది..కుప్పం సబ్ డివిజన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో ప్రచార వాహనాల ద్వారా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది..



# ప్రజాభూమి

## తిరుపతి,చిత్తూరు 10

మంగళవారం 21 ఏప్రిల్ 2026


## అమెరికాలో ప్రతిష్టాత్మక కార్యక్రమాల్లో ప్రసంగించేందుకు ప్రగతి సంస్థ డైరెక్టర్ కు ఆహ్వానం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



ప్రగతి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.వి. రమణ ని. సి ఆర్ వై అమెరికాలో నిర్వహించనున్న ఒక కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగింది. ప్రతిష్టాత్మక అంతర్జాతీయ కార్యక్రమాలకు గెస్ట్ స్పీకర్‌గా ఆహ్వానించింది.ఈ ఆహ్వానం మేరకు కె.వి రమణ .ఏప్రిల్--మే 2026 మధ్య న్యూయార్క్, హ్యూస్టన్, సియాటిల్, బే ఏరియా, సాన్ డియాగో నగరాల్లో జరిగే ఐదు ప్రధాన కార్యక్రమాల్లో పాల్గొని ప్రసంగించనున్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రముఖ నటుడు " విక్రాంత్ మెస్సేయ్ " సహా పలువురు అంతర్జాతీయ ప్రముఖులు పాల్గొనడం ద్వారా బాలల హక్కుల అంశానికి ప్రపంచవ్యాప్తంగా ప్రాధాన్యం తీసుకురానున్నారు.ఈ సందర్భంగా కెవి రమణ . ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ మరియు గిరిజన పిల్లలతో ప్రగతి సంస్థ చేస్తున్న కార్యాచరణను వివరించనున్నారు. ముఖ్యంగా విద్యా ప్రముఖ్యత, బాలల రక్షణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్య వివాహాల నిర్మూలన, పాఠశాలలు, అంగన్వాడీలు, బాలల సంరక్షణ వ్యవస్థ బలోపేతం వంటి అంశాలపై తన అనుభవాలను పంచుకోనున్నారు.ఈ కార్యక్రమాల ద్వారా వెనుకబడిన వర్గాల పిల్లల హక్కులు, గౌరవప్రదమైన జీవనం, సమగ్ర అభివృద్ధిపై అంతర్జాతీయ స్థాయిలో అవగాహన పెంపొందించడం మరియు మద్దతు సమీకరించడం లక్ష్యంగా ఉంది. ఈ వేదికలో కెవి రమణ .పాల్గొనడం ప్రగతి సంస్థ చేస్తున్న సేవలకు అంతర్జాతీయ స్థాయిలో లభిస్తున్న గుర్తింపును ప్రతిబింబిస్తోంది.ప్రగతి సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో బాలల హక్కులు, విద్యాభివృద్ధి, మహిళా సాధికారత, గిరిజన హక్కులు మరియు సమాజ అభివృద్ధి రంగాల్లో నిరంతరం కృషి చేస్తూ గ్రామీణ ప్రాంతాల్లో స్థిరమైన మార్పులను తీసుకువస్తోంది. ఈ సువర్ణావకాశం తనకు రావడంలో క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న ప్రగతి సంస్థ సిబ్బంది కృషి ఎంతగానో ఉందని కెవి రమణ అన్నారు. కెవి రమణ ఏప్రిల్ 22, 2026న అమెరికా పర్యటనకు బయలుదేరి, ఏప్రిల్ 24న న్యూయార్క్‌లో మొదటి కార్యక్రమంలో పాల్గొని, మే 3, 2026న సాన్ డియాగోలో జరిగే చివరి కార్యక్రమంతో తన పర్యటనను ముగించనున్నారు. ఈ ఆహ్వానం ప్రగతి సంస్థకు గర్వకారణం కావడంతో పాటు, సంస్థ చేస్తున్న సేవలకు అంతర్జాతీయ స్థాయిలో లభిస్తున్న గుర్తింపుకు నిదర్శనంగా నిలుస్తోంది.

## పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన సీఎంచంద్రబాబు నాయుడు

### - సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదినాన్ని మండల కేంద్రమైన నారాయణవనం లోని అంబేద్కర్ జంక్షన్ వద్ద సోమవారం సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, జిల్లా జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు, నారాయణవనం జడ్పిటిసి కోనేటి సుమన్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం 8:30 గంటలకు ఎమ్మెల్యే ఆదిమూలం ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న చంద్రబాబు నాయుడు శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో నిండు నూరేళ్లూ ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని కోరారు. అనంతరంఎమ్మెల్యే కేక్ కట్ చేసి చాక్లెట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఒకరికొకరు స్వీట్లు, చాక్లెట్లు పంచుకుని జై చంద్రబాబు.. జై జై చంద్రబాబు అంటూ నినాదాలతో హోరెత్తించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా జడ్పీ ఫైనాన్స్ కమిటీ మెంబర్, నారాయణవనం జడ్పీటీసీ కోనేటి సుమన్ కుమార్, మాజీ నెడ్ క్యాప్ ఛైర్మన్ ఆర్.డి. ఏకాంబరం , మాజీ వైస్ ఎంపీపీ సుబ్రహ్మణ్యం, టిడిపినేతలు మాణిక్యం రెడ్డి, బాలమురుగన్, గాండ్ల గోవింద శెట్టి, ఊరప్ప, మునయ్యలతో పాటు మాజీ సర్పంచులు, సుమారు 300 మందికి పైగా తెలుగుదేశం, కూటమి పార్టీల కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 301 అర్జీలు

### ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పి జి ఆర్ ఎస్ ) కు వచ్చిన అర్జీదారుల సమస్యలపై సకాలంలో పరిష్కారం చూపాలి : డి.ఆర్.ఓ నరసింహులు



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.



ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని డి.ఆర్.ఓ నరసింహులు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో డి.ఆర్.ఓ అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీ ఏర్పాటుతో, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు త్రాగునీటి సౌకర్యం, మెడికల్ క్యాంప్, గ్రామాల నుండి వచ్చు అర్జీదారులకు టి సరఫరా తదితర సౌకర్యాలను కల్పించి వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా పీ జి ఆర్ ఎస్ లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఎ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు. పీ జి ఆర్ ఎస్ లో వచ్చు అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్పెషల్ డిప్యూటీ కల్లెక్టర్లు శివశంకర్ నాయక్, రోజ్ మాండ్, అనురాధ డిప్యూటీ కలెక్టర్ గీతాంజలి లతో కలసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో సిబ్బంది రసీదులు అందించారు. శాఖల వారీగా అర్జీల వివరాలు: రెవెన్యూ- 176, పోలీస్ శాఖ- 23, గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీ-20, ఏపీ రెసిడెన్షియల్ విద్యాసంస్థలు- 10, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ -10, పంచాయతీ రాజ్- 9, పబ్లిక్ హెల్త్ -5, పాఠశాల విద్యా శాఖ -5, విద్యుత్ శాఖ- 4, రిజిస్ట్రేషన్ శాఖ- 3, రూరల్ డెవలప్మెంట్ -3, గనులు మరియు భూగర్భ జలాల శాఖ- 2, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్- 2, తుడా -2, జల వనరుల శాఖ -1 , సివిల్ సప్లైస్- 1, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్- 1, వ్యవసాయ శాఖ-1, ఐ సి డి ఎస్ -1, కోపరేటివ్ సొసైటీస్- 1, ఏపీ టౌన్షిప్ మరియు ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్- 1, ఏపీ ఎస్.సి కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్- 1, సెకండరీ హెల్త్ -1, ఏపీఐసీసీ -1, రవాణా శాఖ- 1 మొత్తం 301 అర్జీలు రావడం జరిగిందని, సంబంధిత అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను డి.ఆర్.ఓ ఆదేశించారు.

## ప్రజల సమస్యలకు పరిష్కార వేదికగా "పబ్లిక్ గ్రీవిన్స్ రిడ్రెస్సల్

### ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి-ఎస్పి తూషార్ డూడీ

ప్రజా భూమి ప్రతినిధి, చిత్తూరు



సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో 46 ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్.పి తుషార్ డూడి, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్.పి తుషార్ డూడి, ఐపీఎస్ ఆదేశించారు. "ప్రజలు తమ సమస్యలపై న్యాయం పొందేలా నిబద్ధతతో పని చేయాలి".జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు, నేరుగా ఎస్.పి ని అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ మరియు అడ్మిన్ ఇంచార్జ్ ఎస్.ఆర్.రాజశేఖర రాజు ని మరియు చిత్తూరు సబ్-డివిజన్ డి.ఎస్పీవెంకట నారాయణ ని కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. "ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేయడమే మా లక్ష్యం" అని అన్నారు. ఈ ఫిర్యాదులపై తక్షణ చర్య తీసుకొని ప్రజలు న్యాయం పొందేలా చూడాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. "పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరించాల్సిన బాధ్యత ఉంది,"లి అని ఎస్.పి మరోసారి గుర్తు చేశారు.

**మొత్తం 46 ఫిర్యాదులు అందాయి, వాటి వివరాలు...**

చీటింగ్ -- 2, సైబర్ క్రైమ్ -- 1, కుటుంబ తగాదాలు -- 6, వేధింపులు -- 4, సోషల్ మీడియా వేదింపులు -- 3, భూ తగాదాలు -- 13, డబ్బు తగాదాలు -- 8, చిన్న గొడవలు -- 1, పోలీసు సేవలు -- 3, బెదిరింపులు - 3, ఆస్తి తగాదాలు -- 2.

## గర్భవతులకు శ్రీమంతాలు ఏర్పాటు చేయడం అభినందనీయం

### నాలుగు అంగన్వాడీ కేంద్రాలకు ఎంవి రావు ఫౌండేషన్ అందజేసిన విద్యా సామాగ్రిని పంపిణీ చేసిన ఐసిడిఎస్ సిడిపిఓ.

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,



అంగన్వాడీ కేంద్రాల్లోని గర్భవతులకు శ్రీమంతాలు చేస్తామని, కిశోర బాలికలకు అవసరమైన పౌష్టికాహారం అందజేస్తామని ఎం వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ హామీ ఇవ్వడం పట్ల కోట ఐసిడిఎస్ సిడిపిఓ ముని కుమారి హర్షం వ్యక్తం చేశారు. కోట ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని చెందోడు పంచాయతీలో ఉన్న నాలుగు అంగన్వాడీ కేంద్రాలలో విద్యను అభ్యసిస్తున్న చిన్నారులకు అవసరమైన చాపలు, పలకలు, ఈ వేసవిలో దాహార్తిని తీర్చేందుకు అవసరమైన వాటర్ బాటిల్స్ తదితర విద్యా సామాగ్రిని కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన ఎం.వి. రావు ఫౌండేషన్ చైర్మన్, వారి ఫౌండేషన్ 18 వ వార్షికోత్సవం సందర్భంగా పంపిణీ చేశారు, వీటిని కోట ఐసిడిఎస్ సి డి పి ఓ మునికుమారి చందోడు పంచాయతీ పరిధిలోని ఎన్టీఆర్ గిరిజన కాలనీ, చెందోడు దళితవాడ, చెందోడు వడ్డిపాలెం, చెందోడు నీలగిరి గిరిజన కాలనీ అంగన్వాడీ కేంద్రాల్లోని సిబ్బందికి, విద్యార్థులకు సోమవారం ముని కుమారి చేతుల మీదగా పంపిణీ చేశారు. ముందుగా స్వర్గీయ విద్యాప్రదాత ముప్పవరపు వెంకటేశ్వరరావు శ్రీమతి ఆదిలక్ష్మి చిత్రపటాలకు పూలమాలవేసి జ్యోతి ప్రజలవన చేశారు. అనంతరం విద్యాసామాగ్రి పంపిణీ చేయగా, తమ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని కిశోర బాలికలకు మే ఒకటి నుంచి పది వరకు ప్రత్యేక కార్యక్రమం ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఆ కార్యక్రమానికి అవసరమైన పోషకాహారం అందజేయాలని సిడిపిఓ కోరారు అదేవిధంగా ప్రాజెక్టులో ఎంతోమంది శ్రీమంతం చేసుకునేవారు ఉన్నవారికి సరైన ప్రోత్సాహం లేక శ్రీమంతాలు చేసుకోలేక ఉన్నారని వారికి శ్రీమంతాలు చేయాలని కోరారు. వెంటనే ఎంవి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలామోహన్ కృష్ణ మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ద్వారా గర్భవతులకు శ్రీమంతాలు, కిశోర బాలికలకు అవసరమైన పౌష్టికాహారం పంపిణీ చేస్తామని లీలా మోహన్ కృష్ణ హామీ ఇచ్చారు. దీనికి ఐసిడిఎస్ సిడిపిఓ ముని కుమారి అంగనవాడి కేంద్రాలకు చెందిన వర్కర్లు అభినందనలు తెలిపారు. నాలుగు అంగనవాడి కేంద్రాలకు అవసరమైన విద్యా సామాగ్రి పంపిణీ చేసిన ఈ కార్యక్రమంలో ఎం వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ కార్యదర్శి ఎం విజయలక్ష్మి సిడిపిఓ ముని కుమారి, అంగన్వాడీ కేంద్రాలకు చెందిన ఉపాధ్యాయులు రాజేశ్వరి, కోమల, భారతి మేరీ. మరియు నీలగిరి సంఘం గిరిజన కాలనీలోని మహిళలు గర్భవతులు కిశోర బాలికలు అంగనవాడి కేంద్రం ఆయాలు చిన్నారులు చెందోడు పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.

## ఐఐటి , నీట్ , ఒలంపియాడ్ ఫౌండేషన్ లో అగ్రగామిగా "శ్రీ గాయత్రి"

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,




గూడూరు పట్టణంలోని శ్రీ గాయత్రి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ఈ అభ్యాస్ అకాడమీ ఆధ్వర్యంలో గుంటూరు మెడికల్ కాలేజీ ఆడిటోరియం నందు రాష్ట్రస్థాయిలో అవార్డులు అందుకోవడంతో స్కూల్ నందు రాష్ట్ర స్థాయిలో అవార్డులు సాధించిన హుమేరా, అరవింద్ రెడ్డి ,నైనిక ,వర్ధన్ లకు అభినందన సభ నిర్వహించారు. అలాగే ఈ విద్యా సంవత్సరానికి సంబంధించిన ఐఐటి ,నీట్ ,ఒలంపియాడ్ ఫౌండేషన్ టాపర్స్ ని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిఎంసి మెంబర్ కోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శ్రీ గాయత్రి స్కూల్ విద్యార్థులకి స్కూలు స్థాయి నుంచే ఐఐటి ,నీట్, ఒలంపియాడ్ ఫౌండేషన్ కి అద్భుతమైన కోచింగ్ ఇవ్వడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఫారెస్ట్ ఆఫీసర్ మాకాని వెంకటేశ్వర్లు, బెస్ట్ టీచర్ అవార్డీ రాధయ్య, స్కూల్ కరస్పాండెంట్ శివకుమార్ రెడ్డి , ఉపాధ్యాయులు సుప్రజ ,రేవంతి ,ధనశ్రీ ,యామిని హరిత, నాసిర , మస్తాన్ బి, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో పోషణ పగవాడా కార్యక్రమం



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు, పోషణ పక్వాడా కార్యక్రమంలో భాగం గా ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా 9వ తేదీ నుండి 23వ తేదీ వరకు ప్రతి అంగన్వాడి కేంద్రం నందు నిర్వహించ బడతాయి. ఈ కార్యక్రమంలో భాగంగా గూడూరు ప్రాజెక్టు పరిధిలోని అశోక్ నగర్ సెక్టార్ నందలి జనార్ధన రెడ్డి కాలనీ అంగన్వాడి కేంద్రం నందు తల్లులను సమావేశపరిచి నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సిడిపిఓ మహబూబి పోషణపై చర్చించారు. గర్భధారణ సమయంలో ఆహారం మరియు సంరక్షణ గర్భిణీ పరీక్షల ప్రాముఖ్యత గర్భధారణ సమయంలో సరైన బరువు పెరుగుదల బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాల ప్రాముఖ్యత సరైన వయసులో అనుబంధ ఆహారం ప్రారంభించడం మొదలైన వాటి మీద సూచనలు ఇచ్చారు. అనంతరం ఏ సి డి పి ఓ శారదాంబ మాట్లాడుతూ పిల్లలకు జంక్ ఫుడ్ మరియు ప్యాకేజీ ఆహార పదార్థాలు తినిపించకూడదని వాటి వల్ల తలెత్తే సమస్యలను వాళ్లకి వివరించారు అంతే కాకుండా మన సాంప్రదాయం వంటలను పిల్లలకు అలవాటు చేయాలని చెప్పారు. సూపర్వైజర్ ఆర్. సుజన మాట్లాడుతూ పిల్లలకు ఆహారం పెట్టేటప్పుడు సెల్ ఫోన్లు టీవీలు చూపిస్తూ వాళ్లకి అలవాటు చేయకూడదని మంచి అలవాట్లు అంటే వాళ్ళని తిప్పుతూ ఆ పిల్లలకి బొమ్మలు చూపిస్తూ కథలు చెబుతూ అదేవిధంగా చందమామను చూపిస్తూ తినిపించాలని చెప్పడం జరిగింది. అదేవిధంగా ఇప్పుడు పిల్లలకి బంధుత్వాలు అంటే తెలియకుండా పోతున్నాయి. బంధాలు అనుబంధాల గురించి కూడా పిల్లలకి తెలియజేస్తూ వాళ్ల మధ్య పెరిగేలా ప్రోత్సహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు రాధ, ఆరీఫా, రమాదేవి పాల్గొన్నారు.

## ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికకు 27వినతులు

### అదనపు కమిషనర్ శారదా దేవి

ప్రజాభూమి తిరుపతి 20:



నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 27 వినతులు వచ్చాయని అదనపు కమిషనర్ శారదా దేవి తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాల యంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయంకు నేరుగా వచ్చి 23మంది వినతులు సమర్పించగా, 4 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా మధురా నగర్, రాఘవేంద్ర నగర్ లోని వాకర్స్ వే పై జరుగుతున్న అందికారిక నిర్మాణాలను తొలగించాలని, ఆటో నగర్ లోని అంబేద్కర్ కాలనిలో నూతన కాలువ నిర్మించాలని, ఎమ్మార్ పల్లి వినాయక స్వామి గుడి వద్ద ఆక్రమణలు తొలగించలని, ఇందిరా మైదానం వద్ద ఇంకా టెంకాయల బండి తొలగించలేదని, న్యూ ఇందిరా నగర్ నందు త్రాగునీరు సరిగా రావడం లేదని, ఎల్. ఆర్. ఎస్ అప్రూవల్ చేయాలని, కోటకొమ్మల వీధిలోని అన్నమయ్య హోటల్ వలన ఇబ్బందిగా ఉంది పరిష్కరించాలని, డిఫెన్స్ కాలనిలో హోమ్ స్టే వారు చెత్త వేయడంతో అపరిశుభ్రంగా ఉంది పరిష్కరించాలని కోరారు. ఆయా విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపీ ఖాన్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు, ఏసీపీ లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

## పేదలకు వరం అన్నా క్యాంటీన్లు -ఎమ్మెల్యే సునీల్ కుమార్

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నూతన ఆలోచనలతో రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేస్తున్నారని అన్నా క్యాంటీన్లు ఏర్పాటుతో పేద ప్రజలు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని భగవంతుని కోరుకుంటున్నామని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెల్లడించారు .ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పుట్టినరోజు సందర్భంగా గూడూరు పట్టణంలోని అన్నా క్యాంటీన్ లో ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ మరియు టిడిపి నాయకులు భోజనం చేశారు వచ్చిన పేదవారితో ఆహార రుచి శుభ్రతపై అడిగి తెలుసుకున్నారు తోపుడుబండ్ల వ్యాపారస్తులకు గొడుగులను అందజేశారు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న క్యాంటీన్లలో ఈరోజు చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి భోజనానికి అయ్యే ఖర్చును అందజేశారని తెలిపారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వినూత్న ఆలోచనలతో జన్మభూమి డైలీ యువర్ సీఎం ఇలా అనేక కార్యక్రమాలు తీసుకువచ్చారని గుర్తు చేశారు ఆయన పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆయన ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో ,కమిషనర్ వెంకటేశ్వర్లు,ఎంపీడీవో మధుసూదన్ ,కిరణ్ కుమార్,చెంచురామయ్య,శ్రీనివాసులు,రహీం ,హరి, పెంచలయ్య, వెంకటేష్ ,మట్టం శ్రావణి ,భారతి, శ్రీదేవి ,సుబ్బమ్మ ,తదితరులు పాల్గొన్నారు

## జిల్లా పోలీస్ పి.జి.ఆర్.ఎస్‌లో 94 వినతుల స్వీకరణ

### ఎస్పీ ఆధ్వర్యంలో వినతుల పరిశీలన

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



తిరుపతి జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు పాల్గొని ఫిర్యాదుదారుల వినతులను స్వీకరించారు. జిల్లా వ్యాప్తంగా వచ్చిన సుమారు 94 మంది ఫిర్యాదుదారుల సమస్యలను స్వయంగా విని, వెంటనే స్పందించారు. ప్రతి ఫిర్యాదుదారుతో వ్యక్తిగతంగా మాట్లాడి సమస్యలను శ్రద్ధగా పరిశీలించిన ఎస్పీ, అందిన ఫిర్యాదులను సంబంధిత అధికారులకు తక్షణమే పంపించారు. వాటిని ప్రాధాన్యతగా తీసుకుని త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారం కోసం అవసరమైన మార్గదర్శకాలను కూడా ఇచ్చారు. పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమం ద్వారా ఫిర్యాదుదారులకు శీఘ్ర న్యాయం అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు (పరిపాలన), శ్రీనివాస్ (క్రైమ్) పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ

గూడూరు, ప్రజా భూమి ప్రతినిధి,



ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు పారిశ్రామికవేత్తల సహకారంతో సైకిల్స్ అందజేస్తున్నామని ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు వెలిచిన వెంటనే ఇంటిలో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికి వారి తల్లి బ్యాంకు ఖాతాలో ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెల్లడించారు . గూడూరు నియోజకవర్గం కోట గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా జడ్పీ బాయ్స్ హై స్కూల్ లో సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఎమ్మెల్సీ బీద రవిచంద్ర హాజరయ్యారు స్థానిక నాయకులు ఎమ్మెల్యే మరియు ఎమ్మెల్సీకి ఘన స్వాగతం పలికారు విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ చేశారు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పేదవారి ఎక్కువగా చదువుతూ ఉంటారని వారికి ప్రోత్సహకంగా పారిశ్రామికవేత్తల సహకారంతో సైకిళ్లు అందిస్తున్నామని అన్నారు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు గెలిచిన వెంటనే తల్లుల ఖాతాలో నగదు జమ చేయడం జరిగిందని గత ప్రభుత్వం ఒక సంవత్సరం ఇస్తే మరో సంవత్సరం నిలిపివేసేదని గుర్తు చేశారు త్వరలోనే నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేస్తామని వెల్లడించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఇఓ సంపత్ కుమార్ ,నాయకులు మోహన్ రెడ్డి, జలీల్, సర్వోత్తమ్ రెడ్డి ,వినోద్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

జనరల్ 11

మంగళవారం 21 ఏప్రిల్ 2026

# అన్నదాతల ఆర్తనాదాలు కనబడడం లేదా ?

- నిరుద్యోగ భృతి కోసం నిరుద్యోగులఎదురుచూపులు
- హామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం
- ప్రజా సమస్యల పరిష్కార ధ్యేయమే వైకాపా లక్ష్యం : ప్రజా దర్బార్ లో ఎంపీ అవినాష్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల కూటమి ప్రభుత్వంలో రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక కుప్పకూలుతున్నారని , అరటి చీని రైతులకు పెట్టిన పెట్టుబడులు కూడా రాక అప్పుల పాలు అవుతున్నారని, నిరుద్యోగ భృతి కోసం నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టడం లో విఫలమైందని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. సోమవారం జగన్ క్యాంప్ కార్యాలయం లో ఆయన ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్నదాత ఆర్తనాదాలు ఎక్కువయ్యా యని, కూటమి ప్రభుత్వం రైతన్నను పట్టించుకో వడంలేదని, పండించిన పంటకు గిట్టుబాటు ధర కూడా ప్రభుత్వం కల్పించలేదని ఆయన అన్నారు. అరటి చీని రైతులు ధరలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అరటి రైతులు అరటికాయ లు తోటలోనే మాగిపోయి పెట్టిన పెట్టుబడులు కూడా రాక నష్టాలలో మునిగిపోతున్నారన్నారు. ప్రభుత్వం రైతులు పండించిన పంటకుగిట్టుబాటు ధర కల్పించడంలో విఫలమైందన్నారు. రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలు నత్తనడకన నడుస్తున్నాయన్నారు.కూటమి ప్రభుత్వం గద్దెనెక్కి 20నెల లు అయినా కూడా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. అంతకు ముందుగా పులివెం దులనియోజకవర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజ లు ఆయననుకలిసి వినతిపత్రాలను అందజేశారు. మరి కొంతమంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించారు. ఆయన వారి సమస్యలను సావాదా నంగా విని వారి సమస్యలను పరిష్కరింపజేసేం దుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికారులతో చరవాణిలో మాట్లాడి పరిష్కరింపజేశారు.

# పది దొంగ బైక్‌లు పట్టివేత... కిలాడీ దొంగ అరెస్ట్..

- జల్సాలకు అలవాటుపడి రాయలసీమ వ్యాప్తంగా చోరీలు..
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి



మదనపల్లె, ప్రజాభూమి ప్రతినిధి :- రాయలసీమ జిల్లాల్లో వరుస మోటార్ సైకిళ్ల దొంగతనాలకు పాల్పడుతూ పోలీసులకు సవాల్‌గా మారిన ఓ కిలాడీ దొంగను మదనపల్లె టూటౌన్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. నిందితుడి నుంచి సుమారు రూ. 4.61 లక్షల విలువైన 10 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. సోమవారం మదనపల్లి లోని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు. పోలీసుల వలలో చిక్కిందిలా.. మదనపల్లె డీఎస్పీ బి. పావని పర్యవేక్షణలో, టూటౌన్ సీఐ ఎస్. మహమ్మద్ రఫీ కి అందిన పక్కా సమాచారంతో.. ఎస్ఐ వి. నాగేశ్వరరావు తమ సిబ్బందితో కలిసి ఆదివారం సాయంత్రం స్థానిక చౌడేశ్వరి గుడి వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో చౌడేశ్వరి కళ్యాణ మండపం వైపు నుంచి హోండా యూనికార్న్ బైక్‌పై వచ్చిన ఓ వ్యక్తి పోలీసులను చూసి పారిపోయేందుకు యత్నించాడు. అప్రమత్తమైన సిబ్బంది అతన్ని వెంబడించి పట్టుకున్నారు. విచారణలో అతను అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లెకు చెందిన ఆటో డ్రైవర్ కుప్పం మల్లికార్జున (40) గా తేలింది. బస్టాండ్లు, ఆసుపత్రులే టార్గెట్.. జల్సాలు, పేకాట తదితర వ్యసనాలకు బానిసైన మల్లికార్జున.. సులువుగా డబ్బు సంపాదించాలనే ఆశతో 2022 నుంచి కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు తదితర జిల్లాల్లో బైక్‌ల చోరీలకు పాల్పడుతున్నాడు. ముఖ్యంగా ఆర్టీసీ బస్టాండ్లు, ఆసుపత్రులు, సచివాలయాల వద్ద పార్క్ చేసిన ద్విచక్ర వాహనాల తాళాలు విరగ్గొట్టి దొంగిలించడం ఇతని తీరు. దొంగిలించిన బైక్‌లను ముందుగా లక్కిరెడ్డిపల్లె పరిసరాల్లో దాచి, ఆ తర్వాత మదనపల్లెలోని వైఎస్ఆర్ కాలనీ, జీనత్ ఫంక్షన్ హాల్ వెనుక ఉన్న ఒక పాడుబడిన గదికి తరలించేవాడు. వీటికి సరైన పత్రాలు లేకపోవడంతో స్థానికంగా విక్రయించడం కష్టమని భావించి, బెంగళూరులో అమ్మేందుకు ప్రణాళిక వేస్తుండగా పోలీసులకు చిక్కాడు. 10 ద్విచక్ర వాహనాల స్వాధీనం..పట్టుబడిన సమయంలో అతని వద్ద ఉన్న బైక్‌తో పాటు, దాచి ఉంచిన మరో 9 బైక్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మదనపల్లె టూటౌన్, మదనపల్లె రూరల్, పుంగనూరు, తిరుపతి ఈస్ట్, కదిరి టౌన్ తదితర పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన కేసులకు సంబంధించిన వాహనాలుగా వీటిని గుర్తించారు.

# 22-ఎ భూ సమస్యలకు చెక్... రైతులకు, ప్రజలకు ఊరట!

**ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న భూ వివాదాలకు పరిష్కారం -- పత్రాల పంపిణీ**

**రైతులకు, ప్రజలకు పారదర్శక సేవలే లక్ష్యం -జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**

ప్రజాభూమి బ్యూరో మదనపల్లి



అన్నమయ్య జిల్లాలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న 22–ఏ భూ సమస్యలకు జిల్లా యంత్రాంగం వేగంగా పరిష్కారం చూపుతోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు చేపట్టిన ప్రత్యేక చర్యల ఫలితంగా, మదనపల్లి సబ్ డివిజన్ పరిధిలో ఏళ్లుగా పరిష్కారం కాని 22–ఎ సంబంధిత సమస్యలను పరిష్కరించి, సంబంధిత రైతులకు, ప్రజలకు 22–ఏ భూ సమస్య పరిష్కరించిన ప్రొసీడింగ్లను మంజూరు చేసినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని పి.జి.ఆర్.ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో, 22–ఎ భూ సమస్యలు పరిష్కరించిన పది మంది రైతులకు, ప్రజలకు జిల్లా జాయింట్ కలెక్టర్ స్వయంగా మంజూరు చేసిన పత్రాలను అందజేశారు. గత అనేక సంవత్సరాలుగా సర్వే నంబర్ సవరణలు, కొత్త సర్వే నంబర్ల చేర్పులు, అడంగల్ వివరాల సరిదిద్దడం వంటి సమస్యలతో కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న రైతులకు ఈ చర్యల ద్వారా ఊరట లభించింది. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... మదనపల్లి సబ్ డివిజన్ పరిధిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత పాత రికార్డులు, దస్త్రాలను సమగ్రంగా పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించామని తెలిపారు. ముఖ్యంగా మూడు నుంచి ఐదు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని త్వరితగతిన పరిష్కారం కల్పించేందుకు రెవెన్యూ యంత్రాంగం కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. భూమి రికార్డులు సరిగ్గా ఉండటం రైతులకు అత్యంత కీలకమని, పంట రుణాలు, భూమి లావాదేవీలు మరియు ప్రభుత్వ పథకాల లబ్ధి పొందడంలో వెబ్‌ల్యాండ్ రికార్డులు ముఖ్య పాత్ర పోషిస్తాయని కలెక్టర్ వివరించారు. రికార్డుల్లో ఉన్న లోపాలను సరిచేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయడమే జిల్లా పరిపాలన ప్రధాన లక్ష్యమని తెలిపారు. మిగిలిన దరఖాస్తులను కూడా వేగవంతంగా పరిష్కరించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని, రెవెన్యూ శాఖ అధికారులు బాధ్యతతో పనిచేసి ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాలని జాయింట్ కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్ర భవిష్యత్తు కోసం బాబు నిండు నూరేళ్లు జీవించాలి:బృందమ్మ

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.



తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం ఏర్పేడు కూడలి వద్ద బృందమ్మ ఏర్పేడు మండలాధ్యక్షులు పేరం నాగరాజు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. సీఎం చంద్రబాబు నాయుడు చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి నాయకులకు, కార్యకర్తలకు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. పేరం నాగరాజు నాయుడు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నాయకత్వం వర్ధిల్లాలి, టిడిపి జిందాబాద్, మంత్రి నారా లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. బృందమ్మ మాట్లాడుతూ ప్రపంచంలోనే విజన్ కలిగిన నాయకుడు చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. ఏపీని అక్షర క్రమంలోనే కాకుండా అభివృద్ధి పదంలో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిరంతర శ్రామికుడిగా చేస్తున్న కృషి ఎనలేనిదని, రాష్ట్ర అభ్యున్నతికి, సమాజంలో పేదరికం నిర్మూలనకు చేపడుతున్న కార్యక్రమాలు చంద్రబాబు దార్శనీకత ను చాటుతున్నాయి అన్నారు. అలాంటి మహా నాయకుడు రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం నూరు నిండేళ్లు సంపూర్ణ ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మరణించిన ఉపాధ్యాయుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం



కేవీబీ పురం మండలంలోని కాళంగి ఎంపీపీఎస్ పాఠశాలలో సోమవారం నాడు ఎస్.జి.టి ఎం. దామోదరం సంతాప సభను ఉపాధ్యాయ లోకం ఘనంగా నిర్వహించింది. ఇటీవల ఆయన అనారోగ్యంతో అకాల మృతి చెందడం పట్ల తోటి ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.నివాళులు ఇవ్వటానికి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖాధికారి ఎంఈఓ 2 ఆర్ రవి కుమార్, క్లస్టర్ హెడ్ మాస్టర్ వెంకట కృష్ణయ్య , ఉపాధ్యాయ బృందాలు మరియు రవి చంద్ర హాజరై దామోదరం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయుడు దామోదరం చేసిన కృషిని, ఆయన క్రమశిక్షణను కొనియాడారు.తోటి ఉపాధ్యాయులతో ఆయనకున్న అనుబంధాన్ని క్లస్టర్ హెచ్.ఎం వెంకట కృష్ణయ్య గుర్తుచేసుకున్నారు.మండల విద్యాశాఖ తరపున మానవత్వాన్ని చాటుకుంటూ, దామోదరం సతీమణికి ఉపాధ్యాయులు సేకరించిన 76,000 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. కష్టసమయంలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు మరియు ఉపాధ్యాయ బృందాలు మరణించిన ఉపాధ్యాయుడి దామోదరం కుటుంబానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యాశాఖ వెంటనే స్పందించాలని ఆ యొక్క కుటుంబాన్ని ఆదుకోవాలని అలాగే ఆయన సతీమణికి విద్యా అర్హతను బట్టి ప్రభుత్వ శాఖలో ఏదేని పదవిని ఇచ్చే విధంగా కోరడం జరిగింది. కార్యక్రమంలో ఎం.పి.ఎస్ కాళంగి ప్రధానోపాధ్యాయులు ముని ప్రసాద్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని నిశ్శబ్ద ప్రార్థన ద్వారా నివాళులు అర్పించారు.

# చిన్న అడుగుల నుండి పెద్ద కలల దిశగా భవిష్యత్తుకు బాటలు వేస్తూ శ్రీ చైతన్య పాఠశాలలో చిన్నారుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్



స్థానిక శ్రీరామ్ నగర్ కాలనీలోని శ్రీ చైతన్య పాఠశాలలో ఈరోజు ప్రీ ప్రైమరీ మరియు ప్రైమరీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలను చాలా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి కీర్తి ప్రతిష్టలను జాతీయస్థాయిలో నిలబెట్టి రాష్ట్రపతి చేతుల మీదుగా కలంకారి హ్యాండ్ పెయింటింగ్ నందు నేషనల్ అవార్డును సంపాదించినటువంటి ఎం. విశ్వనాథ్ రెడ్డి మరియు స్థానిక ప్రజలకు అంకితభావంతో వైద్య సేవలు అందిస్తూ, వైద్యం వృత్తి మాత్రమే కాదు, అది ఒక సేవ అని ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ దినేష్ కుమార్ ముఖ్య అతిథులుగా విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఎ. రూపాదేవి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు మరియు విలువల ప్రాముఖ్యతను ప్రసంగించారు. విద్య అనేది కేవలం మార్కుల గురించి మాత్రమే కాదు, మంచి స్వభావం మరియు ఆత్మవిశ్వాసం పెంపొందించడానికి ఇది కీలక పాత్ర వహిస్తుందని తెలిపారు. విచ్చేసిన అతిధులు మాట్లాడుతూ తల్లిదండ్రులను, గురువులను మరియు తోటి వారందరినీ గౌరవిస్తూ అంకితభావంతో శ్రమిస్తే విజయం సాధ్యమవుతుందని, క్రమశిక్షణ మరియు పట్టుదల విజయవంతమైన జీవితాన్ని సాధించేందుకు మార్గాలు అని తెలియజేశారు. విద్యార్థులు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శన మరియు ప్రసంగాలతో విచ్చేసిన తల్లిదండ్రులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎ.జి.ఎం. సురేష్ మాట్లాడుతూ "గ్రాడ్యుయేషన్ డే అనేది ముగింపు కాదు, ప్రతి చిన్నారి ప్రకాశవంతమైన భవిష్యత్తుకు ఒక అందమైన ఆరంభం." అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లు బాలాజీ, లావణ్య, అమ్మాజీ, ఇన్చార్జులు కల్పన, వాసంతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రద్దగుంట గ్రామంలో పక్షవాతంతో 18 నెలల నుండి మంచానపడ్డ దిండు సుబ్రహ్మణ్యం.

**వీధన పడ్డ కుటుంబం, దాతల కోసం ఎదురుచూపు**

ప్రజా భూమి తిరుపతి 20



తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గండవరం రమేష్ రెడ్డి చొరవతో ఆర్థిక సాయం.తిరుపతి జిల్లా తడ మండలం గ్రద్దగుంట గ్రామంలో గత 18 నెలల నుండి పక్షవాతంతో మంచానపడ్డ దిండు సుబ్రహ్మణ్యం ను తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గండవరం రమేష్ రెడ్డి తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాల గురవం బాబు సహకారంతో దిండు సుబ్రహ్మణ్యం ఇంటికి వెళ్లి వాళ్ళ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. దిండు సుబ్రహ్మణ్యం కు మెరుగైన వైద్యం కోసం తిరుపతిలోని సిమ్స్ హాస్పిటల్ కు వెళ్లాలని అందుకుగాను కాంగ్రెస్ పార్టీ దిండు సుబ్రహ్మణ్యం కు అండగా ఉంటుందని, కంగన్ ఎనర్జిటిక్ వాటర్ 5 లీటర్ల క్యాన్ ప్రతిరోజు అందజేస్తామని, అధికారులతో మాట్లాడి పెన్షన్ వచ్చే విధంగా ఏర్పాటు చేస్తామని ధైర్యం చెప్పి, ఆర్థికంగా ఆదుకొన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా, తడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలో శ్రీరామ్ చినబాబు ఆద్వర్యంలో ఘనంగా సిఎం చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు



మదనపల్లి, ప్రజాభూమి ప్రతినిధి :- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76 వ జన్మదినోత్సవం సందర్భంగా సోమవారం అన్నమయ్య జిల్లా మదనపల్లె, దేవతా నగర్ నాలుగో నెంబర్ రోడ్డు చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలోని పిల్లలతో కలిసి కలిసి కేక్ కటింగ్ చేసి సీఎం చంద్రబాబు నాయుడు చేస్తున్న పథకాలను వివరించారు. భవిష్యత్తులో ఎలాంటి సహకారం కావాలన్నా నేను తప్పక చేయూతనిస్తానని భరోసా కల్పించిన తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చిన్న బాబు. తదుపరి సంస్థ అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జి వి ఎస్ బాబు సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ కవితా రాణి శ్రీరామ్ చిన్న బాబు సేవలను గుర్తించి సంస్థ జ్ఞాపిక మరియు విషయాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నడపబడుతున్న ముత్తు ఆంగ్ల మాధ్యమ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు చిన్నారులు పాల్గొన్నారు టీడీపీ నాయకులు మల్లికార్జున నాయుడు, దొరస్వామి నాయుడు, శ్రీనాథ్ రెడ్డి, అయూబ్, ముద్దుకృష్ణమ నాయుడు, చంద్రమోహన్, కొప్పాల వెంకటరమణ, 22వ వార్డు ప్రసాద్, ప్రభు, తెలుగు యువత నాయకులు మహబూబ్ ఖాన్ , శ్యామ్ నాయుడు, నాగరాణి, చంటి, బీజేపీ శ్రీకాంత్ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ప్రజా సమస్యల పరిష్కారానికి అన్నమయ్య పోలీసుల ప్రాధాన్యత: జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి

**ఫిర్యాదులపై అలసత్వం లేకుండా చట్టపరిధిలో తక్షణ న్యాయం అందించాలని, అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన ఎస్పీ**



మదనపల్లి, ప్రజాభూమి ప్రతినిధి :- అన్నమయ్య జిల్లా పోలీసు యంత్రాంగం ప్రజల సమస్యల పరిష్కారానికి ఎంతగానో ప్రాధాన్యత ఇస్తోంది. ఈ క్రమంలో, జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి సోమవారం నాడు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' (పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫిర్యాదులు అందిన వెంటనే, వాటిని ఆలస్యం చేయకుండా పరిష్కరించి, ప్రజలకు సత్వర న్యాయం అందించాలని ఆయన పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎస్పీ కి విన్నవించుకున్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను సావధానంగా ఆలకించారు. ప్రజా సేవలో అన్నమయ్య పోలీసులు నిరంతరం ముందుంటారని, ప్రజలు ధైర్యంగా తమ సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకురావాలని ఎస్పీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. పోలీసు యంత్రాంగం ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి నిరంతరం కృషి చేస్తోందని ఆయన తెలిపారు.

## వేవ్ గ్లో గ్రాండ్ లాంచ్ తిరుపతిలో సహజ సౌందర్య విప్లవానికి శ్రీకారం.

**ముఖ్య అతిథులుగా తిరునామలీ, రూపేష్ బాబు, విజయ్ కుమార్ హాజరు.**

ప్రజాభూమి తిరుపతి 20 :

ప్రకృతిలోని స్వచ్ఛమైన మూలికలతో, ఆధునిక సాంకేతికతను సమన్వయం చేసి రూపొందించిన సహజ సౌందర్య ఉత్పత్తుల బ్రాండ్ 'వేవ్ గ్లో' తిరుపతిలో ఘనంగా ప్రారంభం కానుంది. రాజ్ గ్రూప్స్ అధినేత, ప్రముఖ సామాజికవేత్త లయన్. జె.సి. డాక్టర్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ బ్రాండ్ వినియోగదారులకు అందుబాటులోకి రానుంది.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం ఏప్రిల్ 20 ఉదయం 8:30 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు, తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో వైభవంగా నిర్వహించబడింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరునామాలు, రూపేష్ బాబు, విజయ్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వ్యవస్థాపకులు, సీఈఓ మరియు బిజెపి తూర్పు మండల ఉపాధ్యక్షులు లయన్. జె.సి. డాక్టర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ, "ప్రస్తుత కాలంలో రసాయనాలతో కూడిన ఉత్పత్తుల వల్ల చర్మం, జుట్టు సమస్యలు పెరుగుతున్నాయి. దీనికి ప్రత్యామ్నాయంగా పూర్తిగా ప్రకృతి సిద్ధమైన ఉత్పత్తులను అందించాలనే ఉద్దేశంతో 'వేవ్ గ్లో'ను ప్రారంభించాం. రైస్ వాటర్ ఫేస్ టోనర్, రెడ్ ఆనియన్ షాంపూ, స్కిన్ వైటనింగ్ మాస్క్ వంటి మా ఉత్పత్తులు అన్ని రకాల చర్మ తత్వాలకు అనుకూలంగా ఉంటాయి," అని తెలిపారు.ప్రారంభోత్సవం సందర్భంగా వినియోగదారుల కోసం ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉంటాయి. అన్ని విడి ఉత్పత్తులపై 40% వరకు భారీ తగ్గింపు ఇవ్వడంతో పాటు, పూర్తి కాంబో ప్యాక్‌ను కేవలం ?2,035 (అసలు ధర 3,392)కు అందించనున్నట్లు తెలిపారు.తిరుపతి ప్రజలు, సౌందర్యాభిమానులు మరియు పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమానికి విచ్చేసి సహజ సౌందర్య ఉత్పత్తులను పరిశీలించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.



# ప్రజాభూమి




# పేదవాడి కడుపు నింపడమే చంద్రన్న లక్ష్యం : మంత్రి కొల్లు రవీంద్ర

- ఎలమంచిలి అన్న క్యాంటీన్‌లో ఘనంగా సీఎం చంద్రబాబు బర్త్ డే వేడుకలు
- భువనేశ్వరి దాతృత్వం ఆదర్శనీయం.. నిరుపేదలకు ఉచిత భోజన పంపిణీ

అనకాపల్లి/ఎలమంచిలి, (ప్రజాభూమి ప్రతినిధి) రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఎలమంచిలి నియోజకవర్గంలో పండుగలా జరిగాయి. స్థానిక అన్న క్యాంటీన్‌లో నిర్వహించిన ఈ వేడుకల్లో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే సుందరపు విజయ్, ఇంచార్జి ప్రగడ నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యలతో కలిసి మంత్రి కేక్ కట్ చేశారు. అనంతరం క్యాంటీన్‌కు వచ్చిన పేదలకు స్వయంగా భోజనం వడ్డించారు.అరాచకాన్ని జయించి.. అన్నం పెడుతున్నాం.ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. గత ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. "పేదలకు కడుపునిండా అన్నం పెట్టే అన్న క్యాంటీన్లను చూసి ఓర్చుకోలేక జగన్ రెడ్డి వాటిని నిర్వీర్యం చేశారు. సొంత తల్లికి, చెల్లికి కూడు పెట్టని వ్యక్తికి పేదవాడి కడుపు మంట ఏం తెలుస్తుంది?" అని ధ్వజమెత్తారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి నియోజకవర్గంలో అన్న క్యాంటీన్లను పునరుద్ధరించి, నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నామని చెప్పారు.

భువనేశ్వరి దాతృత్వం గొప్పది:





సీఎం చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్ల నిర్వహణకు రూ. 76 లక్షలు విరాళంగా ఇచ్చి, పేదలకు ఉచిత భోజనం అందించిన నారా భువనేశ్వరి గారి దాతృత్వం అందరికీ ఆదర్శనీయమని మంత్రి కొనియాడారు. ఎన్టీఆర్ గారు రూ. 2 కే కిలో బియ్యంతో మొదలుపెట్టిన సంక్షేమ ప్రస్థానాన్ని చంద్రబాబు గారు అన్న క్యాంటీన్ల ద్వారా కొనసాగిస్తున్నారని, ఆయనకు ప్రజల దీవెనలు ఎప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు.

## బ్రాహ్మణులకు రాజకీయ గుర్తింపునిచ్చిన ఘనత చంద్రబాబుదే

- టీడీపీ రాష్ట్ర కమిటీలో ఆరుగురు బ్రాహ్మణులకు చోటు కల్పించడం శుభపరిణామం
- కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్‌ను సత్కరించిన డైరెక్టర్ పి.వి. ఫణి కుమార్




మచిలీపట్నం (ప్రజాభూమి ప్రతినిధి) బ్రాహ్మణుల అభివృద్ధి, సంక్షేమం కేవలం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ పి.వి. ఫణి కుమార్ అన్నారు. ఇటీవల ప్రకటించిన తెలుగుదేశం పార్టీ నూతన రాష్ట్ర కమిటీలో బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ కె. బుచ్చి రాంప్రసాద్‌కు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. సోమవారం కార్పొరేషన్ కార్యాలయంలో బుచ్చి రాంప్రసాద్‌ను ఫణి కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి, ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

రాజకీయంగా పెద్దపీట:ఈ సందర్భంగా ఫణి కుమార్ మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ బ్రాహ్మణులకు రాజకీయంగా ఎంతో ప్రాధాన్యతనిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర కమిటీలో ఏకంగా ఆరుగురు బ్రాహ్మణులకు స్థానం కల్పించడం, దేవాలయ కమిటీలలో అవకాశాలు ఇవ్వడం చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌ల దూరదృష్టికి నిదర్శనమన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా నిరుపేద బ్రాహ్మణులకు మరింత మెరుగైన సంక్షేమ పథకాలు అందేలా బుచ్చి రాంప్రసాద్ కృషి చేస్తున్నారని కొనియాడారు.బ్రాహ్మణ సామాజికవర్గానికి రాజకీయ గుర్తింపునిచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, మంత్రి నారా లోకేష్‌కు రాష్ట్రంలోని బ్రాహ్మణులందరి తరపున ఫణి కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. బుచ్చి రాంప్రసాద్ నాయకత్వంలో రాబోయే రోజుల్లో బ్రాహ్మణులకు మరిన్ని రాజకీయ అవకాశాలు దక్కుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఏపీలో పెట్టుబడుల జాతర.. నిరుద్యోగులకు ఉద్యోగాల భరోసా

### రాంబిల్లిలో 6 మెగావాట్ల సోలార్ ప్లాంట్ శంకుస్థాపన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి కొల్లు రవీంద్ర



(అనకాపల్లి,ప్రజాభూమి ప్రతినిధి) రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ, యువతకు ఉపాధి కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో 'రెన్యూ' సంస్థ ఏర్పాటు చేస్తున్న 6 మెగావాట్ల సోలార్ ప్లాంట్ శంకుస్థాపన ఏర్పాట్లను ఆయన సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు ప్రజా ప్రతినిధులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఉత్తరాంధ్ర అభివృద్ధికి బాటలు:

రాంబిల్లిలో ఏర్పాటు కాబోతున్న ఈ సోలార్ ప్లాంట్ ద్వారా ఈ ప్రాంతం పారిశ్రామికంగా మరింత బలోపేతం కానుంది.20 లక్షల ఉద్యోగాల లక్ష్యం ఎన్నికల హామీ మేరకు రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా అడుగులు వేస్తున్నామని మంత్రి పునరుద్ఘాటించారు.

భయం నుంచి నమ్మకం వైపు:



గత ఐదేళ్లలో పెట్టుబడిదారులు ఏపీ అంటేనే భయపడే పరిస్థితి ఉండేదని, నేడు కూటమి ప్రభుత్వంపై ఉన్న నమ్మకంతో పారిశ్రామికవేత్తలు క్యూ కడుతున్నారని తెలిపారు.

పెట్టుబడుల్లో ఏపీ టాప్:

గత రెండేళ్లలో దేశానికి వచ్చిన మొత్తం పెట్టుబడుల్లో సుమారు 25 శాతం ఏపీకే రావడం ప్రభుత్వ సమర్థతకు నిదర్శనమని పేర్కొన్నారు."గతంలో బెదిరింపులు.. నేడు ఆహ్వానాలు""వైసీపీ పాలనలో కియా, లులు, అమరరాజా వంటి సంస్థలను కమిషన్ల కోసం బెదిరించి పంపేశారు. కానీ నేడు చంద్రబాబు గారి నాయకత్వంలో మైనస్ 6 డిగ్రీల చలిలో కూడా దావోస్ వెళ్లి లక్షల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తెస్తున్నారు."కొల్లు రవీంద్ర, రాష్ట్ర మంత్రిఅధికారులకు కీలక ఆదేశాలుశంకుస్థాపన కార్యక్రమానికి సుమారు 15 వేల మంది తరలివచ్చే అవకాశం ఉన్నందున, ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు లేకుండా పక్కాగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మరియు అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలోస్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, కార్పొరేషన్ చైర్మన్లు బత్తుల తాతయ్య బాబు, ప్రగడ నాగేశ్వరరావు, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య మరియు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల్లో ఆటల ద్వారా పిల్లల వికాసం

### చందర్లపాడు గ్రామంలో 8వ పోషణ పక్వాడా ప్రోగ్రాం

ప్రజా భూమి నందిగామ :

చందర్లపాడు మండలం చందర్లపాడుగ్రామం లో అంగన్వాడి సెంటర్ 4 నందు 20 ఏప్రిల్ సోమవారం ఉదయం 8వ పోషణ పక్వాడ కార్యక్రమం (ఐ సి డి ఎస్) ప్రాజెక్ట్ నందిగామ సిడిపిఓ లక్ష్మీ భార్గవి ఆదేశానుసారం ఏప్రిల్ తొమిది నుండి ఏప్రిల్ ఇరవైముడు వరకు ఈ కార్యక్రమాలు నిర్వహించ బడుచున్నవి. ఈ కార్యక్రమం లోని ముఖ్య ఉద్దేశ్యములు, తల్లి మరియు శిశుపోషణ 0 నుండి మూడు సంవత్సరాల పిల్లల మెదడు అభివృద్ధి చెందటము మరియు మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లల ఆట ఆధారిత విద్యా అలాగే సామాజ పాత్ర, మరియు జంక్ ఫుడ్స్ తినడం వల్ల వచ్చు అనారోగ్య సమస్యలు స్క్రీన్( సెల్ ఫోన్లు టీవీలు ) అందుబాటులో ఉంచకపోవడం ప్రారంభ విద్య మరియు ఎదుగుదల ఆటల ద్వారా నేర్చుకోవడం బొమ్మలు తయారుచేయడం తల్లిదండ్రులు (ప్రత్యేకంగా తండ్రులు) పాడైన వస్తువులతో బొమ్మలు తయారు చేయడం నేర్పిస్తూ వారికి కథలు చెబుతూ కథలు ద్వారా ప్రారంభ అక్షరాస్యతను ప్రోత్సహించి పిల్లలలో మేధాశక్తిని పెంచడం.మొదలగు అంశాల గురించి ఐ సి డి సి ఎస్ ప్రాజెక్ట్ నందిగామ సూపర్వైజర్ పి . శ్రీలత వారికి అర్థమయ్యే విధంగా వివరించి జంక్ ఫుడ్ కి దూరంగావుంటూ ఇంట్లోనే తయారు చేసుకున్న స్నాక్స్ తీసుకోవాలి ( బిస్కెట్లు కి బదులుగా మిల్లెట్స్ లడ్డు ) మరియు ప్యాకింగ్ చేసిన ఆహార పదార్థాలను ఉపయోగించకూడదు అధిక కొవ్వు చక్కెర ఉప్పు ఉన్నా అల్ట్రా ప్రాసెస్ ఆహారాలను తగ్గించాలి అని ఈ కార్యక్రమంలో వారికి తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమమునకు ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్ పి శ్రీలత , ఏఎన్ఎం, ఆశవర్కర్స్,అంగన్వాడి వర్కర్ దుర్గంబ , గర్భిణీస్త్రీలు, బాలింతలు,తల్లిదండ్రులు, అమ్మమ్మలు నాయనమ్మలు తదితరులుఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## తాళ్లపాలెం పంచాయతీలో ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

**కొనకళ్ళ నాగరాజు ఆధ్వర్యంలో కేక్ కటింగ్..**

**- తరలివచ్చిన తెలుగు తమ్ముళ్లు, చంద్రన్న అభిమానులు**



మచిలీపట్నం రూరల్, (ప్రజా భూమి) ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు తాళ్లపాలెం పంచాయతీలో అత్యంత వైభవంగా జరిగాయి. తెలుగుదేశం తాళ్లపాలెం నాయకులు కొనకళ్ళ నాగరాజు సారథ్యంలో జరిగిన ఈ వేడుకలు పండుగ వాతావరణాన్ని తలపించాయి.ఈ సందర్భంగా కొనకళ్ళ నాగరాజు పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నవ్యాంధ్ర నిర్మాత చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు ఆరోగ్యంగా వర్ధిల్లాలని, ఆయన నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని ఆకాంక్షించారు. చంద్రబాబు విజన్ వల్లే రాష్ట్రానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందని, ఆయన ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త పునరంకితం కావాలని పిలుపునిచ్చారు ఈ వేడుకల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, చంద్రన్న అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గ్రామంలో ఎటు చూసినా పసుపు జెండాల రెపరెపలు, బాణాసంచా పేలుళ్లతో కోలాహలం నెలకొంది.

# సిబ్బంది క్షేమమే మా ప్రాధాన్యం

**కృష్ణా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు**

**బాణసంచా ఘటనలో గాయపడిన కానిస్టేబుళ్ల డిశ్చార్జ్**

**ఆసుపత్రికి వెళ్లి ఆత్మీయంగా పరామర్శించిన జిల్లా ఎస్పీ**

**పోలీస్ శాఖ ఒక కుటుంబం.. మేమంతా మీకు అండగా ఉంటాం**





(ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా ) కర్తవ్య నిర్వహణలో గాయపడిన తన సిబ్బంది పట్ల కృష్ణా జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు, తన ఉదారతను చాటుకున్నారు. మార్చి 31న జరిగిన బాణసంచా పేలుడు ఘటనలో తీవ్రంగా గాయపడి, మంగళగిరి ఎన్ఆర్ఐ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కోర్ట్ కానిస్టేబుల్ అబ్దుల్లా, కానిస్టేబుల్ నాగరాజులు పూర్తిస్థాయిలో కోలుకుని సోమవారం డిశ్చార్జ్ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ స్వయంగా ఆసుపత్రికి వెళ్లి వారిని పరామర్శించి, క్షేమంగా ఇంటికి పంపారు.అడుగడుగునా అండగా జిల్లా ఎస్పీప్రమాదం జరిగి న నాటి నుండి ఎస్పీ విద్యాసాగర్ నాయుడు బాధితుల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించారు. సిబ్బందికి మెరుగైన వైద్యం అందేలా స్వయంగా వైద్యులతో మాట్లాడటమే కాకుండా, వారి సహాయార్థం ప్రత్యేక పోలీస్ సిబ్బందిని నియమించి భరోసా కల్పించారు.జిల్లా కలెక్టర్డీకే బాలాజీతో కలిసి DMHO అధికారుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టారు. హోంమంత్రి వంగలపూడి అనిత , మంత్రులుకొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాష్ మరియు రేంజ్ ఐజీ జి.వి.జి. అశోక్ కుమార్ బాధితులను పరామర్శించిన సమయంలోనూ ఎస్పీ సమన్వయకర్తగా వ్యవహరించి వారి కుటుంబాల్లో ధైర్యం నింపారు.పోలీస్ శాఖ ఒక పెద్ద కుటుంబం. విధి నిర్వహణలో ప్రాణాలకు తెగించి పనిచేసే మా సిబ్బందికి ఏ కష్టం వచ్చినా జిల్లా పోలీస్ యంత్రాంగం అంతా ఏకతాటిపై నిలిచి అండ గా ఉంటుంది. వీరిద్దరూ క్షేమంగా కోలుకోవడం మా అంద రికీ ఎంతో సంతోషాన్నిస్తోంది.వి. విద్యాసాగర్ నాయుడు, జిల్లా ఎస్పీనేడు ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అవుతున్న సిబ్బందితో ఎస్పీ ఆత్మీయంగా మాట్లాడి, భవిష్యత్తులో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కష్టకాలంలో పోలీసులు చూపిన ఐక్యత, సేవా భావం వ్యవస్థ యొక్క గొప్పతనాన్ని చాటిచెప్పాయని ఎస్పీ కొనియాడారు. జిల్లా పోలీస్ యంత్రాంగం చూపిన ఈ చొరవ పట్ల క్షతగాత్రుల కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ఎస్పీ కి కృతజ్ఞతలు తెలిపారు.

## రేణిగుంట ఇన్చార్జి తహశీల్దార్‌కు ఘన సన్మానం



ప్రజాభూమి ప్రతినిధి రేణిగుంట

రేణిగుంట మండల ఇన్చార్జి తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్యామ్ ప్రసాద్‌ను ఏపీ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఏకాంబరం సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. తహశీల్దార్ కార్యాలయంలో శ్యామ్ ప్రసాద్‌కు దుశ్శాలువ కప్పి, పండ్లు స్వీట్లు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సంద ర్భంగా ఏకాంబరం మాట్లాడుతూ.. గతంలో డిప్యూటీ తహ శీ ల్దార్‌గా పనిచేసి మంచి నైపుణ్యం కలిగిన అధికారిగా గుర్తిం పు పొందిన శ్యామ్ ప్రసాద్, ఇప్పుడు ఇన్చార్జి తహ శీల్దార్‌గా బాధ్యతలు చేపట్టడం అభినందనీయమన్నారు. మండలంలోని భూ సమస్యల పరిష్కారంలోనూ, సామాన్య ప్రజలకు ప్రభుత్వ సేవలను వేగంగా అందించడంలోనూ ఆయన ప్రత్యేక చొరవ చూపుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి, ఆయా వర్గాల సంక్షేమానికి పూర్తి సహకారం అందించాలని కోరారు.



## ఆంధ్రుల ఆశాజ్యోతి చంద్రబాబు

**టిడిపి ఎన్టీఆర్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పేరాబత్తుల రమణ ఆధ్వర్యంలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు**

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ

విజయవాడ, తెలుగు ప్రజల ఆశాజ్యోతి నారా చంద్రబాబు నాయుడు అని రాష్ట్ర నూర్ భాష్ కార్పొరేషన్ చైర్మన్ కే.నాగుల్ మీరా కొనియాడారు. సోమవారం తెలుగుదేశం ఎన్టీఆర్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పేరాబత్తుల రమణ ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు 76వ పుట్టినరోజు వేడుకలు చిట్టినగర్ సెంటర్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు జాకెట్ ముక్కలు, పురుషులకు తువాళ్లు, అలాగే ప్రయాణికులకు చల్లటి మజ్జిగను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాగుల్ మీరా మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ప్రజా సంక్షేమమే పరమావధిగా పరిపాలన చేస్తున్నారని అన్నారు. ఆయన సారథ్యంలో రాజధాని అమరావతి శరవేగంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఈ సందర్భంగా పేరా బత్తుల రమణ మాట్లాడుతూముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధి కోసం, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అహర్నిశం కృషి చేస్తున్నారని కొనియాడారు. 2024 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని అన్నారు. వృద్ధాప్య, వితంతు వృద్ధాప్య పింఛన్లను 3000 నుంచి 4 వేల రూపాయలకు పెంచారని చెప్పారు. వికలాంగుల పెన్షన్లను 4,000 నుంచి 6000 రూపాయలకు పెంచి ఇస్తున్నారని చెప్పారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా వారి ఆర్థిక అభివృద్ధికి సహకరిస్తున్నారని చెప్పారు. తల్లికి వందనం కార్యక్రమం ద్వారా ఎంత మంది పిల్లలు ఉంటే అందరికీ ప్రతి ఏటా ఒక్కొక్కరికి 15 వేల రూపాయలను అందజేస్తున్నారని చెప్పారు. అమరావతి రాజధానిని శర వేగంగా నిర్మిస్తున్నారని చెప్పారు. తెలుగుదేశం వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు బి. జోగేష్, జి. నరసింహారావు, చొక్కర అప్పారావు, ఎస్.కె. సుభాని, పిళ్ళా బంగారయ్య, మద్దినేని చెంచయ్య, ముచ్చుపల్లి శ్రీను, ఎస్.కె. సలీం, ఎండి. అక్బర్, నెర్జి పోలయ్య, ఎస్.కె. నూర్మి, పి. పవన్ కుమార్, రాయన రాజా, పేరాబత్తుల వీరకుమార్, తెలుగుదేశం మహిళా నాయకురాళ్లు పేరాబత్తుల రాజేశ్వరి, ఈది పార్వతి, బొంత సీత, దాసరి నాగమణి, వీర్ల వెంకట రమణమ్మ, లింగం వాణి,ఆర్. లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పులివెందులలో సబ్ కోర్టు ఏర్పాటుపై బీటెక్ రవికి లాయర్ల వినతి

సానుకూలంగా స్పందించిన బీటెక్ రవి

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల టీడీపీ కార్యాలయంలో టీడీపీ లీగల్ సెల్ నాయకులు గజేంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా సోమవారం బీటెక్ రవిని కలిశారు. ఈ సందర్భంగా పులివెందుల లో సబ్ కోర్టు ఏర్పాటు చేయాలని ఆయనకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులివెందుల ప్రాంత ప్రజల న్యాయపరమైన అవసరాల కోసం సబ్ కోర్టును ఏర్పాటు ఎంతో ఉపయోగపడుతుంద ని వారు తెలిపారు. లాయర్ అసోసియేషన్ వినతికి సానుకూలంగా బీటెక్ రవి స్పందిస్తూ సబ్ కోర్టు ఏర్పాటుకు అవసరమైన పూర్తి సహకారం అందిస్తామని వారికి ఇచ్చారు.



# నందిగామలో ఘనంగా నారా చంద్రబాబు జన్మదిన వేడుకలు



**సేవా కార్యక్రమాలతో ప్రత్యేకత తంగిరాల సౌమ్య నేతృత్వంలో**

**ఉత్సాహభరిత వేడుకలు**

ప్రజాభూమి నందిగామ :

నందిగామ పట్టణంలోని గాంధీ సెంటర్, మున్సిపల్ కార్యాలయం ఆవరణలో సోమవారం నాడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నేతలతో కలిసి భారీ కేక్ కట్ చేసి చంద్రబాబు గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. రైతుపేట పార్టీ కార్యాలయంలో కూడా వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. తంగిరాల సౌమ్య మాట్లాడుతూ – "నాలుగు దశాబ్దాలుగా తెలుగుజాతిని ఉన్నతస్థానంలో నిలబెట్టిన విజనరీ నాయకుడు చంద్రబాబు నాకు, కోట్లాది యువతకు ఆదర్శం. ప్రజాసేవ, అభివృద్ధి పట్ల మా సంకల్పాన్ని ఆయన మార్గం బలపరుస్తోంది. ఆయనకు ఆయురారోగ్యం కలగాలని ఆకాంక్షిస్తున్నాను" అని పేర్కొన్నారు.వేడుకల అనంతరం సౌమ్య నందిగామ డివిఆర్ ఏరియా హాస్పిటల్‌లో రోగులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. అలాగే నందిగామ సబ్ జైల్లో ముద్దాయిలకు పండ్లు అందజేయడం ద్వారా సేవా కార్యక్రమాలకు మరింత ప్రత్యేకతను చేర్చారు.ఈ కార్యక్రమాలలో వివిధ రాష్ట్ర కార్పోరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, కూటమి నేతలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని వేడుకలను మరింత అర్థవంతంగా మార్చారు.







Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at West Godavari and published at D. No.11-12-124, Nawabpetcolony,3rd Division, Eluru editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1219.cell:9502116677.

# ప్రతిష్టాత్మకమైన రెడ్ క్రాస్ గవర్నర్ అవార్డుకు ఎంపికైన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

## అభినందనలు తెలిపిన పశ్చిమ గోదావరి జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు జిల్లా అధికారులు

**ప్రజాభూమి ప్రతినిధి – భీమవరం**

ప్రతిష్టాత్మకమైన రెడ్ క్రాస్ గవర్నర్ అవార్డుకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఎంపిక య్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని పి.జి.ఆర్.ఎస్ సమావేశ మందిరంలో రెడ్ క్రాస్ సభ్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్ర మంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛాన్ని అందజేసి సత్కరించారు. అనంతరం వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు కూడా పుష్పాలు అందజేసి కలెక్టర్‌ను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, పశ్చిమ గోదావరి జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా అమలు చేస్తున్న విస్తృత మానవతా కార్యక్రమాలు, విపత్తుల సమయంలో సహాయక చర్యలు, రక్తదాన శిబిరాలు, ఆరోగ్య సేవలు మరియు ఇతర సేవా కార్యక్రమాలకు నిధుల సమీకరణలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేసిన విశేష కృషికి గుర్తింపుగా ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం సందర్భంగా మే 8, 2026న విజయవాడలోని లోక్ భవన్ దర్బార్ హాల్‌లో నిర్వహించబడే రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో, 2025-2026 సంవత్సరానికి గాను ఈ గవర్నర్ అవార్డును జిల్లా కలెక్టర్ అందుకోనున్నారు. ఈ అవార్డు ఆమె సేవా



భావానికి, నాయకత్వానికి ప్రతీకగా నిలుస్తుందని అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, పశ్చిమ గోదావరి జిల్లాలో రెడ్ క్రాస్ సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. జిల్లా రెడ్ క్రాస్ ఛైర్మన్ డా. ఎం.ఎస్.వి.ఎస్. భద్రిరాజు మరియు వారి బృందం సమన్వయంతో చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. వరుసగా రెండో సంవత్సరం వ్యక్తిగతంగా ఈ అవార్డు అందుకోవడం, అలాగే 2022 సంవత్సరం నుండి వరుసగా నాలుగోసారి జిల్లాకు ఈ గౌరవం దక్కడం గర్వకారణమని అన్నారు. ఇది జిల్లాలో కొనసాగుతున్న మానవతా సేవలకు వచ్చిన గుర్తింపని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ ఛైర్మన్ డా.ఎం.ఎస్.వి.ఎస్. భద్రిరాజు, జిల్లా రెడ్ క్రాస్ కమిటీ వైస్ ఛైర్మన్ వబిలిసెట్టి కనకరాజు, ట్రెజరర్ కె.బి.తిరుపతి రాజు, సభ్యులు జి. కృష్ణారావు, కె.ఆర్.ఎస్. రాజు మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఎంపీ సానా సతీష్ బాబు కార్యాలయంలో చంద్రబాబు 76వ ఘనంగా జన్మదిన వేడుకలు

**ప్రజాభూమి ప్రతినిధి – కాకినాడ**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు 76వ జన్మదిన వేడుకలు కాకినాడలో టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు, రాజ్యసభ సభ్యు లు సానా సతీష్ బాబు కార్యాలయంలో సోమ వారం ఘనంగా నిర్వహించారు. ఆయన ఆదే శాల మేరకు కార్యాలయ ఇంచార్జ్ మేకా లక్ష్మ ణ్ మూర్తి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేకా లక్ష్మణ్ మూర్తి మాట్లాడుతూ, ప్రతి కార్యకర్త ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్‌గా మారాలని ముఖ్యమం త్రి ఇచ్చిన పిలుపును పునరుద్ఘాటించారు.



ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ప్రతి కార్య కర్త బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. సానా సతీష్ బాబు ఫౌండేషన్ ఛైర్మన్ తలాటం హరీ ష్ మాట్లాడుతూ, ఫౌండేషన్ ద్వారా చేపడు తున్న సేవా కార్యక్రమాలను వివరించి ముఖ్య మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పేద మహిళలకు 50 చీరలు పంపిణీ చేశారు. రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు మాట్లా డుతూ, ముఖ్యమంత్రి దూరదృష్టితో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారని పేర్కొని శు భాకాంక్షలు తెలిపారు. టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకె శ్రీనివాస్ బాబా, సీనియర్ నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరరావు, విపై దాసు, ఏటుకూరి నాగమణి, మీసాల సునీత, లీలా ప్రశాంతి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి విజన్‌తో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని తెలిపారు. రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్ట్ వంటి కీలక కార్యక్రమాలు పురోగమిస్తున్నాయని, పెట్టుబడులను ఆకర్షి స్తూ యువతకు ఉపాధి అవకాశాలు పెంచు తున్నారని పేర్కొని ముఖ్యమంత్రికి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అరిగెల శ్రీనివాసరావు (బున్ని), గింజాల శ్రీని వాసరావు, ఆనంద్ న్యూటన్, జున్నూరు బాబ్జి, పాస్టర్ అబ్రహం, న్యాయవాది నరేంద్ర, అప్పికొండ వివి నరసింహస్వామి, సంగాడి వీరబాబు, బీజేపీ నాయకులు సత్యనారాయణ రాజు, డి.ఆర్.యు.సి.సి సభ్యులు ముత్యాల అనిల్ కుమార్, సిరియాల కొండబాబు, కోటిపల్లి సతీష్, అంకం రెడ్డి రామునాయుడు, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు. భారీ సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు హాజరయ్యారు.

# పిజిఆర్ఎస్‌కు 368 అర్జీలు

- ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలను నూరు శాతం పరిష్కారించాలి
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్..

**ప్రజాభూమి ప్రతినిధి – కాకినాడ**

పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి నూరు శాతం పరిష్క రించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. జిల్లా స్థా యి పీజీఆర్ఎస్ కార్యక్రమం, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగాయి. కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్.. జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, బీసీ కార్పొరేషన్ ఈడీ ఏ శ్రీనివాసరావు సీపీవో పీ.త్రినాథ్, డీఎల్డీవో వాసుదేవరావు తదితర అధికారులతో కలిసి హాజరై, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలు స్వీకరించా రు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం, సమగ్రమైన విచా రాణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని



ఆయా శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డులలోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛ న్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, మురి కి కాలువలపై ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుధ్యం వంటి అంశాలపై మొత్తం 368 అర్జీలు అందా యి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. ప్రతి సోమవారం పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అం దిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి నాణ్యతతో పరిస్కరించాలన్నారు. పరిష్కార నివేదిక స్పష్టంంగా అర్జీదారులకు సంతృప్తికరంగా ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అర్జీల ఆడిట్ పెండింగ్ లేకుండా చూడాలని, సక్ర మంగా ఆడిట్ నిర్వహణపై తమ సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సూచించారు

**రెవెన్యూ క్లినిక్ కు 25 అర్జీలు...**

రెవిన్యూశాఖలో సమస్యల పరిష్కారం నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి వారం నిర్వహిస్తున్న రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం సోమవారం పీజీఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ వివేకానంద హాలు పైన జరిగింది. ఈ కార్యక్రమంలో డీఆర్వో డా.టి.తిప్పే నాయక్.. కెఆర్ఆర్సీ ఎస్డీసీ జి.రత్నమణి, కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లి బాబు లతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమం లో రీ సర్వే, భూముల వివరాలు ఆన్ లైన్ లో నమోదు, జాయింట్ ఎల్పీఎంలు, 22ఏలోని భూములు, సర్వే నెంబర్లు ఇతర రెవెన్యూ అంశాలపై మొత్తం 25 అర్జీలు అందాయని డీఆర్వో తిప్పే నాయక్ తెలిపారు. ఈ కార్య క్రమం అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి తిప్పే నాయక్.. రెవెన్యూ డివిజన్ అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లతో అర్జీల పరిష్కార పురోగతిపై సమీక్ష నిర్వహించి ఈ అర్జీలను గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమాలలో అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లు, సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కటకంశెట్టి బాబీ ఆధ్వర్యంలో ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న సిటీ,రూరల్ ఎమ్మెల్యేలు కొండబాబు,నానాజీ

**ప్రజాభూమి ప్రతినిధి– కాకినాడ రూరల్**

ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు స్థానిక కృషి భవన్ లో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, కాకి నాడ రూరల్ కో కోఆర్డినేటర్ కటకంశెట్టి బాబి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచిత కంటి వైద్య శిబిరం, సర్వ మత ప్రార్థనలు చేసి, సామాజిక కార్యక్రమాలు అనంతరం కేక్ కట్ చేసి మహిళలకు 500 చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలు గా కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ మరియు కాకినాడ సిటీ ఎమ్మె ల్యే వనమడికొండ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నానాజీ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు మహిళా పక్షపాతి అని, నే డు డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలు పారి శ్రామిక రంగంలో అభివృద్ధి చెందుతున్నా రంటే కేవలం చంద్రబాబు విజన్ అని తెలి పారు. సీఎం జన్మదిన వేడుకలు సందర్భంగా బాబి మెడికల్ క్యాంపు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేయడం అభినంద నీయమ న్నారు. అదేవిధంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు ఆరోగ్యం మెరుగుపడాలని మహిళలు ప్రార్థించాలని కోరారు. టీడీపీ రాష్ట్ర



కార్యనిర్వాహక కార్యదర్శి కటకంశెట్టి బాబి మాట్లాడుతూ సీఎం గా చంద్రబాబు మరో పదేళ్లు పరిపాలన కొనసాగితేనే రాష్ట్రం అభి వృద్ధి చెందుతుందన్నారు. రానున్న రోజుల్లో చంద్రబాబు, లోకేష్ అడుగుజాడల్లో నడుస్తామ న్నారు. టిడిపి ఉపయోగ గోదావరి జిల్లాల మాజీ అధ్యక్షురాలు ఏటుకూరి నాగమణి, కాకినాడ రూరల్ టిడిపి మండల అధ్యక్షులు సీతయ్య దొరలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లాబత్తుల అప్పారావు, కుమారి కార్పొరేషన్ డైరెక్టర్ భీమబత్తుల సత్యనారాయణ, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మహిళా అధ్యక్షురాలు ఏటుకూరి నాగమణి, కంచిమూర్తి లావణ్య , యశ్ల రాజా,జనసేన నాయకురాలు బోడపాటి మరియు, పాండ్రంకి రాజు, కాకరపల్లి చలపతిరావు, గుడాల లోవరాజు, పొదుపు ఉమా, పిల్లి సత్తిబాబు,జనసేన నాయకులు గేదెల చిన్నారావు, మానేపల్లి మంజునాథ్, మానేపల్లి పండు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దూర్ లో అంబేద్కర్ 135 జయంతి మహోత్సవం..



**ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్ప లగుప్తం మండలం పెద్దూరు గ్రామాల్లో అం బేద్కర్ 135వ శత జయంతి సందర్భంగా మాజీ సర్పంచ్ కడిమి చిన్నవ రాజు అంబే ద్కర్ కు పూలమాలలతో నివాళులర్పించారు. అంబేద్కర్ ప్రపంచ మేధావని అన్ని వర్గాలకు చెందినవారు ఆరాధి స్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండబాబు పొద్దొకు నాగేంద్ర. పొద్దొకు సత్య. కొంకి నాగము ఙింద్ర. కోంకి భీమారావు. సుబ్బ రాజు. నందిక. కృష్ణమూర్తి. నందిక శ్రీను. జంగా దిలీప్. యడ్ల రాంబాబు. అయితా బత్తుల గౌతం. నందిక సతీష్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# తెలుగు జాతి గర్వించదగ్గ నాయకుడు చంద్రబాబు :డాక్టర్ చప్పిడి

**ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం.**

తెలుగు జాతి గర్వించదగిన మహా నాయకుడు దార్శినిక ముఖ్యమంత్రివర్యులు శహనారా చంద్రబాబు నాయుడుని రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పాయకరావుపేట నియోజకవర్గం పరిశీలకు లు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు నడకుదురు జనావళి వృద్ధుల ఆశ్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుక వృద్ధుల మధ్యలో జరుపుకోవడం జరిగింది . నవ్యాంధ్ర అమరావతి రూపశిల్పి భారత రాజకీయ రాజనీతి ప్రొఫెసర్ మరియు డాక్టర్ చంద్రబాబు నాయుడు అని డాక్టర్ చప్పిడి తెలిపారు. సోమవారం ఆయన పుట్టిన రోజు సందర్భంగా నారా భువనేశ్వరి అమ్మ 76వ పుట్టినరోజు సందర్భంగా 76 లక్షల రూపాయలు అన్ని అన్నా క్యాంటీన్లో భోజన సదుపాయం ఉచితంగా కల్పించడం చాలా హర్షణీయమని ఈ సందర్భంగా నారా భువనేశ్వరి కి కృతజ్ఞతాభివందనములు తెలియజేసారు .ఆంధ్రప్రదేశ్ మరింత అభివృద్ధి చెందాలని భారతదేశంలో నెంబర్



వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దాలని అభివృద్ధి ప్రదాతగా చంద్రబాబు నిలుస్తారని ఈ సందర్భంగా చప్పిడి తెలియజేశారు .వృద్ధుల మధ్య కేకును కట్ చేసి వారికి పండ్లు స్వీట్స్ పంచడం జరిగింది . కార్యక్రమంలో జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి దేవు వెంకన్న వెంకటేశ్వరరావు కోన వెంకటలక్ష్మి శ్రీరామ్ రాజీవ్ డాక్టర్ సుధాకర్ జనసేన వీర మహిళ పుష్పలత మాధవి భాగ్యశ్రీ పేపకాయల రాజు తదితరులు పాల్గొన్నారు అలాగే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆరోగ్యం మెరుగుపడి త్వరలోనే మనందరికీ మంచి సేవలు అందిస్తారని ఆ సర్వేశ్వరుని ప్రార్థించాలని చప్పిడి కోరారు

## జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన జిల్లా ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ అధికారిగా బి.సుబ్బారావు.



**ప్రజాభూమి ప్రతినిధి – భీమవరం**

జిల్లా కలెక్టరేట్ చాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డిని నూతనంగా విధుల్లో జాయిన్ అయిన జిల్లా ఎక్సైజ్ అండ్ ప్రొహిబి షన్ అధికారిగా బి.సుబ్బారావు సోమవారం మర్యాదపూర్వకంగా కలుసుకుని మొక్కలను అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభినందిస్తూ అక్రమ మద్యం రవాణా అరికట్టడా నికి గట్టిగా కృషి చేయాలని, మద్యం షాపులు నిర్వహణను నిబంధనల మేరకు నిర్వహించేలా చూడాలని ఆదేశించారు.

## జిల్లా పోలీసు కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి,

**-పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం" కార్యక్రమంలో 17 అర్జీల స్వీకరణ..**



**ప్రజాభూమి ప్రతినిధి – భీమవరం**

పశ్చిమగోదావరి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (మీకోసం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, నేరుగా ఫిర్యాదులను స్వీకరించారు., జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల పూర్వాపరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, క్షేత్రస్థాయిలో పూర్తి విచా రణ జరిపి, నిర్ణీత గడువులోగా చట్టపరమైన శాశ్వత పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎంతో ఆశతో పోలీసు కార్యాలయాలను ఆశ్రయిస్తారని, అటువంటి బాధితులకు పోలీసు శాఖ వెన్నుముకగా నిలిచి భరోసా కల్పించాలని అధికారులకు స్పష్టం చేశారు. ముఖ్యంగా ఫిర్యాదులు మరల మరల పునరావృతం కాకుండా ఉండాలంటే, మొదటి విడతలోనే లోతైన దర్యాప్తు జరిపి బాధి తులకు న్యాయం చేకూరేలా చూడాలన్నారు. విచారణలో జాప్యం వహించకుండా, పారద ర్శకమైన పద్ధతిలో సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన ఉద్ఘాటిం చారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసు స్టేషన్ డీఎస్పీ యు. రవిచంద్ర , జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ కె.వి.వి.ఎన్ సత్యనారాయణ ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ ఆరోగ్యం కుదుటపడాలని పూజలు



**ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు**

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పట్టణంలో వేంచేసియున్న శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి పవన్ కళ్యాణ్ ఆరోగ్యం కుదుటపడాలనిరి దేవస్థానం నందు సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఆరోగ్యం కుదుటపడాలని తొందరగా కోలుకుని రాష్ట్ర ప్రజలకు ఎన్నో సేవలు చేసే భాగ్యం కలగాలని శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు శ్రీ స్వామి వారుపార్వతి అమ్మవారి దగ్గర అభిషేకములు చేయించినారు. ఆలయ ఛైర్మన్ మీసాల రామచంద్ర రావు, ఆలయ ధర్మకర్త బాసిన సత్యనారాయణ, అల్లంపల్లి పకీర్ బాబు, నడుంపల్లి ఆంజనేయులు మరియు స్థానిక తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## ముగిసిన అగ్నిమాపక దళ వారోత్సవాలు.

**-పలువురుకి సత్కారాలు**



**ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం**

అగ్ని మాపకదళ అధికారి కే. వెంకటరెడ్డి ఆధ్వర్యంలో రామచంద్రపురం అగ్నిమాపక దళ కేంద్రం వారంరోజుల పాటు ఎంతో ఘనంగా జరిగిన అగ్నిమాపక వారోత్సవాలు సోమవారం తో ముగిసాయి .ఈ సందర్భంగా జరిగిన ముగింపు కార్యక్రమానికి ఆర్టీసీ డిఎం పేపకాయల భాస్కరరావు పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ రామకృష్ణ తదితరులు విచ్చేసి ప్రతిభ గల విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సత్కరించారు .అలాగే అగ్నిమాపక అధికారి వెంకటరెడ్డిని ఈ సందర్భంగా ముఖ్య అతిథులు ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దొడ్డ ప్రసాద్ అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు

ప్రజాభూమి

జనరల్ 14

మంగళవారం 21, ఏప్రిల్ 2026

## ఐ.యన్.టి.యస్.ఒ ఒలింపియాడ్ పరీక్షలలో శ్రీ చైతన్య విద్యార్థుల విజయభేరి




ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా జరిగే ఐ.ఎన్.టి.ఎస్.ఒ ఒలింపియాడ్ పరీక్షలలో రావులపాలెం శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు అత్యధిక స్థాయిలో బహుమతులు, గోల్డ్మెడల్స్ కైవసం చేసుకున్నారు. 260 మంది విద్యార్థులు వివిధ స్థాయిలలో పతకాలు, బహుమతులు, ప్రశంసా పత్రాలు అందుకున్నారు. 8 వ తరగతి చదువుతున్న పులిదిండి లోచనామృత గ్రాండ్ ప్రైజ్ విన్నర్ గా లాప్టాప్ కైవసం చేసుకుంది. 9వ తరగతి చదువుతున్న దాసరి ఎస్ ఎస్ గంగాధర్ గ్రాండ్ ప్రైజ్ సెకండ్ విన్నర్ గా ట్యాబ్ ను అందుకున్నాడు. వీరు అందరికీ ఏ.జీ.ఎం సురేష్, కోనసీమ రీజనల్ ఇంచార్జ్ ఎమ్ .వి.ఎల్ నరేష్, కోఆర్డినేటర్ శ్రీనివాస్ అభినందనలు తెలియజేశారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీష్ మాట్లాడుతూ యాజమాన్యం అందించిన కరిక్యులం ఆధారంగా విద్యార్థులు పోటీ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించగలిగారని ఇందుకు సహకరించిన తల్లిదండ్రులను ఉపాధ్యాయులను అభినందించారు. ఈ అభినందన కార్యక్రమంలో పాఠశాల సీ ఇన్చార్జ్ మూర్తి, డీన్ నాగేంద్ర , ప్రైమరీ ఇంచార్జ్ కుమారి మొదలైన వారు పాల్గొన్నారు.

## కట్టుంగలో సకలేశ్వర స్వామి ఆలయంలో వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

ఆత్రేయపురం మండలం కట్టుంగ గ్రామంలో నూతనంగా నిర్మించిన పార్వతి సమేత సకలేశ్వర స్వామి వారి ఆలయాన్ని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్వామి వారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు చిర్ల జగ్గిరెడ్డిని సత్కరించి, స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన నాయకులు, పార్టీ కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరినీ ఆయన అభినందిస్తూ, గ్రామ ప్రజల ఆధ్యాత్మిక అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు..

## విఓఏ లకు 45 స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేసిన మంత్రి సుభాష్.

-రూ.8 లక్షలు పిఎంఎజెఎవై సబ్సిడీ రుణాలు అందజేత



ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు.

కాజులూరు మండల మహిళా సమాఖ్యలో పని చేస్తున్న గ్రామ ఆర్గనైజషన్ అసిస్టెంట్లు (విఓఎ లు)45 మందికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చేతుల మీదుగా స్మార్ట్ ఫోన్స్ పంపిణి చేశారు. అలాగే పిఎంఎజెఎవై పథకం క్రింద ఎస్సీ లబ్ధిదారులు సబ్సిడీ లోన్స్ 8మంది సభ్యులుకుగాను రూ. 8 లక్షలు చెక్కలు పంపిణి చేశారు. అలాగే పూర్తి సబ్సిడీతో బళ్ళ జ్యోతి అనే సభ్యురాలుకు ఎగ్ కార్ట్ షాప్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు చుండ్రు వీర్రాజు చౌదరి, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, జనసేన నాయకులు కొండ్రెడ్డి శ్రీనివాసరావు, పోలిశెట్టి పెదబాబు, కాకినాడ రామారావు, కొల్లు హనుమంతరావు,కాజులూరు మండలం ఏపీఎం టి. రాము, సీసీలు సురేష్,రఘురామ్, జ్యోతి, విఓఏ లు తదితరులు పాల్గొన్నారు.

## రినౌల్డ్ పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

-అలరించిన చిన్నారులు.



ప్రజాభూమి ప్రతినిధి-హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని రెనౌల్డ్స్ (ముస్తఫా) పాఠశాలలో సోమవారం గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. వేడుకలను పాఠశాల వ్యవస్థాపక అధ్యక్షులు ముస్తఫా అలి ఖాన్, హెచ్ఎం బీబీ హాజిరాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రుల, చిన్నారుల అనందోత్సాహాలు, కరతాళ ధ్వనులు మిన్నంటాయి. అనంతరం వక్తలు మాట్లాడుతూ, ఆటపాటలలోనే కాదు చదువులో కూడా ఉన్నత స్థాయిలో ఉన్నారని తెలిపారు. ఈ విషయం పిల్లల మార్కుల నివేదికను తెలుస్తుందన్నారు. గ్రాడ్యుయేషన్ డే విద్యార్థులు, తల్లిదండ్రులకు కూడా అద్వితీయమైన మరపురాని అనుభూతిని చిరస్థాయిగా నిలుపుతుందని చెప్పారు. నర్సరీ, ఎల్.కే.జి. యూకేజీ విద్యార్థికి రంభ దశని, 1వ తరగతి నుండి విద్యార్థులు చురుకుగా అత్యంత విషయ పరిజ్ఞానాన్ని నేర్చుకోవాలన్న తపన ఈ మూడు సంవత్సరాల లో ఉపాధ్యాయులు విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నేర్పించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. పాఠశాల యాజమాన్యం ద్వారా విద్యార్థులకు స్వీట్లు, ఫైళ్లు, ప్రోగ్రెస్ రిపోర్టుల ను వారి తల్లిదండ్రులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సర్పు అలీ ఖాన్, నస్రీన్, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# ర్యాలి-ఊబలంక రహదారిపై చెట్ల నరికివేత

- అనుమతులకు మించి వృక్షాల తొలగింపు స్థానికుల ఆందోళన
- బాధ్యులపై చర్యలు కోరుతూ డిమాండ్.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామం నుంచి రావులపాలెం మండలం ఊబలంక గ్రామాన్ని కలుపుతూ ఇటీవల నిర్మించిన రహదారి అభివృద్ధి చిహ్నంగా నిలుస్తున్నప్పటికీ, అదే సమయంలో పర్యావరణ వివాదానికి కేంద్రబిందువుగా మారింది. ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న ర్యాలి గ్రామ ప్రజల కలను సాకారం చేస్తూ స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కృషితో ఈ రహదారి నిర్మాణం పూర్తయింది. రోడ్డుకు ఒక వైపు ప్రధాన పంటకాలువ, మరో వైపు పంట బోదె ఉండటం, ఇరువైపులా దశాబ్దాల చరిత్ర కలిగిన భారీ వృక్షాలు ఉండటంతో ఈ మార్గం ప్రత్యేక ఆకర్షణగా ఉండేది. తీవ్ర ఎండల సమయంలో కూడా ఈ చెట్లు ప్రయాణికులకు చల్లని నీడను అందించేవి. నడిచే వారికి, రైతులకు ఇది ఎంతో అనుకూలంగా ఉండేది.అయితే రహదారి విస్తరణ సమయంలో మొదట చెట్ల కొమ్మలను నరికివేయడం జరిగి, తరువాత పూర్తిస్థాయిలో పెద్ద వృక్షాలను తొలగించడం ప్రారంభమైంది. రోడ్లు ఙ భవనాల శాఖ అధికారులను ప్రశ్నించగా, రహదారికి అడ్డంకిగా ఉన్న కేవలం 8 చెట్లను మాత్రమే తొలగించేందుకు ఫారెస్ట్ శాఖ నుంచి అనుమతులు తీసుకున్నట్లు తెలిపారు. కానీ వాస్తవ పరిస్థితి భిన్నంగా కనిపిస్తోంది. అనుమతి తీసుకున్న సంఖ్యకు మించి చెట్లు నరికివేయబడుతున్నాయని గమనించిన స్థానిక యువకులు పనులు నిర్వహిస్తున్న వారిని నిలదీశారు. మొదట అన్ని అనుమతులు ఉన్నాయని చెప్పినా, ఇరిగేషన్ శాఖ సిబ్బందిని సంప్రదించగా కేవలం 8 చెట్ల తొలగింపుకే అనుమతి ఇచ్చినట్లు స్పష్టమైంది. మిగిలిన చెట్ల తొలగింపుకు ఎటువంటి అనుమతులు లేవని వెల్లడించారు.



పర్యావరణ ఆందోళనలు పెరుగుతున్నాయి.పెద్ద ఎత్తున వృక్షాల నరికివేత పర్యావరణంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. చెట్లు వర్షపాతం సమతుల్యతకు కీలకం నేల ఎర్రదల (సాయిల్ ఎరోషన్) నియంత్రణలో కీలక పాత్ర గ్రామీణ ప్రాంతాల్లో ఉష్ణోగ్రత నియంత్రణలో సహాయపడటం. ఈ నేపథ్యంలో చెట్ల తొలగింపు వల్ల స్థానిక వాతావరణంలో మార్పులు రావచ్చు, భవిష్యత్తులో తీవ్ర వేడి ప్రభావం పెరిగే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రజల నుండి ప్రశ్నలు**

అనుమతులకు మించి చెట్లు ఎందుకు నరికివేశారు?ఈ వృక్షాల విలువ ఎవరి జేబులోకి వెళ్తోంది?సంబంధిత శాఖలు మౌనంగా ఉండటానికి కారణాలేంటి?అధికారులకు విజ్ఞప్తి రోడ్లు భవనాల శాఖ, అటవీ శాఖ, ఇరిగేషన్ శాఖ అధికారులు వెంటనే స్పందించి పూర్తి స్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.ఇక రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ “మొక్కలు నాటండి - పర్యావరణాన్ని కాపాడండి” అనే సందేశాన్ని ప్రచారం చేస్తున్న తరుణంలో, ఈ ఘటన ప్రభుత్వ విధానాలకు విరుద్ధంగా ఉందని ప్రజలు పేర్కొంటున్నారు.

# పది రోజుల్లో గొల్లపాలెం- కుయ్యేరు రహదారి పనులు పునః ప్రారంభం

- కలెక్టర్ల సమావేశంలో రహదారిపై స్పందించిన చంద్రబాబు.
- మే ,జూన్ నెలల్లో నూతన పించన్లు ఇచ్చేందుకు సన్న హాలు.
- కాజులూరు మండలం అభివృద్ధికి 22 నెలల్లో 75 కోట్లు.
- అభివృద్ధి పథకాలకు దరఖాస్తులు చేసుకోండి.
- ప్రతిభగల విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేత.
- చంద్రబాబు పుట్టినరోజు వేడుకల్లో మంత్రి సుభాష్ వెల్లడి.
- గొల్లపాలెంలో ఘనంగా సీఎం 76వ జన్మదిన వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు.

రానున్న వారం ,పది రోజుల్లో గొల్లపాలెం-కుయ్యేరు రహదారి పనులు పునః ప్రారంభించనున్నట్లు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి శభాష్ వెల్లడించారు. ఈమేరకు సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ పుట్టినరోజు వేడుకలు కాజులూరు మండలం గొల్లపాలెంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు చుండ్రు వీర్రాజు చౌదరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ముఖ్య



అతిథిగా హాజరయ్యారు.మొదటగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంచి సంబరాలు జరిపారు. అనంతరం ఇంటర్లో అత్యుత్తమ మార్కులు సాధించిన ఇద్దరు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5,000 చొప్పున మొత్తం రూ.10,000 నగదు బహుమతిని మంత్రి సుభాష్ చేతుల మీదుగా అందజేశారు.అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి సుభాష్ మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా నారా చంద్రబాబు నాయుడు 76 ఏళ్ల వయసులో కూడా రోజుకు కేవలం ఐదు గంటలు మాత్రమే నిద్రపోతూ నిరంతరం శ్రమిస్తున్నారని ప్రశంసించారు. ఒక నాయకుడు ఎలా ఆదర్శంగా ఉండాలో సీఎం చంద్రబాబు నాయుడు ద్వారా నేర్చుకోవచ్చని, నాయకత్వం అంటే ఏమిటో ఆయన చూపిస్తున్నారని అన్నారు. అలాగే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ సారథ్యంలో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని, దీంతో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని తెలిపారు. ఏళ్ల తరబడి నిర్మాణానికి నోచుకోని గొల్లపాలెం-కుయ్యేరు రహదారి పనులు పున ప్రారంభించడానికి లైన్ క్లియర్ అయిందని ఇటీవల జరిగిన కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని పేర్కొన్నారు . దీంతో సంబంధిత కాంట్రాక్టర్కు ఇవ్వాల్సిన బిల్లును సీఎం చంద్రబాబు నాయుడు శాంక్షన్ చేయడం జరిగిందని మంత్రి సుభాష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. దీంతో గొల్లపాలెం -కుయ్యేరు రహదారి పనులను పునః ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు .దీంతో సమావేశానికి విచ్చేసిన ప్రజలు హర్షధ్వనాలు వ్యక్తపరిచారు . అలాగే రామచంద్రపురం నియోజవర్గంలో 220 కోట్లు 22 నెలల అభివృద్ధి పనులు జరగగా ఒక కాజులూరు మండలానికి 75 కోట్లు ఇవ్వడం జరిగిందని మంత్రి తెలియజేశారు. అలాగే మే,జూన్ నెలలో నూతనంగా పింఛన్లు సైతం ఇవ్వడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని మంత్రి పేర్కొన్నారు. అర్హులు ఎవరైనా ఉంటే ఆయా గ్రామాల్లో స్థానిక కూటమి నాయకులు కానీ రామచంద్రపురం పార్టీ ఆఫీసులో కానీ నమోదు చేసుకోవాలని సూచించారు.సీఎం జన్మదిన వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహించిన సీనియర్ టిడిపి నేత చుండ్రు వీర్రాజు చౌదరిని మంత్రి సుభాష్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, మండల టిడిపి అధ్యక్షులు చవ్వాకుల నారాయణమూర్తి, నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు, గరికపాటి సూర్యనారాయణ, కొమరిన వీర్రాజు, కోట తాత అబ్బాయి,అంగర కృష్ణ, ఏఎంసీ డైరెక్టర్లు ఖండవల్లి శ్రీనివాసరావు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జాస్తి విజయలక్ష్మి, వయిట్ల గజలక్ష్మి, నియోజకవర్గంలోని కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం. గ్రామంలో పలువురు కోటమికి చెందిన నాయకులు ఏర్పాటుచేసిన దుప్పట్లు చీరలను పేదలకు మంత్రి చేతుల మీదగా పంపిణీ చేశారు. కార్యక్రమానికి భారీగా విచ్చేసిన కూటమి శ్రేణులకు ఎందుకు భోజనం ఏర్పాటు చేశారు

# నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులను ఆదుకోండి

**జిల్లా కలెక్టర్ కి సిపిఐ వినతి.**

ప్రజాభూమి ప్రతినిధి-వేలేరుపాడు

నకిలీ విత్తనాల కారణంగా పెద్ద మొత్తంలో నష్టపోయిన వీళ్ళ ఏర్పాటు మండల రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సోమవారం సిపిఐ బృందం జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందించింది.వేలేరుపాడు మండలం లోని చిగురుమామిడి. నార్లవరం గ్రామాల రైతులు నకిలీ విత్తనాల వలన నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని నాసిరకం విత్తన కంపెనీ పైన చర్యల తీసుకోవాలని కోరారు. వేలేరుపాడు మండల రైతాంగం మిరప విత్తనాలు, అ జెనెటికీ వారి ఎఫ్ వన్ బిందాస్ 502 రకం, విత్తనాలు గత సంవత్సరం ఆగస్టు నెలలో, జూలూరుపాడు మండలం వెంగన్నపాలెం గ్రామంలోని” మహేష్ సీడ్స్” దగ్గర కొనుగోలు చేయడం జరిగింది. విత్తనాలు కొన్న సందర్భంలో ఎకరానికి 25 నుంచి 30 క్వింటాలు వరకు దిగుబడి వస్తుందని చెప్పి, ఈ విత్తనాలు అమ్మడం జరిగింది. విత్తనాలు



కొనుగోలు చేసి 70 ఎకరాలు పైన సాగు చేయటం జరిగింది .ఎకరం రెండు ఎకరాలు ఉన్న చిన్న రైతులు 25 మంది పంట సాగు చేసి సుమారు 2 నెల కాలం పాటు పూర్తిగా ఒక ఎకరానికి రూ 2 లక్షలు చొప్పున పెట్టుబడి పెట్టారాని. అనంతరం పంట చేతికి వచ్చే సమయానికి చిన్న చిన్న మిరపకాయలు కాయడంతో దిగుబడి రాలేదు. దిగుబడి వచ్చేసరికి ఎకరానికి కేవలం 2,3 క్వింటాలు మాత్రమే దిగుబడి వచ్చింది. ఈ విషయంపై మాకు విత్తనాలు సరఫరా చేసిన మహేష్ సీడ్స్ యజమాని “ఎనుముల మహేష్” ని ససంప్రదించగా, తమకు సరఫరా చేసిన బెంగళూరుకు చెందిన” అగ్రిమా జెనెటిక్స్ కంపెనీ” వారి పైన ఫిర్యాదు చేసి వారిని రప్పించడం జరిగింది. మండల వ్యవసాయ శాఖ అధికారులు ,కంపెనీ వారు కలిసి మిరపచేలు పరిశీలించి ,విత్తనాల వల్లే ఈ నష్టం జరిగిందని చెప్పి, ఎకరానికి లక్ష రూపాయలు చొప్పున నష్టపరిహారం ఇచ్చే విధంగా ఒప్పందం చేసుకుని వెళ్లారని, తరువాత బెంగళూరు విత్తన కంపెనీ నుంచిఇప్పటివరకు ఏ రకమైన స్పందన రాలేదు. అధికారుల్ని పలుసార్లు సంప్రదించగా వారు కూడా స్పందించలేదు. మహేష్ సీడ్స్ యజమాని ఎనుముల మహేష్ ని కలిసి అడిగినా స్పందించడం లేదు. ఈ సీడ్ కంపెనీ వారిపైన చర్యలు తీసుకుని, పెట్టుబడి పెట్టి పంట దిగుబడి రాక నష్టపోయిన రైతులమైన మాకు నష్టపరిహారం ఇప్పించి న్యాయం చేయవలసిందిగా కోరారు. కలెక్టర్ ని కలిసిన వారిలో సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, వేలేరుపాడు సిపిఐ మండల కార్యదర్శి బాడిశ రాము , రైతులు ఆకుల రామారావు , చంద్రుగొండ నరసింహమూర్తి , చంద్రుగొండ నరసింహస్వామి, వెక్కిల కిరణ్, కుంజా బొండు , దాసిబోయిన వెంకటేశ్వరరావు , ముత్తిబోయిన ధర్మయ్య, ముత్తి బోయిన ప్రసాద్, చంద్రగోండ శ్రీను, చంద్రుగొండ హేమంత్ , నరసింహారావు, వాదం కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు పుట్టిన రోజు సందర్భంగా బీటెక్ రవి రాజకీయాలు మాట్లాడటం నీచ సంస్కృతి కి నిదర్శనం

- అభివృద్ధి చేసి చూపించాలి కానీ మాటలు చెప్పకూడదు
- వైకాపా నాయకులు

ప్రజాభూమి ప్రతినిధి-పులివెందుల

పులివెందుల ప్రాంతానికి చంద్రబాబు, తెలుగుదేశం పార్టీ ఏమి వెలగబెట్టారు అని ప్రజలు చీదరించుకుంటున్నారని, కూటమి అధికారం లోకి వచ్చినప్పుడు నుంచి జూదాలు, అక్రమ మైనింగ్, ఇసుక మాఫియా లతో కేవలం మీ అక్రమ సంపాదన కే పరిమితం కావడాన్ని పులివెందుల ప్రజలు చాలా బాగా అర్థం చేసుకున్నారు అని వైకాపా నాయకులు మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్ప, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లె కిషోర్, మాజీ చైర్మన్ రసూల్, మాజీ వైస్ చైర్మన్ హాఫీజ్, బూత్ కమిటీ నాయకులు చంద్రమౌళి, మాజీ కౌన్సిలర్లు కోడి రమణ, రాజశేఖర్ రెడ్డి లు అన్నారు. సోమవారం జగన్ క్యాంపు కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా బీటెక్ రవి రాజకీయాలు మాట్లాడడం నీచ సంస్కృతికి నిదర్శనం అన్నారు.కుట్రలకు కుతంత్రాలకు మారుపేరు చంద్రబాబు, ఆ కుట్రల్లో భాగంగానే షర్మిల ను పావుగా వాడుకుంటూ ఎప్పడు టిడిపి కి మైలేజ్ తగ్గుతుందో అప్పుడు షర్మిలమ్మ తో జగన్ మోహన్ రెడ్డిపై ఆరోపణలు చేయించడం పరిపాటి గా మారింది అన్నారు.అవినాష్ రెడ్డి వ్యక్తిత్వం గురించి జిల్లా ప్రజలకు బాగా తెలుసు కాబట్టే , నువ్వు చంద్రబాబు, ఆదినారాయణ రెడ్డి, షర్మిలమ్మ , సునీత , పచ్చ మీడియా విషపు రాతలు,ఇలా అందరూ ఒక్కటై అవినాష్ రెడ్డి పై లేనిపోనిఆరోపణలు,విమర్శలు, అక్రమ కేసులు , బురద చల్లే ఎన్నో కార్యక్రమాలు చేసిన జిల్లా ప్రజలు అవినాష్ రెడ్డి కే మూడవ సారి ఎంపీ గా పట్టం కట్టడం జరిగిందన్నారు.రాయలసీమ ప్రాంతం లో మరీ ముఖ్యంగా మన జిల్లా పరిధిలో జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించిన గ్రీన్ హౌస్ ఎనర్జీ, హైడ్రో ఎనర్జీ ప్రాజెక్ట్ లను నిస్సిగ్గుగా చంద్రబాబు ఖాతాలో వేసుకుంటూ క్రెడిట్



చోరీ చేసుకోవడం హాస్యాస్పదం గా ఉందన్నారు.జగన్ మోహన్ రెడ్డి రాజధాని ప్రాంతంగా మావిగన్ ప్రాంతాన్ని ప్రతిపాదించినప్పుడు నుంచి టీడీపీ నాయకులు వెన్నులో వణుకు పుట్టింది అన్నారు. అందుకే డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా షర్మిలమ్మ తో, మంత్రులతో, పచ్చ మీడియా తో ఆరోపణలు చేయించడంమొదలుపెట్టారు అన్నారు.రెండు ఏళ్ళు దాటిన పులివెందులకు ఒక్క రూపాయి నిధులు కూడా ఇవ్వకుండా, ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తుండటం తో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు మానుకొని చిత్తశుద్ధితో పులివెందుల ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో వైసీపీ వైసీపీ నాయకులు కనక, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.